
వలసల కట్టడికి కుయుక్తులు

- ఇప్పుడు డబ్బులిస్తాం.. రేపు బిల్లులు ఇప్పిస్తాం అంటూ ఆశలు
- వినని చోట బెదిరింపులు
- పార్టీని వీడేవారిని ఆపేందుకు పాట్లు
- కొన్నిచోట్ల డీలాపడ్డ అధికారపార్టీ



ఎన్నికల వాతావరణం వేడెక్కే కొద్దీ పెరిగిపోతున్న వలసల నివారణకు వైసీపీ నేతలు అన్ని రకాల కుయుక్తులు పన్నుతున్నారు. బాబ్బాబు ఆగండి.. అంటూ బతిమాలుకొంటున్నారు. కాకుంటే డబ్బులిస్తామని ప్రలోభపెట్టడం, రేపు బిల్లులు ఇప్పిస్తామంటూ ఆశచూపడం, అవేమీ పనిచేయకపోతే బెదిరించటం పరిపాటైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈ తంతు కొనసాగుతోంది. పశ్చిమప్రాంతంలో మరీ అధికంగా కనిపిస్తోంది. 'మళ్లీ గెలుపు మా పార్టీదే.. జగనే కాబోయే ముఖ్యమంత్రి' అని ఒకవైపు చెప్పుకుంటూనే మరోవైపు వైసీపీ నాయకులు పడుతున్న హైరానా చూసి సాధారణ ప్రజానీకం ఔరా.. ఇదేం వెంపర్లాట! అని ముక్కున వేలేసుకుంటున్నారు.

వైసీపీ వెంపర్లాట

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)


జిల్లావ్యాప్తంగా అధికార వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీ కూటమిలో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు నియోజకవర్గంలో అయితే ఏడాదిన్నర క్రితమే వలసల పరంపర ప్రారంభమై తాజాగా అది తారస్థాయికి చేరింది. ప్రస్తుతం కనిగిరి, ఎర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల్లో వైసీపీకి గుడ్‌బై చెప్పేవారు పెరిగిపోయారు. తూర్పుప్రాంతంలోని ఒంగోలు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఈ పరంపర ప్రస్తుతం సంతనూతలపాడు, కొండపిలకు పాకింది. అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో అయితే పార్టీలో చేర్చుకునే పనిలో టీడీపీ అభ్యర్థులు మునిగిపోయారు. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరిగిన దర్శి నియోజకవర్గంలో మూడు రోజుల నుంచి వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరడం ప్రారంభించారు. పైస్థాయిలో ఇప్పటికే మాగుంట కుటుంబం పార్టీలో చేరగా, ఉమ్మడి జిల్లాలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఆ పార్టీ కార్యక్రమాలకు దూరమైన విషయం విదితమే. వీటికితోడు ఎన్నికల వాతావరణ వేడెక్కడంతో వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. ప్రధానంగా గ్రామాల్లో ప్రభుత్వ పనితీరుతో పూర్తి వ్యతిరేకంగా ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, వీరికితోడు ఆయా వర్గాలకు చెందిన సాధారణ ప్రజానీకం వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు.

ఎత్తుగడల్లో ఆరితేరిన చెవిరెడ్డి

వలసల నివారణ కుయుక్తులకు ముందుగా ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శ్రీకారం పలికారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్టగా ఆయనకు పేరుంది. అనేక పన్నాగాలు పన్నుతున్నారన్న విషయం విదితమే. సంతనూతలపాడు ఎమ్మెల్యేను తనవైపునకు తిప్పుకోవడంలోనూ, జంకె వెంటకరెడ్డిని ఆపుకోవడంలోనూ, కదిరి బాబూరావును నిలుపుకోవడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. సీఎంతో పదవులు ఇప్పించడం, బెదిరించడం.. కాకపోతే నేరుగా సీఎం ద్వారానే హెచ్చరికలు చేయించడంలో ఆయన ముఖ్య భూమిక పోషించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు టీడీపీ వైపు వెళ్లకుండా బ్రేక్ పడటం, వ్యాపారపరమైన ఇబ్బందులపై బెదిరింపులు రావడం వెనుక చెవిరెడ్డి కీలకపాత్ర వహించినట్లు ప్రచారం ఉంది.

అంతటా ప్రలోభాల పర్వం

మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలో టీడీపీకి చెందిన ఒక గ్రామ నాయకుడి ఆర్థిక అవసరాన్ని గుర్తించి ఆయన్ను ప్రలోభపెట్టి వైసీపీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. మార్కాపురంలో టీడీపీకి చెందిన ఒక వ్యాపారి ఇంటికి ఎదురే ఒకరు భవన నిర్మాణం చేయబోతున్నారు. ఇంట్లోకి వెళ్లడానికి అది అడ్డు అవుతుంది. దీంతో ఆయన వారితో సంప్రదింపులు జరపగా విషయం వైసీపీ నాయకుల వద్దకు చేరింది. వెంటనే వైసీపీ కండువా వేసుకో మీ ఇంటికి అడ్డుగా ఏ నిర్మాణం లేకుండా చూస్తామని చెప్పడం గమనార్హం. మరో సామాజికవర్గంలో టీడీపీకి చెందిన ఒక ముఖ్యుడిపై కారు అమ్మకం విషయమై పోలీసులకు ప్రత్యర్థులు ఫిర్యాదు చేశారు. దానిని అడ్డుపెట్టుకొని పార్టీ మారితే ఓకే, లేకపోతే ఊచలు లెక్కేయాల్సిందేనంటూ వైసీపీ నాయకులు బెదిరించారు. వైపాలెం నియోజకవర్గంలో ఇప్పటికే వలసలు భారీగా జరగ్గా ఒక గ్రామ నాయకుడిపై వేరే ప్రాంతంలోని వారి కుటుంబ సభ్యుడితో ఒత్తిడి తెప్పించి వెనక్కు రప్పించుకున్నారు. ఇక డబ్బులు ఇప్పిస్తా, బిల్లులు ఇప్పిస్తా అంటూ పార్టీ మారబోయే వారి వెంట వైసీపీ నాయకులు తిరుగుతున్నట్లు సమాచారం. ఒంగోలు గోపాలనగర్‌లో ఒక ముఖ్యుడు 25రోజుల క్రితం టీడీపీలో చేరాడు. తిరిగి ఆరురోజుల క్రితం ఆయన వైసీపీ కండువా కప్పుకున్నాడు. గోపాలనగర్ వాసులంతా ఇదంతా డబ్బుమహిమని వ్యాఖ్యానిస్తున్నారు. రెడ్డిపాలెంలో టీడీపీ నాయకులు ఇద్దరు వైసీపీలోకి పోగా ఆయన్ను విభేదిస్తూ అటు వైపు వారు ఇటు వచ్చేశారు.



అద్దంకి, పర్చూరుల్లో తాడేపల్లి నేతల జోక్యం

అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో పార్టీ మారే వారి నివారణ కోసం తాడేపల్లి నాయకులు సైతం జోక్యం చేసుకున్నారు. ప్రలోభాలు, బెదిరింపులకు లొంగని వారు తాడేపల్లి పెద్దల మాటను కూడా ఖాతారు చేయలేదు. అయినప్పటికీ తాజాగా పర్చూరు నియోజకవర్గంలో ఒక మండలంలో పార్టీ మారుతున్న వారిని ఆపుకునేందుకు అలాంటి ప్రయత్నమే చేస్తున్నారు. అయితే అక్కడ అన్ని గ్రామాల్లోని ఆ నాయకుడి అనుచరులంతా ఏలూరిని కలిసి మద్దతు ప్రకటించడం విశేషం. ఇలా అన్నిచోట్లా పార్టీ మారే వారిని నిలుపుకునేందుకు వైసీపీ నేతలు వెంపర్లాడినా ఆశించిన ఫలితం దక్కడం లేదని చెప్పవచ్చు.

గిద్దలూరులో బరితెగింపు

గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు మరింత బరితెగింపును ప్రదర్శిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం నుంచి అక్కడ వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరుతున్నారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల నుంచి తాజాగా ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇతరత్రా వైసీపీలో కీలక పదవులు ఉన్న వారంతా పోలోమని టీడీపీలో చేరుతున్నారు. దీంతో వలసల నివారణ కోసం వైసీపీ నేతలు బెదిరింపు రాజకీయాలకు తెరతీశారు. పార్టీ మారిన మునయ్య అనే గిరిజన యువకుడి హత్య వెనుక కారణం ఇదేనని స్పష్టమైంది. గిద్దలూరులో నగర పంచాయతీలోని ఒక చిన్నపాటి నామినేటెడ్ పదవిలో నాయకుడు, మరికొందరు టీడీపీలో చేరిన తర్వాత వైసీపీ శ్రేణులు దాడి ప్రారంభించారు. డబ్బులు ముట్టజెప్పి ఒకరిని వెనక్కు తీసుకోగలిగారు. బేస్తవారపేటలో ఒక సామాజికవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు టీడీపీలో చేరారు. వెంటనే రంగంలోకి దిగిన వైసీపీ నాయకులు సామ,దాన,భేద దండోపాయాలతో ఒకరిని వెనక్కు తీసుకెళ్లారు. అతన్ని ఒక రోజంతా వారి వాహనంలో తిప్పుకొని అర్ధరాత్రి ఇంటికి తెచ్చారు. అయితే కొందరు నాయకులు, ప్రధానంగా కొన్ని సామాజికవర్గాల వారు డబ్బులు, బెదిరింపులకు లొంగమని ఎదురుతిరగడంతో వేరే మార్గాలు అన్వేషిస్తున్నారు. పార్టీ మారిన ఒక మహిళా సర్పంచ్, ఆమె భర్తను కలిసి పెండింగ్ బిల్లులు ఇప్పిస్తామని ఎన్నికల్లో ఖర్చు అయివుంటే ఎంతోకొంత ఇస్తామని హామీ ఇచ్చి తిరిగి తీసుకున్నట్లు తెలిసింది.



ముగిసిన ఓట్ల నమోదు

- జిల్లావ్యాప్తంగా 8,320 దరఖాస్తులు
- వారంరోజుల్లో విచారణ పూర్తి
- అర్హత ఉంటే వెంటనే ఓటు హక్కు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15 : జిల్లాలో వచ్చేనెల 13వతేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కోసం దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. ఇప్పటివరకు ఓటు లేని వారు, 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం దరఖాస్తుల స్వీకరణను చేపట్టింది. గత ఆరునెలల నుంచి ఈ ప్రక్రియ జరుగుతోంది. అయితే షెడ్యూల్ వచ్చిన తర్వాత ఈ నెలరోజుల నుంచి ఓటర్ల జాబితాపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టిపెట్టింది. ఓటు నమోదు కోసం ఫాం-6 దరఖాస్తులను ఆన్‌లైన్‌తోపాటు మాన్యువల్‌గా బీఎల్వోల వద్ద చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆ ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. అలా జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి ఓటుహక్కు నమోదు కోసం 8,320 దరఖాస్తులు వచ్చాయి. వాటిని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు మండలాల వారీగా విభజించి సంబంధిత తహసీల్దార్లు, బీఎల్వోలకు పంపారు. వారంరోజుల్లో ఓటుహక్కు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి అర్హత ఉంటే ఓటుహక్కు కల్పించనున్నారు.


దామచర్లతో కాపు నాయకుడు దమ్మాలపాటి రమేష్ తదితరులు

వైసీపీని వీడి టీడీపీలోకి..

- కూటమి అభ్యర్థి దామచర్లతో కాపు నేతల భేటీ

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 15 : ఒంగోలు నగరానికి చెందిన కాపు నాయకులు దమ్మాలపాటి రమేష్, చెన్నంశెట్టి రాంబాబు, వారి అనుచరులు త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు సోమవారం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్‌ను ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. రాష్ట్ర కాపు నాయకులుగా ఉన్న దమ్మాలపాటి రమేష్, చెన్నంశెట్టి రాంబాబులు ఇప్పటివరకు వైసీపీలో కొనసాగారు. అయితే త్వరలోనే తాము, తమ అనుచరులు టీడీపీలో చేరనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలాఉండగా వారి చేరికకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన దామచర్ల అన్నివర్గాల నాయకులు తమ పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. కాపు సామాజికవర్గం నుంచి ముఖ్యులైన వారందరి చేరికలతో టీడీపీ బలం మరింత పెరిగిందన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి, టీడీపీ కూటమి గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. ఆర్యవైశ్య నాయకులు సుబ్బారావు గుప్తా, పువ్వాడ సుబ్బయ్య, షేక్ శ్రీనివాసరావు తదితరులు దామచర్లను కలిసిన వారిలో ఉన్నారు.

మళ్లీ భానుడి భగభగ



- రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు
- గోళ్లవిడిపిలో 43.27 డిగ్రీలు
- పశ్చిమాన ఎక్కువ ప్రాంతాల్లో 40పైనే..



ఒంగోలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మళ్లీ భానుడు భగభగ మండుతున్నాడు. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు సోమవారం జిల్లాలో నమోదయ్యాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎర్రగొండపాలెం మండలం గోళ్లవిడిపిలో 43.27 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కాగా ఆ సమయంలో రాష్ట్రంలో నమోదైన ఉష్ణోగ్రతలలో అదే అధికం. గతనెల చివరి వారంలో జిల్లాలో ఎండల తీవ్రత పెరగ్గా ఈనెల తొలివారం వరకు కొనసాగాయి. గడిచిన వారం రోజులుగా ఎండలు తగ్గుముఖం పట్టాయి. ఒకట్రెండు చోట్ల 40డిగ్రీలకు అటుఇటుగా ఉన్నా అత్యధిక ప్రాంతాల్లో 36 నుంచి 38 డిగ్రీలు నమోదవుతున్నాయి. అది కూడా మధ్యాహ్నం 12 నుంచి 3గంటలలోపు ఉంటుండగా ఆ తర్వాత చల్లబడుతుండటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అయితే సోమవారం మళ్లీ భానుడు భగభగలాడారు. ఉదయం 9 గంటలకే చాలాప్రాంతాల్లో ఎండ తీవ్రత కనిపించగా 11 తర్వాత మరింత పెరిగి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్నం 2గంటల సమయంలో రాష్ట్రంలో అత్యధికంగా 43.29 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 1 నుంచి 3 గంటలలోపు ఆయా ప్రాంతాల్లో చూస్తే పీసీపల్లిలో 42.88 డిగ్రీలు, మార్కాపురం మండలం దరిమడుగులో 42.43, యండ్రపల్లిలో 41.51, పునుగోడులో 41.50, దొనకొండలో 41.45, మోక్షగుండంలో 41.37, అమనిగుడిపాడులో 41.25, ముండ్లమూరులో 41.15, గురువాజిపేటలో 41.05, వెస్ట్‌నాయుడుపాలెంలో 41.0 డిగ్రీల ఎండ కాచింది. పొదిలి, గిద్దలూరు, కొమరోలు, పెద్దారవీడు, కేకేమిట్ల, దోర్నాల, చీమకుర్తి, సీఎస్‌పురం, పొన్నలూరు అర్థవీడు, వెలిగండ్ల తదితర మండలాల్లో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ పరిస్థితితో అన్ని వర్గాల ప్రజలు అవస్థ పడుతున్నారు.

వలంటీర్లూ.. రాజీనామా చేయాల్సిందే..!

- వైసీపీ ప్రచారం కోసం కార్పొరేటర్ల ఒత్తిడి
- ఇష్టం లేకపోయినా చేస్తున్న వైనం

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 15 : వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. వచ్చేనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్ల సహకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లలేమని భావించిన ఆ పార్టీ నేతలు వారి చేత బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారు. సోమవారం నగరంలోని 11, 13, 15, 24 డివిజన్లలో పలువురు వలంటీర్లు తమ సేవలకు స్వస్తిపలికారు. ఈమేరకు ఆయా డివిజన్ పరిధిలోని సచివాలయాల అడ్మిన్‌లకు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఆ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు ప్రవీణ్‌కుమార్, కమలమ్మ, చింతపల్లి గోపి, బేతంశెట్టి శైలజ, ఇతర కార్పొరేటర్లు స్వయంగా పాల్గొన్నారు. అయితే వైసీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు వెళ్లినప్పుడు డివిజన్లలోని ఇళ్లలో ఏమేమి పథకాలు ఇస్తున్నారు, ఎన్ని ఓట్లు ఉన్నాయి, పార్టీకి అనుకూలమా? లేదా? అనే అంశాలపై వైసీపీ కార్పొరేటర్లకు అవగాహన అంతంతమాత్రంగా ఉంది. దీంతో వలంటీర్లే కీలకమన్న భావనకు వచ్చారు. వలంటీర్లకు ఇప్పటి వరకు గౌరవ వేతనంగా కార్పొరేషన్ అధికారులు అందిస్తున్న రూ.5వేలకు మూడు రెట్లు ఇస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారు. అంతేకాకుండా నెలరోజులు పనిచేస్తే మరిన్ని బహుమతులు ఇస్తామని వారికి ఆశపెడుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని, తిరిగి మిమ్మల్నే వలంటీర్లుగా పెడతామని కార్పొరేటర్లు నమ్మబలుకుతున్నారు. కాగా కొందరు ఉన్నత చదువులు చదువుకుని కూడా ఏ ఉద్యోగం దొరక్క వలంటీర్ సేవలను అందిస్తున్నారు. అయితే తమకు ఇష్టం లేకపోయినా కార్పొరేటర్ల ఒత్తిడితో తప్పుకుంటున్నారు. రాజీనామా లేఖలకు సచివాలయ అడ్మిన్‌లకు ఇస్తున్నారు.


11వ డివిజన్ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజీనామా చేసిన వలంటీర్లు

రాజీనామా చేస్తే సేవలకు శాశ్వతంగా స్వస్తి

స్థానిక వైసీపీ కార్పొరేటర్లు బలవంతంగా రాజీనామా చేయాలని ఆదేశిస్తున్నా, కొందరు వలంటీర్లు వెనుకడుగు వేస్తున్నారు. తమకై తాము సేవల నుంచి తప్పుకుంటున్నట్లు లిఖితపూర్వకంగా రాసిస్తే తిరిగి తీసుకునే అవకాశం లేదని కార్పొరేషన్ అధికారులు వెల్లడిస్తున్నారు. సస్పెండ్ అయినా మూడు, నాలుగు నెలలు సేవల నుంచి దూరంగా ఉంచి, మరలా తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ, ఏకంగా సేవలు చేయమని చెబుతూ రాజీనామా చేస్తే ఇక ఎప్పటికీ విధుల్లోకి తీసుకునే అవకాశం లేదన్న విషయాన్ని కొందరు వలంటీర్లు గుర్తించారు. దీంతో వైసీపీ కార్పొరేటర్లకు, ఆ పార్టీశ్రేణుల ఒత్తిళ్లను తిరస్కరించినట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ రెండు నెలలు మౌనంగా ఉంటే సరిపోతుందని, టీడీపీ అధికారంలోకి వస్తే రూ.10వేలు గౌరవ వేతనం లభిస్తుందనే ఆలోచనలో ఉన్నారు. లేదంటే ఇదే వేతనంతో కొనసాగవచ్చని భావిస్తున్నారు.

పాఠశాలల అడ్మిషన్లలో సమూల మార్పులు

- శాశ్వత ఎడ్యుకేషన్ నంబరుతో ప్రవేశాలు



ఒంగోలు(విద్య), ఏప్రిల్ 15 : పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్లలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులు టీసీలు తీసుకోవాల్సిన అవసరం లేకుండానే ఇతర పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం వీలు కల్పించింది. పాఠశాలల నుంచి విద్యార్థుల బదిలీ సర్టిఫికెట్లు (టీసీ), జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంలో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ అవసరం లేకుండా విద్యార్థులకు పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈఏడాది నుంచి విద్యార్థులకు చైల్డ్ ఐడీలు, శాశ్వత ఎడ్యుకేషన్ నంబరును కేటాయిస్తున్నారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాళ్లు తమ పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులను కలిసి తమ పిల్లలు తదుపరి తరగతికి ఏ పాఠశాలలో చేరబోతున్నారో ఆ వివరాల సమ్మతిపత్రం వారి సంతకంతో తీసుకోవాలి. దాని ఆధారంగా విద్యార్థి తమ తదుపరి తరగతికి ఏ పాఠశాలలో చేరబోతున్నారో అక్కడికి ఆ విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తారు. ఈ విధానంతో తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి టీసీలు తీసుకోవాల్సిన అవసరం లేదు. అదేవిధంగా విద్యార్థి టీసీ, జనన ధ్రువీకరణపత్రం, ఇతర వివరాలు చైల్డ్‌ఇన్ఫో వెబ్‌సైట్ ద్వారా పాత పాఠశాల నుంచి కొత్త పాఠశాలకు ఆన్‌లైన్‌లో బదిలీ అవుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వెబ్‌సైట్‌లోని వివరాలతో కొత్త పాఠశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తారు. దీంతో తల్లిదండ్రులకు భారం తగ్గుతుంది.

నేడు డీఎంహెచ్‌వోపై విచారణ

- రాజమండ్రి ఆర్డీకి బాధ్యతలు
- పలు ప్రైవేటు ఆస్పత్రులకు పర్మిషన్లపై ఫిర్యాదులు
- ఫైళ్లు సిద్ధంగా ఉంచాలంటూ ఆదేశం

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మిపై మంగళవారం విచారణ జరగనుంది. ఈ మేరకు విచారణాధికారి అయిన రాజమహేంద్రవరం వైద్యారోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ పి.పద్మశశిధర్ నోటీసులు జారీచేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ విచారణ ప్రారంభం కానుంది. టంగుటూరుకు చెందిన టంగుటూరి శ్రీనివాసులు, ప్రొద్దుటూరుకు చెందిన అడ్వకేట్ విజయభాస్కర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వోపై విచారణ జరుగుతుంది. ఫిర్యాదులకు సంబంధించిన ఫైళ్లు సిద్ధంగా ఉంచాలని, సంబంధిత సెక్షన్ బృందాన్ని కూడా కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోను అధికారులు ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రుల జాబితా, వాటికి అనుమతులు, డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేసి వివాదాలు, ఏసీబీ కేసుల్లో చిక్కుకున్న వారి ఫైళ్లు అందుబాటులో ఉంచాలని ఆర్డీ తన నోటీసుల్లో ఆదేశించారు. ఇదిలా ఉండగా డీఎంహెచ్‌వో డాక్టర్ రాజ్యలక్ష్మి అవినీతి, అక్రమాలపై మంగళవారం జరిగే విచారణకు హాజరై బాధితులు సాక్ష్యం చెప్పాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖాధికారి అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే సమయం వచ్చిందన్నారు.


బీసీ డిక్లరేషన్ కరపత్రాలను ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ హయాంలోనే బీసీలకు గుర్తింపు

- పార్టీ సీనియర్ నేత బీద రవిచంద్ర
- వైసీపీ పాలనలో పాతాళానికి తొక్కారని ధ్వజం

లోపలి పేజీల్లో..

రైల్వేస్టేషన్‌లో రూ.6.17 లక్షలు సీజ్

ఒంగోలు (క్రైం), ఏప్రిల్ 15 : అనుమానాస్పదంగా నగదు సంచీతో ఉన్న బాపట్లలోని విజమూరు వారి వీధికి చెందిన కలువ రామకృష్ణ వద్ద రూ.6.17 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే సీఐ శ్రీకాంత్‌బాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైలు ఎక్కేందుకు హడావుడిగా వెళుతున్న రామకృష్ణను ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న సంచిలో నగదు దొరికింది. వాటికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.



పోలింగ్ అధికారులచేత ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ

నిర్భయంగా ఓటువేయాలి : జేసీ

సంతనూతలపాడు, ఏప్రిల్ 15: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయుధమని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటువేయాలని జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. మండలంలోని మైనంపాడులో మండలస్థాయిలో ఎన్నికల విధులపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా సోమవారం శిక్షణ కార్యక్రమానికి వచ్చిన జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం పోలింగ్ విధుల శిక్షణకు సంబంధించి హాజరైన పీవోలు, ఏపీవోలు, ఇతర అధికారులతో నిర్భయంగా ఓటువేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌కె.మీరావలి, ఎంపీడీవో శ్రీహరి, డిప్యూటీ డీఈవో అనితారోజ్, ఎంఈవో వెంకటరెడ్డి, హెచ్‌ఎం రామారావు, ఇతర పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు పాటించాలి

మద్దిపాడు : పోలింగ్‌లో విధులు నిర్వహిస్తున్న పీవోలు, ఏపీవోలు ఎన్నికల నియమావళి మార్గదర్శకాలను విధిగా పాటించాలని సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాల్ కృష్ణ దిశా నిర్దేశం చేశారు. సోమవారం స్థానిక కడియాల యానాదయ్య ఉన్నత పాఠశాలలో పీవోలు, ఏపీవోల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవో శంకర్, మండల విద్యాశాఖ అధికారి ఎంవీఆర్ ఆంజనేయులు, మెడబలిమి శ్రీనివాస రావు, మండవ ప్రభాకర్ రావు, ముచ్చు రామారావు, నూతక్కి నాగకళ్యాణి, ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

నాగులుప్పలపాడు : ఎన్నికల విధులను అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ అద్దేటి శ్రీనివాసరావు సూచించారు. ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఓటర్లకు అవగాహన కల్పిస్తూ స్వీప్ యాక్టివేషన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈవోలు ఈవీ రమణయ్య తిరుమల శెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఓపీవోలకు శిక్షణ తరగతులు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15 : ఒంగోలు నియోజకవర్గంలో వచ్చేనెల 13వతేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణకు నియమితులైన అదర్స్ పోలింగ్ ఆఫీసర్లు(ఓపీవో)కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలులోని డీఆర్‌ఆర్‌ఎం స్కూలు, పీవీఆర్‌బాలుర హైస్కూలు, మునిసిపల్ హైస్కూలులో ఓపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఒంగోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి పోలింగ్‌లో అనుసరించాల్సిన విధానాలను వివరించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ సిబ్బంది పనిచేయాలని సూచించారు.

నేడు ఎన్నికల ప్రవర్తనా నియామావళిపై సమావేశం

ఒంగోలు నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షించే వివిధ శాఖల అధికారులకు మంగళవారం ఉదయం 9గంటలకు ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్వో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమీక్షించి దిశా నిర్దేశం చేస్తామని ఆయన తెలిపారు.

వైసీపీ నిర్లక్ష్యం వల్లే నీటి కష్టాలు

» టీడీపీ రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తా

» కూటమి అభ్యర్థి గొట్టిపాటి



13వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి

అద్దంకి, ఏప్రిల్ 15 : వైసీపీ పాలకుల నిర్లక్ష్యం వల్లే పట్టణ ప్రజలు నీటి కష్టాలకు నిదర్శనమని ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రజలకు టీడీపీ సూప ర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టడంలేదన్నారు. పలువురు మహిళలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గొట్టిపాటి హామీ ఇచ్చారు. రూ.82 కోట్లతో నిర్మించిన టిడ్కో ఇళ్లను వైసీపీ పాలకులు లబ్ధిదారులకు కట్టబెట్టలేదన్నారు. జగన్‌రెడ్డి నవరత్నాల ముసుగులో రూ.10 ఇచ్చి.. పేదల నుంచి రూ.100 గుంజారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ బస్సు, కరెంట్, గ్యాస్, నిత్యావసరాల ధరలతో పేదలు అల్లాడిపోతున్నారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విజయలక్ష్మి మాధవరావు, చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, గుంజి శ్రీనివాసరావు, బోజనపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న విజేతలు

సంగీత సమ్మేళనం విజేతలు వీరే

ఒంగోలు (కల్చరల్), ఏప్రిల్ 15 : టీఎండబ్ల్యూ, ఎస్‌ఆర్‌ఎన్, ఎస్‌ఎస్‌ఎస్ సంస్థలు సంయుక్తంగా ఒంగోలులో నిర్వహించిన మెగా సంగీత సమ్మేళనం విజేతలను నిర్వాహకులు అర్జున్ కర్నాటి, జనార్దనరావు, తిరుపతిరావులు ప్రకటించారు. స్థానిక కుమార్ రెసిడెన్సీలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 80 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరి అంకంగా పోటీలను నిర్వహించారు. సీనియర్ గాయకులు ఎస్వీఎస్ ప్రసాదు, రోజాలక్ష్మి, తిరుపతి రావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కాగా ఈ పోటీలలో ప్రదీప్ ప్రథమ, శ్రావ్యరెడ్డి ద్వితీయ, జి.శ్రీనివాసులు రెడ్డి తృతీయ బహుమతులను గెలుపొందారు. ఆర్వీ కోటి, మాలతి, మహేశ్వరిలు నాలుగు, అయిదు, ఆరు బహుమతులను గెలుపొందారు. కాగా లక్ష్మీప్రియ ఏడవ బహుమతి, మహాలక్ష్మి 8వ బహుమతి, కనకరత్నం తొమ్మిదవ, చల్లా కుమార్ గుప్తా తొమ్మిది, పది బహుమతులను గెలుపొందారు. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు.

'గెలిపిస్తే.. ప్రత్యేక హోదా తీసుకొస్తాం'

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 15 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలం స్పష్టం చేశారు. ఉప్పుగుండూరు గ్రామంలోని కాపు కళ్యాణ మండపంలో బాపట్ల పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎంపీ అభ్యర్థి శీలం సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్ పరిచయ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి పరిశ్రమించా.. ఆశీర్వదించండి..

గాడిపర్తివారిపాలెం ఇంటింటి ప్రచారంలో బీఎన్ విజయ్‌కుమార్

25 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక

చీమకుర్తి, ఏప్రిల్ 15: ఇరవైఏళ్లుగా నియోజకవర్గంలో మీ మధ్యనే ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి పరిశ్రమిస్తున్నా..రహదారుల నిర్మాణం, తాగునీటి పథకాల ఏర్పాటు, సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆపన్నహస్తం అందివ్వటం, అభివృద్ధి, సంక్షేమం వంటి పథకాలను తరతమ భేదం లేకుండా అందించా.. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ అన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం గాడిపర్తివారిపాలెం గ్రామపరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన విజయ్‌కుమార్ ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి అధికారంలోకి వస్తే అందించబోయే పథకాల గురించి వివరించారు. గ్రామంలో తాగునీటి సమస్యను బీఎన్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ గ్రామానికి గుండ్లకమ్మ జలాశయం ద్వారా నేరుగా తాగునీరిందంచే పథకాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే గ్రామంలో ఇంటింటికీ కుళాయిద్వారా తాగునీరందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 25 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడకా స్వాములు, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, వేల్పుల శ్రీనివాసరావు, తెలుగుయువత నాయకులు గమిన ప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షులు జ్యోతి వేణు,సీనియర్ నాయకులు గమిని బాలకోటేశ్వరరావు, మందలపు పెద్దశేషయ్య, దేవినేని హనుమంతరావు, గమిని కృష్ణారావు, గంగినేని సుధాకర్, ఎనికపాటి లక్ష్మీనరసయ్య, పుట్టా బ్రహ్మయ్య, రంపతోటి అంకారావు, రామాంజనేయులు, హరీష్, ఏడుకొండలు, చినఅంజయ్య, రాజేష్, శివాంజనేయులు, ముసలయ్య నాగేశ్వరరావు, సుబ్బారావు, దావీదు, గండి సుబ్బారావు, మస్తాన్, శ్రీను, శేషయ్య, చలపతి, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



గాడిపర్తివారిపాలెంలో ఇంటింటి ప్రచారంలో బీఎన్ విజయ్‌కుమార్



టీడీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న విజయ్‌కుమార్

కాపుల సమస్యలపై ప్రత్యేకదృష్టి

చీమకుర్తి : కాపు సమాజం సమస్యల పరిష్కారంపై తాను ప్రత్యేకంగా దృష్టిసారిస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ తెలిపారు. పాటిమీదపాలెం గ్రామంలో కాపు సామాజికవర్గ ప్రత్యేక సదస్సు సోమవారం దరిమడుగు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ్‌కుమార్ మాట్లాడుతూ కాపు సామాజికవర్గానికి తాను అన్ని విధాల అండగా నిలుస్తానన్నారు. తన సంపూర్ణ సహకారాన్ని అన్ని వేళలా అందిస్తానన్నారు. అనంతరం విజయ్‌కుమార్‌ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాపునాయకులు అవిశినేని వెంగన్న, దమ్మాలపాటి నాగేశ్వరరావు, వెంకయ్య, ఆదెయ్య, రమేష్, బాలిశెట్టి శివ,యాదాల కోటేశ్వరరావు, గోపి, సురేష్, రవీంద్ర, ముత్యాల సురేష్ పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్

కొత్తకోట ప్రచారంలో బీఎన్

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 15 : చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి కొత్తకోటలో నిర్వహించిన బాబు షూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ, ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో బీఎన్ మాట్లాడారు జిల్లాకే వరప్రదాయని అయిన నియోజకవర్గంలోని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వహణను గాలికొదిలేసిందన్నారు. గేట్లు కొట్టుకుపోయి రైతులకు సాగునీరందక తీవ్రంగా నష్టపోగా వైకాపా ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను ఆధునీకరించి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. ఐదేళ్ళుగా అనేక వాటిపై ధరలు పన్నులు పెంచి పేదలను పీడించారన్నారు. అన్నిరంగాల వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. దోచుకొని దాచుకోవడమే తప్ప జగన్‌రెడ్డి ప్రభుత్వానికి అభివృద్ధి పట్టడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఐపీఎస్ అధికారి కృష్ణప్రసాద్‌ను ఎంపీగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అభివృద్ధి జరగాలంటే ఆలోచించి ప్రజల పార్టీ తెలుగుదేశంకు మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రజల ప్రభుత్వం తెలుగుదేశంను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త మండవ రామకృష్ణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, గ్రామ నాయకులు కోనూరి ఆంజనేయులు, రావూరి రమేష్, నలమోతు చింపిరయ్య, కిరణ్, చావా శేఖర్, నందిగం కోటయ్య, ఎన్. శంకర్, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో ప్రచార పత్రాలను అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్

టీడీపీ అధికారంలోకి రాగానే రూ.4వేలు పింఛన్

చింతాయగారిపాలెంలో దామచర్ల ప్రచారం

- త్రోవగుంట నుంచి భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 15 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అవ్వతాతలకు నెల నెలా ఇంటికే రూ. 4వేలు పింఛన్ ఇవ్వనున్నట్లు టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఒంగోలు మండలం చింతాయగారిపాలెం గ్రామంలో జనం కోసం జనార్దన్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా దామచర్ల ప్రజలతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైన్‌లు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 2600 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వేసవిలోనూ తాగునీటి ఎద్దడి లేకుండా తగు ప్రణాళికతో సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. సైకో జగన్ పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో కనీస అభివృద్ధి కరువైందన్నారు. ఉపాధి లేక, పంటలకు గిట్టుబాటు ధరలు లేక, విద్యుత్ చార్జీల భారంతో అన్నదాతలు, గ్రామీణ ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఇక్కడి వైసీపీ నేత సీనియర్‌గా చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కనీస అభివృద్ధి చేయకపోగా, భూకబ్జాలు, ఆక్రమణలు, ఆ పార్టీ నేతల దౌర్జన్యాలు, అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం తప్ప ప్రజల సంక్షేమ పట్టించుకోని వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చేనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి, టీడీపీ కూటమి తరుపున పోటీచేస్తున్న తనకు ఎమ్మెల్యేగా మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు, పలువురు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చింతాయగారిపాలెంలో మాట్లాడుతున్న జనార్దన్



జనార్దన్ సమక్షంలో త్రోవగుంటలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన వివిధ కాలనీల వాసులు

త్రోవగుంటలో వైసీపీ నుంచి భారీగా టీడీపీలోకి..

త్రోవగుంట గ్రామంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండవ రాఘవరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రోవగుంట ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు జొన్నాడ సామ్యేలు, రాయపాటి చంద్ర, బొచ్చు పేతురు, గడతోటి గోపి, తలతోటి అజయ్, జేమ్స్, గరికిమొక్కల రాములు, అనిల్, కోటపూరి చిరంజీవి, రాయపాటి సామ్యేలుతో పాటు మరో వందమంది వైసీపీ నుంచి టీడీపీలో చేరగా దామచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో యర్రంనేని లక్ష్మీనారాయణ, నావూరి కుమార్, కామేపల్లి శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

రావెళ్లవారిపాలెంలో వైసీపీకి ఎదురుదెబ్బ

టీడీపీలో చేరిన సర్పంచ్ బొట్లగుంట, 20 కుటుంబాలు

సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే స్వామి, పూర్ణచంద్రరావు

మర్రిపూడి, ఏప్రిల్ 15 : మండలంలోని రావెళ్లవారిపాలెంలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలించి. ఆపార్టీకి చెందిన సర్పంచ్ బొట్లగుంట రాంబాబు, సీనియర్ నాయకుడు పాలెపు తిరుపాలుతో సహా 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. సోమవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో రాంబాబుతో పాటు వార్డు సభ్యులు బొట్లగుంట లక్ష్మి, కూరపాటి కోటమ్మ, పాలెపు శ్రీనివాసరావు, బొట్లగుంట్ల రమేష్, సుధాకర్, బత్తుల ఏడుకొండలు, పూరిమెట్ల మాలకొండయ్య, పులగం రామబ్రహ్మయ్య, పెద్దబ్రహ్మయ్య, బత్తుల నరేష్ తదితరులు ఉన్నారు. వీరితోపాటు సన్నమూరు గ్రామానికి చెందిన పోకల బ్రహ్మయ్య, వెంకట్రావ్, నాగేశ్వరరావుల తోపాటు మరో నాలుగు కుంటుంబాలు కూడా టీడీపీ తీర్థంపుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే స్వామి, పూర్ణచంద్రరావు తెలిపారు. త్వరలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ కీలక నాయకులు టీడీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలిసింది. కార్యక్రమంలో తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, నియోజకవర్గ సమన్వయ కర్త రేగులు వీరనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు చేరెడ్డి నర్సారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు తుళ్లూరి నరసింహారావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు హనుమారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దుద్దుకూరి రామబ్రహ్మం, బొల్లినేని లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



రావెళ్లవారిపాలెంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు (ఇన్‌సెట్లో) రాంబాబును సాదరంగా ఆహ్వానిస్తున్న పూర్ణచంద్రరావు

అవీ..ఇవీ..

హైదరాబాద్ పబ్లిక్ స్కూలు నూతన భవనం ప్రారంభం



నూతన భవన ప్రారంభంలో కరస్పాండెంట్

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 15 : స్థానిక మంగమూరు రోడ్డులోని కొల్లా హనుమంతరావు ఆర్చి రోడ్డులో నూతనంగా నిర్మించిన హైదరాబాద్ పబ్లిక్‌స్కూలు నూతన భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల తరగతులు నూతన భవనంలో నిర్వహిస్తామన్నారు. మూడు ఎకరాల సువిశాల స్థలంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మించినట్లు తెలిపారు. సీబీఎస్‌ఈ ప్యాటన్‌లో ఐఐటీ, నీట్ అన్ని రకాల ప్రమాణాలతో పిల్లలకు కావాల్సిన అన్ని యాక్టివిటీస్‌కు అవకాశం ఇస్తున్నామన్నారు. పిల్లలకు వాలీబాల్, బాస్కెట్ బాల్, స్కేటింగ్, ఇండోర్ గేమ్స్‌కు కోర్టులు ఏర్పాటు చేసినట్లు జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూదనగుంట బుజ్జి, పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతురాలి నామినీకి చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న ఈదర అన్నపూర్ణ, ధనలక్ష్మి, సుబ్బారావులు

సంతనూతలపాడు, ఏప్రిల్ 15: సంతనూతలపాడులోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న నూతలపాటి అనురాధ(42) అనే మహిళ గత ఫిబ్రవరి నెలలో విధుల నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్యంతో చనిపోయింది. ఈక్రమంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యకర్తలు, ఆయాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన త్రిఫ్ట్ సొసైటీ నుంచి అనురాధకు నామినీగా ఉన్న నాగపూజితకు రూ.32,722ల చెక్కును జిల్లా సెక్రటరి ఈదర అన్నపూర్ణ, ప్రాజెక్టు సెక్రటరి ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు చేతులమీదుగా అందజేసారు. కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో సర్టిఫికెట్లతో విద్యార్థులు

కొత్తపట్నం(ఒంగోలు నగరం), ఏప్రిల్ 15: మండలంలోని మోటుమాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 5వ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతిలో చేరబోతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్సు చైర్మన్ జోసెఫ్ హాజరై మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు అంకితబావంతో పనిచేయటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

మద్దిపాడు, ఏప్రిల్ 15: ఇంటర్మీడియట్ పరీక్షలో ఫెయిల్ అయిన, ఇంప్రూవ్‌మెంట్ రాసే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు స్థానిక కడియాల యానాదయ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో సీనియర్ లెక్చరర్లతో నిర్వహించే ఈ శిక్షణను విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



పట్టుబడిన నిందితులు ,మద్యం సీసాలతో ఎస్‌ఈబీ అధికారులు

బైక్‌పై మద్యం రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

● 96 సీసాలు స్వాధీనం

చీమకుర్తి, ఏప్రిల్15: చీమకుర్తి పట్టణంలో బైక్‌పై అనధికారికంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని ఎస్‌ఈబీ అధికారులు సోమవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్‌ఈబీ ఈఎస్ రవికుమార్, సీఐ మారయ్యబాబులు తెలిపారు. పట్టణానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి తన బైక్‌పై 96మద్యం బాటిళ్లను అనధికారికంగా అక్రమ రవాణా చేస్తుండగా సీఐ మారయ్యబాబు ఆధ్వర్యంలో దాడిచేసి ఎట్టుకున్నారు. వెంకటేష్‌తో పాటు నిబంధనలకు విరుద్ధంగా అతనికి మద్యం బాటిళ్లను విక్రయించిన ప్రభుత్వ మద్యం దుకాణం సేల్స్‌మన్ ప్రవీణ్‌కుమార్‌ని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేశామన్నారు. వీరిని కోర్టుకు హాజరుపరుస్తున్నటు ఎస్‌ఈబీ అధికారులు తెలిపారు. పైదాడుల్లో ఎస్‌ఐ వినీత, సిబ్బంది యాసఫ్‌షరీప్, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు రామచంద్ర, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

పర్చూరు, ఏప్రిల్ 15: గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందగా, మరో మహిళకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం పర్చూరు - జాగర్లమూడి ఆర్‌అండ్‌బీ రహదారిలోని వ్యవసాయ మా ర్కెట్ సమీపంలో చోటుచేసుకుంది. పెద్దవారిపాలెం గ్రామానికి చెందిన రావి విజయ్ భాస్కర్(43) పర్చూరు నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం పెద్దివారిపాలెం వెళుతుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్ర మాదంలో విజయ్‌భాస్కర్ తీవ్రగాయాలతో రోడ్డుపై పడిపోయాడు. ఇతనితోపాటు బైక్‌మీద ప్రయాణిస్తున్న బంధువైన మహిళకు గాయాలయ్యాయి. ఇద్దరినీ 108లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయ్ భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు తరలించగా మధ్యలోనే మృతి చెందారు.



విద్యుత్ ఎస్‌ఈకి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

మీటర్ రీడర్లకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15 : విద్యుత్ మీటర్ రీడర్లకు ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల అకౌంట్లలో వేతనాలు జమ చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షుడు పీవీఆర్ చౌదరి డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ భవన్‌లో విద్యుత్ శాఖ ఎస్‌ఈని కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ విద్యుత్ మీటర్స్‌కు కాంట్రాక్టర్లు పీస్‌రేటు సక్రమంగా చెల్లించకపోవడం, నెల రోజుల పనిని కేవలం ఆరు రోజుల్లో చేయాలని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నెలల తరబడి వేతన బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో రీడర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, కే రత్నరాజు, కే సిద్దయ్య, సాజిద్, బి. నారాయణ, హాస్పిన్‌బాషా, సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.


కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానిస్తున్న బీఎన్

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

టి. అగ్రహారంలో వైసీపీ నుంచి భారీగా నేతల చేరిక

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 15 : అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. నాగులుప్పలపాడు మండలం టి.అగ్రహారం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పొద మురళి, జాగర్లమూడి వేణుగోపాల్, తోపూరి వెంకట్రావు, బొర్రా సుబ్బారావు, పొద హరిబాబు, మరో వంద మంది కార్యకర్తలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ సమక్షంలో సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి బీఎన్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అధికార వైసీపీతో విసుగు చెందిన పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ గూటికి చేరడం శుభపరిణామమన్నారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమన్నారు. తెలుగుదేశం పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీపై నమ్మకంతో పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త మండవ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నా, ఆళ్ళ నాగార్జున, మేడికొండ మురళి, గూడూరు ఝాన్సీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దామచర్ల నాగసత్యలత

మహిళాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

ఈతముక్కల (ఒంగోలు నగరం)ఏప్రిల్ 15: మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత అన్నారు. సోమవారం ఆమె కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల పల్లెపాలెం, రెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను మహిళలకు అందజేశారు. మహిళల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని ఆమె గుర్తు చేశారు. మళ్ళీ అధికారంలోకి వస్తే మహిళలకు మంచి రోజులు వస్తాయని ఆమె అన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం మహిళల్ని నిలువునా మోసం చేస్తుందని ఆ మె అన్నారు. రానున్న ఎన్నికల్లో జనార్దన్‌కు ఓటేసి గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తిచేశారు. నాగసత్యలత వెంట జనార్దన్ కుమార్తెలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.240

టంగుటూరు, ఏప్రిల్ 15 : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన కొనుగోళ్లలో గరిష్ఠ ధర కిలో రూ.240 పలికింది. కనిష్ఠ ధర రూ.220 లభించింది. వేలం కేంద్రానికి కె.ఉప్పలపాడు రైతులకు చెందిన 1,008 బేళ్లను అనుమతించారు. ఇందులో 921 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేయగా మిగిలినవి వివిధ కారణాలతో తిరస్కరించారు. 38 బేళ్ల నోబిడ్, ఐదు ఆర్ఆర్, 14 సీఆర్ అయ్యాయి. రైతులకు సరాసరి ధర కిలోకు రూ.229.91 లభించింది. మొత్తం 16 కంపెనీల బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఒంగోలు (కల్చరల్), ఏప్రిల్ 15: స్థానిక గుంటూరు రోడ్ టిడిపి కార్యాలయం పక్కన ఉన్న శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు చలివేంద్రాన్ని ప్రారంభిస్తూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆస్పత్రి అధినేతలు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారిలు చలివేంద్రాన్ని ఏర్పాటుచేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దేవారెడ్డి శరత్ బాబు, నత్తల శ్రీనివాస రావు, కె.బుచ్చేశ్వర రావు, డాక్టర్ వి.మాలకొండయ్య, ఆస్పత్రి మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య కోసం పోరాడాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15 : శాస్త్రీయ విద్య సాధన కోసం, సమసమాజ స్థాపన కోసం జరిగే పోరాటంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం పీడీఎస్‌యూ వ్యవస్థాపకులు జార్జిరెడ్డి 52వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు జల్లి వెంకటేష్, నగర అధ్యక్షుడు కోటి, సుమన్, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: స్థానిక సీతారాంపురంలోని సమత మహిళావేదిక వృద్ధుల ఆశ్రమంలో సోమవారం బహుజన గిరిజన రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు గంటా సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్గీయ గంటా మహాలక్ష్మి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధులకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నల్లబోతుల ప్రభాకరరావు, జగన్నాధం దాస్, లక్కపోగు వెంకట్రావు, గంటా వెంకట్ తదితరులు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 15 : షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమైంది. మట్టిగుంట గ్రామానికి చెందిన జెట్టి రాజేష్‌కు చెందిన ఇంట్లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో రూ. 20 వేల నగదు, బంగారం, బట్టలు, నిత్యావసర వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ అద్దేటి శ్రీనివాసరావు పరిశీలించారు. బాధితుడికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు

18 నుంచి నామినేషన్ల స్వీకరణ

మద్దిపాడు, ఏప్రిల్ 15: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు పలు పార్టీలు పెడుతున్న ఖర్చు రూ. 20.53 లక్షలుగా నమోదయిందని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆర్.గోపాలకృష్ణ సోమవారం తెలిపారు. ఇప్పటివరకు రూ.3.83 లక్షల నగదు పట్టుకున్నారన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో 256 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికలు నియమాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను నగదు మద్యం, బంగారు, ఇతర వస్తువులతో ప్రలోభ పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు గుర్తింపు

పార్టీ సీనియర్ నాయకుడు బీద

వైసీపీ పాలనలో పాతాళానికి తొక్కారు

స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్‌ను కుదించారని ధ్వజం

చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు



టీడీపీ బీసీ డిక్లరేషన్ సభకు హాజరైన జనసందోహం (ఇన్‌సెట్లో) బీసీ డిక్లరేషన్ సభలో మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నాయకుడు బీద రవిచంద్ర

సింగరాయకొండ, ఏప్రిల్ 15 : బీసీలకు రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చి అన్ని విధాలా అండగా నిలిచింది టీడీపీనేనని ఆపార్టీ సీనియర్ నాయకుడు బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. మండలంలోని పాకల తీరంలో సోమవారం రాత్రి నిర్వహించిన టీడీపీ నియోజకవర్గస్థాయి బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ స్థాపించక ముందు బలహీనవర్గాల పరిస్థితి దారుణంగా ఉండేదని చెప్పారు. 1983లో ఎన్టీఆర్ పార్టీని పెట్టిన తర్వాతనే బీసీలు పెద్దసంఖ్యలో చట్టసభలకు ఎన్నికవ్వడం ప్రారంభమైందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు కోకొల్లలుగా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో బీసీలకు ఇచ్చిన 30 పథకాలను రద్దుచేసిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో టీడీపీ 34 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తే వైసీపీ ప్రభుత్వంలో 24 శాతానికి కుదించిందన్నారు. దీంతో బీసీలు స్థానిక సంస్థల్లో 18,600 పదవులు కోల్పోయారని రవిచంద్ర వివరించారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ఆబాధ్యత అత్యధికంగా బీసీలపైనే ఉందన్నారు. కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిలను గెలిపించాలని కోరారు.

బీసీ ద్రోహి జగన్ : ఎమ్మెల్యే స్వామి

బీసీలను అన్నివిధాలా అణచివేసిన ద్రోహి జగన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 2,700 మందిపై దాడులు జరిగాయని, వేలాదిమందిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై దాడులను నియంత్రించేందుకు టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రక్షణ చట్టాన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.

బీసీలు అన్ని విధాలా నష్టపోయారు : ఎమ్మెల్సీ రామారావు

వైసీపీ పాలనలో బీసీలు అన్ని విధాలా నష్టపోయారని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. బీసీలంటే.. టీడీపీ అని.. టీడీపీ అంటే బీసీలని చెప్పారు. జగన్‌పాలనలో బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ బీసీలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే మరలా టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన చేస్తున్న వైసీపీని సాగనంపాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీనేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ పోలిశెట్టి, నియోజకవర్గ పరిశీలకుడు అడకా స్వాములు, బీజేపీ, జనసేన నియోజకవర్గ కన్వీనర్లు బాలకోటయ్య, మనోజ్, టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, పోకూరి రవీంద్రబాబు, నరసారెడ్డి, సర్పంచ్ సైకం చంద్రశేఖర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల నారాయణస్వామి, బీసీ సెల్ నాయకులు నందికనుమ బ్రహ్మయ్య, మించల బ్రహ్మయ్య, చీమకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

సూపర్ సిక్స్‌తో భరోసా

● టీడీపీ నాయకుల విస్తృత ప్రచారం

టంగుటూరు, ఏప్రిల్ 15 : టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ భరోసా లభిస్తుందని ఆపార్టీ నాయకులు అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని కోరారు. పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ, సౌత్ బీసీ కాలనీలో సోమవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహాశక్తి, ఆడబిడ్డ నిధి, దీపం కింద ఉచితంగా మూడు సిలిండర్ల గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, యువగళం నిధి, అన్నదాతలకు సాయం తదితర పథకాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇవన్నీ అమలవుతాయన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న తాగునీటి పైప్‌లైన్‌లు

తాత్కాలిక మరమ్మతులు చేసిన పంచాయతీ సిబ్బంది

అరకొర సరఫరాతో టంగుటూరు ప్రజల ఇక్కట్లు


దెబ్బతిన్న పైప్‌లైన్లను పరిశీలిస్తున్న సర్పంచ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి

టంగుటూరు, ఏప్రిల్ 15 : టంగుటూరుకు తాగునీటి సరఫరాలో మరోసారి అంతరాయం ఏర్పడింది. రైల్వే మూడో లైన్ పనులు చేస్తుండగా పైప్‌లైన్‌లు దెబ్బతిన్నాయి. వెంటనే పంచాయతీ సిబ్బంది తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో నీరందక ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే మూడోలైన్ పనుల కారణంగా పాలేరు నుంచి టంగుటూరుకు ఉన్న తాగునీటి పైప్‌లైన్ పదేపదే దెబ్బతింటోంది. గత మంగళవారం రైల్వే వంతెన కింద ఎక్స్‌కవేటర్‌తో పనులు చేస్తుండగా టంగుటూరు వాటర్ స్కీంకు సంబంధించిన 8 అంగుళాలు, 6 అంగుళాల పైప్‌లైన్లు రెండు పైపులా పగిలి సరఫరా నిలిచిపోయింది. వెంటనే పంచాయతీ సిబ్బంది తాత్కాలిక మరమ్మతులు చేసి గ్రామానికి అరకొరగా నీటి సరఫరా కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలకు నీరు చేరడం లేదని జనం గగ్గోలు పెడుతున్నారు. పరిస్థితిని సమీక్షించిన గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సుబ్బారావు ఇందుకు శాశ్వత పరిష్కారం సూచించారు. కొత్త పైప్‌లైన్లు సుమారు 40 అడుగులు వేసి లైన్‌ను పునరుద్ధరించాల్సి ఉందని పంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి చెప్పారు. వెంటనే వారు 8 అంగుళాలు, 6 అంగుళాలు కలిగిన రెండు కొత్త పైప్‌లు తెప్పించారు. వీటిని పాత పైపుల స్థానంలో మంగళవారం ఏర్పాటు చేయనున్నారు. సోమవారం సర్పంచ్ మద్దిరాల మమత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జగదీష్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేసి అన్ని ప్రాంతాలకు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

108 మద్యం బాటిళ్లు పట్టివేత

ముగ్గురు అరెస్టు

వారిలో ఇద్దరు ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్‌మెన్‌లు

వివరాలను వెల్లడించిన ఎస్ఈబీ ఈఎస్ రవికుమార్


మద్యంబాటిళ్లతో నిందితుడు, పోలీసులు

సింగరాయకొండ, ఏప్రిల్ 15 : మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తితోపాటు అతనికి సరఫరా చేసిన ప్రభుత్వ వైన్ షాపులో సేల్స్‌మెన్‌లుగా పనిచేస్తున్న మరో ఇద్దరిని ఎస్ఈబీ అధికారులు అరెస్టు చేశారు. రూ.18వేల విలువైన 108 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నాలుగు సెల్‌ఫోన్‌లను సీజ్ చేశారు. స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఈఎస్ రవికుమార్ వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. జరుగుమల్లి మండలం నర్సింగోలుకు చెందిన ఎండ్లూరి మాల్యాద్రి గ్రామంలో తాను నిర్వహించే చికెన్ దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో సింగరాయకొండ ఎస్ఈబీ అధికారులు, సిబ్బంది, ఒంగోలు డీటీఎఫ్ సిబ్బందితో అతనిపై నిఘా ఉంచారు. ఆదివారం మాల్యాద్రి నిర్వహిస్తున్న చికెన్ దుకాణంలో తనిఖీలు నిర్వహించగా 108 క్వార్టర్ మద్యం బాటిళ్లు దొరికాయి. అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. నెల్లూరు జిల్లా కందుకూరులోని విక్కిరాలపేట రోడ్డులో ఉన్న మద్యం దుకాణంలో (జీఆర్‌వో : 08133) సేల్స్‌మెన్‌లుగా పనిచేస్తున్న కందుకూరుకు చెందిన గోసు లవకుమార్, తోట అశోక్‌కుమార్‌లు ఎమ్మార్పీకంటే రూ.10 అదనంగా తీసుకొని తనకు అమ్మినట్లు మాల్యాద్రి తెలిపారు. దీంతో ఆయనతోపాటు ఇద్దరు సేల్స్‌మెన్‌లను కూడా అరెస్ట్ చేసినట్లు ఈఎస్ తెలిపారు. ఎస్ఈబీ సీఐ నరహరిరావు, ఎస్సై సీహెచ్. దయాకర్, జేడీ పోలీస్ టీం సీఐ వంశీధర్, ఎస్సై కె.వంశీధర్‌ను ఎస్పీ గరుడ్ సమిత్‌సునీల్, జేడీ కె.నాగేశ్వరరావు అభినందించినట్లు ఈఎస్ రవికుమార్ చెప్పారు.

మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

కొండపి : మద్యం అక్రమంగా తరలిస్తున్న మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన కాకుమాను రాజేష్‌ను ఎస్సై కృష్ణబాజీబాబు, సిబ్బంది పట్టుకున్నారు. అతడి వద్ద 10 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై తెలిపారు.


దాడిలో గాయపడిన శ్యాంసన్

పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై దాడి

మర్రిపూడి, ఏప్రిల్ 15 : పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై ప్రత్యర్థులు దాడి చేశారు. ఈ సంఘటన మర్రిపూడిలోని ఎస్సీ కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. కాలనీకి చెందిన కోండ్రు శ్యాంసన్, దాసరి ఇజ్రాయెల్ కుటుంబాల మధ్య వివాదాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో శ్యాంసన్‌పై ఇజ్రాయెల్, అతని కుటుంబ సభ్యులు ఆరుగురు దాడి చేశారు. దీంతో ఇజ్రాయెల్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆయన్ను ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈమేరకు బాధితుడి కుమారుడు చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్యాయత్నం కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివబసవరాజు తెలిపారు.

అంబడిపూడిలో వైసీపీకి షాక్


గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన అంబడిపూడి సర్పంచ్

» అనుచరులతో గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన సర్పంచ్

బల్లికురవ, ఏప్రిల్ 15 : మండలంలోని అంబడిపూడి గ్రామానికి చెందిన సర్పంచ్ షైలా కుసుమ కుమారి తన వర్గీయులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అంబడిపూడి గ్రామానికి చెందిన మద్దుమాల రాజమోహన్, కోటేశ్వరరావు, వేణుబాబు, ఎర్రిబోయిన ప్రసాద్, గంగవరపు వాసుబాబు, మక్కెన పుల్లారావు, బండారు వెంకటేశ్వర్లు, గుదే వసంతరావు, కొరివి రాజీవ్‌గాంధీ, నేలటూరి జయరావు తదితరులు పేటలోని ఎమ్మెల్యే రవికుమార్ ఇంటికి వెళ్లి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ సర్పంచ్, వర్గీయులు పెద్ద ఎత్తున టీడీపీలోకి రావడంతో వైసీపీకి షాక్ తగిలింది. వారందరికీ కండువాలు వేసి స్వాగతించిన గొట్టిపాటి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నేతలు మండలపు సుధాకర్, దద్దాల అంజయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన వనం అంజనేయులు, గుర్రాల అనిల్, మరో పది కుటుంబాలు గొట్టిపాటి సమక్షంలో సైకిలెక్కారు.

గొట్టిపాటిని గెలిపించండి

బాబీ ఇంటింటి ప్రచారం

బల్లికురవ : రెండు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) కోరారు. సోమవారం మండలంలోని సూరేపల్లి గ్రామంలో బాబీ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన కృష్ణప్రసాద్, రవికుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నేతలు కొం డేటి ఇజ్రా యల్, సింగరకొండ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సంకీర్తనోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా వసంత నవరాత్రి వేడుకలు

ఒంగోలు (కల్చరల్), ఏప్రిల్ 15: స్థానిక సీతారాంపురం సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా వసంత నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకలలో భాగంగా సోమవారం గీతామందిర భజనమండలి సభ్యులు రామనామ సంకీర్తనోత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిగీతాలకు చేసిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక కేశవస్వామిపేట శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం దగ్గర నుంచి భగీరథ సెంటర్, శర్మా కళాశాల మీదుగా శ్రీ సీతారామస్వామి దేవస్థానం వరకు ఉత్సవం కొనసాగింది. కార్యక్రమంలో దేవాలయ సేవాసమితి అధ్యక్షులు మొగిలి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంతవేలూరు కోటేశ్వరరావు, నెట్టం పురందరదాసు, గోగు శివుడు, విప్పగుంట రామాంజనేయులు తదితరులు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు.


స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

బైక్ దొంగలు అరెస్టు

● 10 మోటార్ వాహనాలు స్వాధీనం

ఒంగోలు(క్రైం),ఏప్రిల్ 15 : మీబైక్‌లను భద్రంగా పార్కు చేసుకోవాలని అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీధరరావు సూచించారు.. సోమవారం స్థానిక రెండో టౌన్ పోలీసు స్టేషన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరువురు బైక్ దొంగలను అరెస్టు చేసి వారినుంచి 10 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరూ పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కుంభా గోపి ప్రస్తుతం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం రావూరు, ఉయ్యాల రవి ప్రస్తుతం ఒంగోలు సీఆర్పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. ఇరువురూ కలిసి తిరుగుతూ ఒంగోలు, నెల్లూరు, బాపట్ల జిల్లాల్లో మోటర్ సైకిళ్ల చోరీలకు పాల్పడుతున్నారు.దీంతో ఒంగోలు టూటౌన్ సీఐ జగదీష్ నేతృత్వంలో ప్రత్యేక బృందం వారిని అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద 10 మోటర్‌సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.5.5లక్షలు ఉంటదని చెప్పారు. ఈ సందర్భంగా ఏఎస్పీ బైక్ దొంగలను పట్టుకున్న టూటౌన్ పోలీసులను ప్రత్యేకంగా అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ కిశోర్‌బాబు సిబ్బంది ఉన్నారు.

మహిళా కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 15 : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై సదస్సు నిర్వహించారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లీషు, ఐక్యూఏసీ విభాగాల ఆధ్వర్యంలో ఈసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి. కళ్యాణి అధ్యక్షత వహించారు. తెలుగు శాఖ అధ్యక్షుడు బూసి వెంకటస్వామి, డాక్టర్ ఎన్ .అంజనీలు విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో యామిని అమ్మాజీ, ఏవీ రాజ్యలక్ష్మి, ఎం. సుధారాణి, వి.ఇందిర, బి.శ్రీనివాసరావు, సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఏపీవోలకు శిక్షణ

జరుగుమల్లి (కొండపి), ఏప్రిల్ 15 : సార్వత్రిక ఎన్నికలకు ఏపీవోలుగా నియమితులైన వారికి జరుగుమల్లి లోని జడ్పీస్కూల్‌లో సోమవారం శిక్షణ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, టీచర్లకు పోలింగ్ విధానంపై శిక్షణ ఇచ్చారు. కొండపి నియోజకవర్గ ఆర్వో ఎ.కుమార్, తహసీల్దార్ కె.ఎస్. చక్రవర్తి పర్యవేక్షించారు.

లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

Prestige ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్, ఒంగోలు నందు పనిచేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవజ్ఞులైనవారికి ప్రాధాన్యత, అర్హత : Inter / Degree ఆకర్షణీయమైన జీతం కలదు.

90100 20010
94921 55356

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

హెల్త్ చెకప్

■ శ్రీ దత్తసాయి హాస్పిటల్, కోర్టు సెంటర్, ఒంగోలు. సెల్: 9160937784, టోటల్ హెల్త్ చెకప్ 50 రకాల టెస్ట్‌లు రూ. 1,200/- మాత్రమే.

AJO-183863

సేల్స్‌మెన్స్, డ్రైవర్స్

■ పల్నాడు ఫర్నీచర్‌మాల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ + డ్రైవర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ సెల్: 90305 90855

AJO-183730

WANTED

■ ఒంగోలు లోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు జూనియర్ లెక్చరర్స్, (Male/Female) కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత సౌకర్యం. సంప్రదించండి. సెల్: 87121 64111

AJO-212

కావలెను

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208

AJV-182864

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్థంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
Asst-Cir-Manager. 9985411484

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

● మాజీ ఎమ్మెల్యే, టీడీపీ గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ● నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన


గోనేపల్లిలో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

కొమరోలు, ఏప్రిల్ 15: టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు గిద్దలూరు నియోజవర్గంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లీనగరం, బ్రాహ్మణపల్లి పంచాయతీలోని గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏటా రూ.20 వేల సాయం అంద జేయనున్నట్లు తెలిపారు. మహిళలకు మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణంను కల్పిస్తున్నారు. వెనుకబడిన మన ప్రాంతానికి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని జగన్మోహన్‌రెడ్డి మరో మారు కోడికత్తి డ్రామాకు తెరపైకి తీశారన్నారు. మరోసారి మోసపోవడానికి ఆంధ్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే, వలంటీర్లను తొలగించకుండా నెలకు రూ.10 వేల జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. తాను స్థానికుడినని స్థానికంగా అందుబాటులో ఉంటానని గిద్దలూరులోనే ఉంటూ ప్రజలకు సేవచేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత వైసీపీ అభ్యర్థిని మార్కాపురం ప్రజలు తిరస్కరిస్తే గిద్దలూరుకు వచ్చారని, వారిని ఇక్కడ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మే13న జరిగే ఎన్నికల్లో స్థానికుడనైన తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు బిజ్జాల తిరుమలరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, కో-ఆర్షన్ మాజీ సభ్యుడు షేక్ నబీ, నాయకులు కాంట్రాక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి చలిచీమల శ్రీనివాస చౌదరి, లక్ష్మీనరసయ్య, గోడి ఓబుల్‌రెడ్డి, ఎ మోహన్‌రెడ్డి, గోపాల క్రిష్ణయ్య, బోయిళ్ల బాలిరెడ్డి, పందర బోయిన గంగయ్య, నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.


ఆకవీడులో ప్రచారం నిర్వహిస్తున్న ముత్తుముల గీత

గిద్దలూరు టౌన్ : టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి విజయం కోసం ఆయన సతీమణి ముత్తుముల పుష్పలీల, సోదరి గీత సోమవారం విస్తృతంగా పర్యటిం చారు. ముత్తుముల పుష్పలీల పట్టణంలోని 5వ వార్డు, సాయంత్రం నగర పంచాయతీ పరిధిలోని చట్రెడ్డిపల్లి, మిట్టమీదిపల్లి గ్రామాల లో ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో నాటి టీడీపీ హయాంలో ముత్తుముల అశోక్‌రెడ్డి గుండ్లమోటు సమీపం నుంచి పైపు లైన్ ద్వారా పట్టణ ప్రజలకు నీరు అందించేందుకు నాడు కృషి చేశారన్నారు. ఆ కృషి ఫలితమే నేడు పట్టణంలో నీటిసమస్య లేకుండా ఉందన్నారు. ఆమె వెంట కౌన్సిలర్లు పాలుగుళ్ల శ్రీదేవి, జయలక్ష్మి, గడ్డం భాస్కర్‌రెడ్డి, లొక్కు రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు షన్నావలి, టీడీపీ నాయకులు పాముల వెంకటరమణయాదవ్, బిల్లా రమేష్, సంపత్ రెడ్డి, రామాంజనేయులు, దుత్తా బాలీశ్వరయ్య, పందీటి రజనీకుమార్, బొంతా లక్ష్మీదేవి, గడ్డం రమ, పాల్గొన్నారు.


పండ్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ముత్తుమల పుష్పలీల

ఆకవీడులో సోదరి గీత ప్రచారం

రాచర్ల మండలం ఆకవీడు గ్రామంలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి విజయం కోసం ఆయన సోదరి గీత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్థానికంగా నివాసం ఉండే వ్యక్తి అశోక్‌రెడ్డి అని ఆమె అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేసున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులరెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. ఆమె వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

అవీ..ఇవీ..

తల్లిదండ్రుల సేవలు వెలకట్టలేనివి


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మార్కాపురం వన్ టౌన్, ఏప్రిల్ 15: ప్రత్యేక అవసరాలు ఉన్న తల్లి దండ్రులు చేసే సేవలు వెలకట్టలేనివని జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభ ద్ర అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశా లలో డివిజన్‌లోని 21 మండలాల పరిధిలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర మాట్లాడుతూ.. దివ్యాంగులకు సేవచేయడం భగవంతునికి సేవ చేయడం కంటే మిన్నా అన్నారు. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల పాత్ర మరువలేనిదన్నారు. వారు అమూల్యమైన సేవలను అభినందిస్తూ, తల్లిదండ్రులను సత్కరించారు. పిల్లలు నిపుణులైన వైద్యులు పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలు సూచిస్తే అలెంకో సంస్థ ద్వారా త్వరలో ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా కో-ఆర్డినేటర్ ఎం.రమేష్, ఎంఈవోలు రాందాస్‌నాయక్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో జోరు.. వైసీపీలో బేజారు


టీడీపీలో చేరిన విద్యా కమిటీ చైర్మన్ ఆంజనేయులు

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 15 : నియోజకవర్గంలో అధికార వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల నుంచే ఆ పార్టీ నుంచి వలసలు అధికమయ్యాయి. దీంతో వైసీపీ శ్రేణులు డీలాపడుతున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో న్యాయం జరుగకపోవడంతో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైతే వలసలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల నుంచి సామాన్య కార్యకర్తల వరకు వైసీపీని వీడుతున్నారు. టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో రోజురోజుకు టీడీపీలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. వందలాది మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరడంతో ఆ పార్టీ కేడర్ ఉత్సాహంగా ఉంది.

అర్ధవీడు మండలం నాగులవరం గ్రామానికి చెందిన వలంటీర్ చల్లా శివ వలంటీర్ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివతో పాటు వల్లెపు ఆంజనేయులు, ఏసమాల రాజశేఖర్ పార్టీలో చేరారు.

విద్యాకమిటీ చైర్మన్ టీడీపీలో చేరిక

అర్థవీడు మండలం మొహిద్దీన్‌పురం గ్రామానికి చెందిన విద్యాకమిటీ చైర్మన్ రావులపొల్లు ఆంజనేయులు, వైసీపీ నాయకులు నరాల రోశిరెడ్డి వైసీపీని వీడి సోమవారం టీడీపీలో చేరారు. టీడీపీలో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరికి టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


ప్రమాదంలో మృతి చెందిన వెంకటేశ్వరరెడ్డి

తర్లుపాడు, ఏప్రిల్ 15: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని గొల్లపల్లి వద్ద చోటుచేసుకొంది. బైకు అదుపుతప్పి బోల్తా పడ దంతో ఈ ఘటన చోట చేసుకొంది. మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి(47) నాగెళ్ల ముడుపు పంచాయతీలోని ఫత్తేపురంలో జరిగిన పోలేరమ్మ తిరునాళ్లకు వచ్చి తిరిగి మిట్టమీదపల్లెకు వెళ్తుండగా గొల్లపల్లి మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి కిందపడింది. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వరరెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అగ్ని ప్రమాద నివారణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కంభం, ఏప్రిల్ 15 : అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కంభం అగ్నిమాపక అధికారి డి.పిచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కంభం ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ముఖ్యమైన కూడళ్లలో కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ గృహాలు నిర్మించుకొనే వారు, ఇళ్లలో వంట చేసే గదుల్లో మహిళలు ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అగ్నిప్రమాద సమయంలో ఆందోళన చెందకుండా తడిబట్టలను సిలిండర్‌పై గాని, ఇతర వస్తువులపై కప్పితే మంటలు ఆరిపోతాయన్నారు.

డీలర్లకు వ్యవసాయాధికారుల శిక్షణ


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

మార్కాపురం రూరల్, ఏప్రిల్ 15: పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మార్కాపురం సబ్‌డివిజన్‌లోని ఎరువులు, విత్తనాల షాపుల డీలర్లకు శిక్షణ కార్యక్రమం సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాల, పురుగుమందుల డీలర్లు కచ్చితంగా లైసెన్స్ ఉండాలన్నారు. గుర్తింపు పొందిన విత్తన తయారీ సంస్థల నుంచి మాత్రమే డీలర్లు విత్తనాలను తెప్పించి, రైతులకు విక్రయించాలని తెలియజేశారు. రైతులకు అమ్మిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసిగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏడీఏ రమాదేవి, టెక్నికల్ ఏఓలు శ్రీనివాసనాయక్, రమేష్, మార్కాపురం, తర్లుపాడు ఏఓలు దేవిరెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సబ్ డివిజన్ ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన ఎంపీపీ

కంభం, ఏప్రిల్ 15 : ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన అర్ధవీడు ఎంపీపీ సేదూరి వెంకటరావు తిరిగి సొంత గూటికి చేరారు. కంభంలో జరిగిన సమావేశంలో ఒంగోలు వైసీపీ పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా వేసుకున్నారు. కార్యక్రమంలో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం

ఎరిక్షన్‌బాబు తనయ చల్సియ


ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ చల్సియా, అజిత్

పెద్ద దోర్నాల, ఏప్రిల్ 15: టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు అఖండ విజయాన్ని అందించాలని ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ చల్సియా, కుమారుడు అజిత్‌లు కోరారు. సోమవారం దో ర్నాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మండలశాఖ ఆధ్వర్యం లో పాత పోస్టాఫీసు వెంకటసుబ్బయ్య నగర్-1,-2, ఇందిరానగర్‌లలో పర్యటిం చారు. ఆత్మీయంగా పలుకరిస్తూ విజయకేతనం చూపుతూ ముందుకు సాగారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు రక్షణ చట్టం అమలుతో పాటు కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఇంటింటికీ నీటి కొళాయి ఏర్పాటుతో పాటు రద్దు చేసిన సంక్షేమ పథకాలు పున రుద్ధరిస్తూ రాష్ట్రాభివృద్ధి నిరంతం రం కొనసాగుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుపూర్తి, మార్కా పురం జిల్లాగా ప్రకటించడం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామ లం అవుతుందన్నారు. తమ తండ్రి నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తా రని ఆశీర్వదించి సైకిలు గుర్తుపై ఓటేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, రావిక్రింది సుబ్బరత్నం, కే సుబ్బారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు మురళి, గుర్రాల ప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీలోకి ఊపందుకున్న చేరికలు


టీడీపీలోకి కార్యకర్తలను ఆహ్వానిస్తున్న కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, ఏప్రిల్ 15: మార్కాపురంలో వైసీపీని వీడి టీడీపీలో చేరే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. పట్టణంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో సోమవారం సుమారు 65 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పట్టణంలోని 31వ వార్డులో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు చెందిన వైసీపీ వారు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ అక్బర్ బాష, పటాన్ నాసర్‌వలి, పఠాన్ చిన్న నాసర్ వలి, షేక్ రసూల్, దస్తగిరి బాష, తదితరులున్నారు. 35వ వార్డులోని జవహర్‌నగర్ కాలనీలో బత్తుల పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, గొంగటి కొండయ్య, బూదాల రామయ్య తదితరులు 15 కుటుంబాల వారు టీడీపీలో చేరాయి.

జగన్‌ను సాగనంపేందుకు సిద్ధం కావాలి

మార్కాపురం : రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన సీఎం జగన్‌ను ఇంటికి పంపడానికి జనం సిద్ధం కావాలని టీడీపీ నాయకురాలు కందుల వసంత అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో సోమవారం మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల వసంత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం పింఛన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలీ, కొప్పుల శ్రీనివాసులు, జనసేన నాయకులు సయ్యద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కందుల వసంతలక్ష్మి

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

మార్కాపురం రూరల్ : మండలంలోని జమ్మనపల్లి, కే.కొత్తపల్లి, బిరుదులనరవ, చింత గుంట, ఎల్‌బీఎస్ నగర్, బడేఖాన్‌పేట, అయ్యవారిపల్లి గ్రామాలలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల నుంచి వైసీపీ నాయకులు ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రైతులను నట్టేట ముంచారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం తన జీవిత ఆశయమని వచ్చే ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు, ఏప్రిల్ 15: వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏదీ లేదని టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం ఎర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో పుల్లలచెరువు మండలం నరజాముల తాండలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 30, నాయుడుపాలెం ఎస్సీ పాలెం నుంచి 10 కుటుంబాలకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నా, ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. గిరిజనులకు వైసీపీ పాలనలో ఒరిగిందేమిలేదని అన్నారు వచ్చే ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగా నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంగయ్య, శ్యామ్, సేవ్యానాయక్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రునాయక్, నాయకులు పాల్గొన్నారు.

19న నామినేషన్

ఎర్రగొండపాలెం : ఈ నెల 19న ఎర్రగొండపాలెం నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. 19న ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారని మండలాల్లోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నెరవీంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, చిట్యాల వెంగళరెడ్డి, కాకర్ల కోటయ్య, వేగినాటి శ్రీనివాస్, శనగ నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు, మన్నె రవీంద్ర

పొదిలిలో 'ఇంటింటికి కందుల' కార్యక్రమం


పొదిలి ఆరో వార్డులో పర్యటిస్తున్న విఘ్నేష్‌రెడ్డి

పొదిలి, ఏప్రిల్ 15 : మార్కాపురం నియోజక వర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కందుల తనయుడు విఘ్నేష్‌రెడ్డి సోమవారం ఇంటింటికి కందుల కార్యక్రమం నిర్వహిం చారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా కందుల నారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణంలో పర్యటిస్తూ టీడీపీ అధికారంలోకి వస్తే ఆరు బృహత్తరమైన పథకాలతోపాటు, పోలవరం, వెలుగొండ ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానని ఇప్పటికే చంద్రబాబునాయుడు ప్రకటించారని చెప్పారు. మార్కాపురం, పొదిలి పట్టణాలను నారాయణరెడ్డి హయాంలోనే అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రోహిత్ రెడ్డి ఇంటింటి ప్రచారం

తర్లుపాడు : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అంతమొందించాలని టీడీపీ యువ నాయకులు కందుల రోహిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని సీతానాగులవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రోహిత్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి సోదరి యేరవ లక్ష్మీలు మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలను ప్రజలకు వివరించారు. సీఎం జగన్ గతంలో కోడికత్తి డ్రామా ఆడి ప్రస్తుతం గులకరాయి డ్రామా ఆడుతున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డిల గెలుపునకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, మాజీ ఎంపీపీ పి.యేసుదాసు, మాజీ ఎంపీటీసీ పి.గోపినాథ్ చౌదరి, టీడీపీ నాయకులు రోశప్ప నాయుడు, గుర్రపుసాల నరసింహులు, చిరంజీవి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓటింగ్

కలెక్టర్, ఎన్నికల అధికారి దినేష్‌కుమార్


తాటిచర్లలో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్‌సునీల్

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 15 : ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించుకొనేలా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్.దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్‌సునీల్ పేర్కొన్నారు. పట్టణంలోని సెయింట్‌పాల్స్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి వచ్చిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తున్నట్లు, ఈ భద్రత కోసం కేంద్ర బలగాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్‌రూం లోపల, వెలుపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించామన్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఆవరణలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. వేసవికాలం దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. దివ్యాంగుల రాక పోకలకు ఇబ్బంది లేకుండా ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు, వారి ఏజెంట్లకు ఇబ్బందులు లేకుండా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ ఎలా వేయాలో అభ్యర్థులకు, ఏజెంట్లకు సిబ్బంది అవగాహన కల్పిస్తారన్నారు. ఆయన వెంట ఆర్‌వో నాగజ్యోతి, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

బేస్తవారపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పరిశీలించారు. ఎన్నికల వేళ పోలింగ్‌కు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం బాలికల హైస్కూల్‌లో విద్యార్థులకు జరుగుతున్న పరీక్షలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

కొమరోలు : సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోంగకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తాటిచర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సును జిల్లా ఎస్పీ గరుడసుమిత్‌సునిల్‌తో కలిసి నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గిద్దలూరు ఆర్‌వో నాగజ్యోతి, తహసీల్దార్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

గిద్దలూరుటౌన్ : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అన్నారు. సోమవారం ఆయన గిద్దలూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డీఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు అర్బన్, రూరల్ సీఐలు సోమయ్య, ప్రసాద్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత ఎన్నికల్లో నమోదైన కేసుల వివరాలు, వారి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకొని ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు.

ప్రకాశం-నంద్యాల జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద నిరంతరం తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సమిత్‌సునీల్ అన్నారు. ఆయన సోమవారం చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. అక్రమంగా మద్యం, నగదు, రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి


మార్కాపురంలో సమీక్ష నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం : ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికలలో విధులు నిర్వహించనున్న ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతివ్యక్తి తాను ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు శిక్షణకు హాజరైన అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో సాయికుమార్, తహసీల్దార్ రవికుమార్, స్వీప్ నోడల్ ఆఫీసర్ షేక్ సుబానీ, మున్సిపల్ కమిషనర్ కిరణ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన

రాజకీయ పార్టీల తరఫున ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలని సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థితో ఐదుగురిని మాత్రమే అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారాలలోనే తమ దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ, వైసీపీ, జనసేన, సీపీఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


కోటపాటిని సన్మానిస్తున్న ఉగ్ర

కష్టపడే వారికి టీడీపీలో గుర్తింపు

పామూరు ఏప్రిల్ 15: టీడీపీ పట్ల విధేయత, అంకిత భావం కలిగిన ప్రతిఒక్కరికి పార్టీ గుర్తిస్తుందని కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. టీడీపీ బలోపేతంలో కోటపాటి సేవలు మరవలేమని చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధనరావుకు స్థానిక పువ్వాడి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉగ్ర మాట్లాడుతూ రాజకీయాల్లోనే కాకుండా విద్యాపరంగా కోటపాటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందారన్నారు. అనంతరం సన్మాన గ్రహీత కోటపాటి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన లోకేష్, ఉగ్రలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. రాష్ట్ర భవిషత్తు కోసం మాగుంట, ఉగ్రల విజయం కోసం శ్రమిస్తానన్నారు. అనంతరం కోటపాటిని గజమాలతో ఉగ్ర ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జి.దశరథరామయ్య, మాజీ జడ్పీటీసీలు ఎం.హుసేన్‌రావు, బొల్లా మహాలక్ష్మమ్మ, ఎంపీటీసీలు బొల్లా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్, సర్పంచ్ పువ్వాడి జయమ్మ, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య, జనసేన జిల్లా కార్యదర్శి వై.రహీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సదస్సును జయప్రదం చేయాలి

దొనకొండ, ఏప్రిల్ 15: దర్శి పట్టణంలో మంగళవారం జరిగే జయహో బీసీ సదస్సును విజయవంతం చేయాలని టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీలకు అన్నివిధాల చేయూతనిచ్చి వారి అభివృద్ధికి బాధ్యతగా కృషిచేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు. సదస్సుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ గొట్టిపాటి తదితరులు హాజరవుతారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి బీసీ సోదరులు, టీడీపీ అభిమానులు, సానుభూతిపరులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

ముండ్లమూరు, ఏప్రిల్ 15: ముండ్లమూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గోపనబోయిన శివపార్వతి సోమవారం తన ఉద్యోగానికి రాజీనామా చేస్తూ లేఖను ఎంపీడీవో శంకరరావుకు అందజేశారు. తన భర్త పిలిప్‌రాజు టీడీపీలో చేరినందున రాజీనామా చేసినట్టు తెలిపారు. ఇదే బాటలో రెండు రోజుల్లో పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

9మంది వలంటీర్లు రాజీనామా

కనిగిరి, ఏప్రిల్ 15: మండలంలోని వివిధ గ్రామాల్లోని సచివాలయాల్లో సేవలందిస్తున్న వలంటీర్లు 9 మంది సోమవారం రాజీనామాలు చేశారు. ఈమేరకు స్థానిక ఎంపీడీవోకు రాజీనామా పత్రాలు అందజేశారు. మండలంలోని వంగపాడు గ్రామ సచివాలయ పరిధిలో ఇద్దరు, గోసులవీడు ఆరుగురు, నేలటూరి గొల్లపల్లిలోని సచివాలయంలో ఒకరు రాజీనామా చేశారు.

దర్శికి చేరిన ఈవీఎంలు

దర్శి, ఏప్రిల్ 15: దర్శి నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలు సోమవారం చేరాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, దర్శి తహసీల్దార్ సుజాత సమక్షంలో స్థానిక మోడల్ స్కూల్ స్ట్రాంగ్ రూంలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, టీడీపీ నాయకుడు వీరపనేని రంగ, జనసేన నాయకుడు పుప్పాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఓడిస్తేనే రాష్ట్రాభివృద్ధి

పీసీపల్లి, ఏప్రిల్ 15: వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని వడ్డెపాలెం, నేలపాటిపల్లి, పీసీపల్లి, పెదయిర్లపాడు గ్రామాల్లో సోమవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఆయా గ్రామాల్లో వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్యక్రమంలో విజయ్, పువ్వాడి నాగరాజు, వీరపనేని పెద్దన్న, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కొండపనాయుడు, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు రమేష్, బలరాంరెడ్డి, కూడాలి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జామాయిల్ తోట దగ్ధం

కురిచేడు, ఏప్రిల్ 15: మండలంలోని ముప్పగంగవరం గ్రామంలో కేబీఆర్ ఆగ్రోఫామ్స్‌లో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 170 ఎకరాలలో ఉన్న జామాయిల్, మామిడి తోటలు అగ్నికి ఆహుతి అయ్యాయి. దర్శి, వినుకొండ, యర్రగొండపాలెంకు చెందిన మూడు అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను అదుపు చేశాయి.

ఉదయం ప్రారంభమైన మంట లు రాత్రి 9 గంటల సమయానికి అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో రూ. 17 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు దర్శి అగ్నిమాపక కేంద్రం స్టేషన్ ఫైర్ ఆ ఫీసర్ జాలయ్య తెలిపారు. అగ్నిప్రమాదం ఎలా సంభవించిందో అనే విషయ మై దర్యాప్తు చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సిగిరెట్ వెలిగించి పడవేయ డంతో ఎండిన గడ్డికి అంటుకుని జామాయిల్, మామిడి చెట్లు కాలిపోయి ఉంటాయని భావిస్తున్నారు.

వైసీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో వాగ్వాదం

తాళ్లూరు, ఏప్రిల్ 15: తాళ్లూరులో సోమవారం జరిగిన వైసీపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో స్వల్ప వాగ్వాదం చోటుకుంది. అందిన సమాచారం మేరకు .. పార్టీ కార్యాలయాన్ని మండల కన్వీనర్ తూము వెంకటసుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేస్తుండగా, బొద్దికూరపాడు గ్రామ వైసీపీ నేత పులి బ్రహ్మరెడ్డి ఆయన ను వెనుకకు లాగటంతో ఈ వివాదం జరిగినట్లు తెలిసింది. దీంతో కొంతసేపు వారిరువురు మధ్య వాగ్వాదం జరగగా, పార్టీ పెద్దల జోక్యంతో సద్దుమణిగింది.

టీడీపీ హయాంలోనే బీసీలకు గుర్తింపు

- సీనియర్ నేత బీద రవిచంద్ర యాదవ్
- వైసీపీ పాలనలో పాతాళానికి తొక్కారు
- స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్‌నుకుదించారని ధ్వజం
- చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు

సింగరాయకొండ, ఏప్రిల్ 15 : బీసీలకు రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చి అన్ని విధాలా అండగా నిలిచింది టీడీపీనేనని ఆపార్టీ సీనియర్ నేత బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. మండలంలోని పాకల తీరంలో సోమవారం రాత్రి నిర్వహించిన టీడీపీ నియోజకవర్గస్థాయి బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ స్థాపించక ముందు బలహీనవర్గాల పరిస్థితి దారుణంగా ఉండేదని చెప్పారు. 1983లో ఎన్టీఆర్ టీడీపీని పెట్టిన తర్వాతనే బీసీలు పెద్దసంఖ్యలో చట్టసభలకు ఎన్నికయ్యారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు కోకొల్లలుగా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీ హయాంలో బీసీలకు ఇచ్చిన 30 పథకాలను రద్దుచేసిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు ప్రత్యేకంగా ఏఒక్క పథకం కూడా జగన్‌రెడ్డి ఇవ్వలేదని తెలిపారు. స్థానిక సంస్థల్లో టీడీపీ 34 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తే వైసీపీ ప్రభుత్వంలో 24 శాతానికి కుదించిందన్నారు. దీంతో బీసీలు స్థానిక సంస్థల్లో 18,600 పదవులు కోల్పోయారని రవిచంద్ర వివరించారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఆబాధ్యత అత్యధికంగా బీసీలపైనే ఉందన్నారు. కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే స్వామి, ఎమ్మెల్సీ రామారావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, రాష్ట్ర కార్యదనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యతోపాటు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి

- కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర
- టీడీపీలో చేరిన ముస్లింలు, దళితులు

కనిగిరి, ఏప్రిల్ 15: వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ముస్లింలు, దళితులు వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి అత్యధిక మెజార్టే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. చంద్రబాబు రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. కనిగిరి ప్రాంతంలో ప్రజలకు తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే టీడీపీని గెలిపించుకోవటం ఎంత అవసరమో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

టీడీపీలో చేరిన వారిలో హనుమంతునిపాడు మండలం దాసళ్లపల్లి గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు, సీఎస్‌పురం మండలానికి చెందిన 14 ముస్లిం కుటుంబాలు ఉన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ మాబుసుభాని, ఎస్ఆర్ జిలాని, షేక్ మహ్మద్, సమద్, ఇస్మాయిల్, ఎస్ఆర్ షాహిద్, షేక్ నజీర్, నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

వెలిగండ్ల, ఏప్రిల్ 15: వెలిగండ్ల మండలంలో టీడీపీలోకి చేరికల పర్వం కొనసాగూతూనే ఉంది. సోమవారం వెలిగండ్లలో 50 కుటుంబాలు వైసీపీ ఉప సర్పంచ్ కారంపూడి ప్రసన్న శ్రీను ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు ఉగ్ర వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాలు, నిరుద్యోగులు, రైతులు, యువతకు ఉపాధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అందరి నెత్తిన చేయిపెట్టి మోసం చేశారని విమర్శించారు వైసీపీ నాయకులు డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారని, ప్రజలు నమ్మి మరోసారి మోస పోవద్దని ఉగ్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, శ్యామల కాశిరెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వర్లు, సర్పంచ్ బొబ్బా రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్ ఉగ్ర సమక్షంలో చేరిన సీఎస్‌పురం మండల ముస్లింలు

దుర్మార్గపు పాలనను దించేయండి..!

కనిగిరి, ఏప్రిల్ 15: కనిగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో డాక్టర ఉగ్ర ఆదేశాలతో ఆయా మండల నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఆయన తనయుడు జయసింహారెడ్డి హెచ్ఎంపాడు మండలంలోని హాజీపురం గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలనకు ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పి దించేలయాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు రూపొందించిన పథకాలపై జయసింహారెడ్డి ప్రజలకు వివరించారు.


డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన హెచ్ఎంపాడు మండలం దాసళ్ళపల్లి గ్రామస్థులు

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి(ఎస్‌టీఆర్), గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మురహరి నరసయ్య, చావలి చినవెంకటేశ్వర్లుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో ఫిరోజ్ విస్తృత ప్రచారం..

కనిగిరి మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డులో తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డాక్టర్ ఉగ్రను గెలిపిస్తే కనిగిరి ప్రాంతంలో చేయబోయే అభివృద్ధి ప్రణాళికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, రోషన్ సంధాని, ఐవీ నారాయణ, పీర్ల మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.


తాళ్లూరు మండలంలో ప్రచారం చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ఓటమి భయంతోనే దాడులు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు వైసీపీ కుట్రలు
- కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి
- దర్శిలో ఇంటింటి ప్రచారం

దర్శి, ఏప్రిల్ 15: ఓటమి భయంతోనే వైసీపీ కుట్రలకు, దాడులకు పాల్పడుతున్నదని కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో కలిసి ఆమె పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 12, 13 వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్గించి గందరగోళం సృష్టించేందుకు వైసీపీ కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై రాళ్లదాడులు చేయటం అందులో భాగమేనన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపి టీడీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో ఓ వృద్ధురాలితో మాట్లాడారు. అవ్వా బాగున్నావా... పింఛన్ వస్తుందా అని అడగగా లేదమ్మా కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని పింఛన్ తొలగించారని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంటు బిల్లు ఎందుకు ఎక్కువ వచ్చిందని అడుగగా, గతంలో కంటే తక్కువగా వాడుతున్నా విద్యుత్ బిల్లులు పెంచి జగన్ తమ పొట్ట కొట్టారని వృద్ధురాలు పేర్కొంది. త్వరలో కూటమి ప్రభుత్వం వస్తుంది.. నీకు పింఛన్ ఇప్పించే బాధ్యత నాదంటూ వృద్ధురాలికి గొట్టిపాటి లక్ష్మి భరోసా ఇచ్చింది. టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు రూ.4వేల చొప్పున పింఛన్ పంపిణీ చేస్తామని చెప్పటంతో ఆ వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది, కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చిన్న, టీడీపీ దర్శి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, కౌన్సిలర్ నక్కా చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

దర్శి, ఏప్రిల్ 15: టీడీపీలోకి చేరికల పరంపర కొనసాగుతున్నది. అందులో భాగంగా సోమవారం దేవవరం సర్పంచ్ జి.బాలగురవయ్య ఎంపీటీసీ మాదాసు రామాంజనేయులు, మరో ఇరవై కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే, జిల్లా ఆర్యవైశ్యసంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు సుబ్బారావు, మండల ఆర్యవైశ్యసంఘం నాయకుడు అచ్యుత ప్రకాశ్, మరికొంతమంది నాయకులు టీడీపీలో చేరారు. మండలంలోని తూర్పుచవటపాలెంకు చెందిన 8 కుటుంబాలు పార్టీలో చేరాకు. టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, లలితసాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మాగుంట రాఘవరెడ్డి వారికి పార్టీ కండువాలు మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వాసు, మున్సిపల్ కౌన్సిలర్ వీసీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


గుంటిగంగలో పూజలు చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి


టీడీపీలో చేరిన ఆర్యవైశ్యసంఘ నేతలు

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

తాళ్లూరు, ఏప్రిల్ 15 : పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానని కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని తూర్పుగంగవరం, సోమవరప్పాడు, రామభద్రాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనలో పాడి పరిశ్రమ విచ్ఛిన్నం అయిందన్నారు ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తిపడి పాల పరిశ్రమను అమూల్‌కు ధారాదత్తం చేసిందని విమర్శించారు. ఈ మండలంలో ఆవుపాల డెయిరీలు ఏర్పాటు చేసుకుని ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. వైసీపీ పాలనలో గిట్టుబాటు ధరలేక పడుతున్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎంగా చంద్రబాబు పాడి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపడతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, తూర్పుగంగవరం గ్రామ అధ్యక్షుడు కనిశెట్టి రామలక్ష్మయ్య, మేడగం వెంకటేశ్వరరెడ్డి, షేక్ కాలేషావలి, తదితరులు పాల్గొన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన గుంటిగంగలోని గంగమ్మ తల్లికి గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేకపూజలు చేశారు.

ఎన్నికల ప్రచారం సందర్భంగా తూర్పుగంగవరం, సోమవరప్పాడు గ్రామాల్లో టీడీపీ గ్రామ అధ్యక్షుడు కనిశెట్టి రామలక్ష్మయ్య సారథ్యంలో సర్పంచ్ చాట్ల నాగమణి, వైసీపీ సీనియర్ నేత డానియేల్, మాజీ సర్పంచ్ గుజ్జుల మల్లేశ్వరి, గుజ్జుల సుబ్బారెడ్డి, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ సానె ఆంజయులు, తోట కృష్ణ, తూములూరి రవి తదితరుల ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైసీపీని వీడి గొట్టిపాటి లక్ష్మి, పాపారావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

'ముండ్లమూరు'లో వైసీపీకి భారీ షాక్

- మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డితో పాటు పలువురు టీడీపీలో చేరిక

ముండ్లమూరు, ఏప్రిల్ 15 : వైసీపీ మండల కన్వీనర్, ఎమ్మెల్యే మద్దిశెట్టి వర్గానికి చెందిన బిజ్జం సుబ్బారెడ్డి సోమవారం టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాగుంట రాఘవరెడ్డి, లలిత సాగర్ సమక్షంలో పార్టీలో చేరారు. సుబ్బారెడ్డితోపాటు గోపనబోయిన పిలిప్ రాజు, లక్కిరెడ్డి గంగిరెడ్డి, లక్కిరెడ్డి వెంకటరెడ్డి, వారి అనుచరులు టీడీపీలో చేరారు. కెల్లంపల్లి పంచాయతీ శ్రీనివాసనగర్‌కు చెందిన వైసీపీ యువ నాయకుడు తాళ్ళ ఇంద్రసేనారెడ్డి, మరో పది కుటుంబాలు టీడీపీలో చేరారు. పెదఉల్లగల్లులో కర్నాటి విజయసాయిరెడ్డితో పాటు లక్ష్మీనగర్‌కు చెందిన 15 కుటుంబాలు, భీమవరంకు చెందిన 15 వైసీపీ కుటుంబాలు, రమణారెడ్డిపాలెంకు చెందిన గోపనబోయిన ఆంటోని, అంకాలు, రాయపూడి వెంకయ్యలతోపాటు, నూజెండ్లపల్లికి చెందిన వైసీపీ నాయకుడు పుల్లంశెట్టి నరేష్, వారి వర్గీయులు టీడీపీలో చేరారు. ముండ్లమూరుకు చెందిన గోపనబోయిన పిలిప్‌రాజు తండ్రి వైసీపీ సీనియర్ నేత ఆదినారాయణ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, మేదరమెట్ల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వైసీపీ మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి

రైలు పట్టామీద పడి వ్యక్తి మృతి


మృతి చెందిన అనీష్

కురిచేడు, ఏప్రిల్ 15: పాత రైలు పట్టాలను లారీకి ఎత్తుతుండగా ప్రమాదవశాత్తు ఓకటి కూలీమీద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈసంఘటన సోమవారం ఉదయం కురిచేడు మండలం దేకనకొండ పంచాయతీ మర్లపాలెం గ్రామం వద్ద చోటుచేసుకుంది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణం కురిచేడు మండలం మీదుగా జరుగుతున్నది. నూతన రైల్వే నిర్మాణం జరుగుతుండగా, కొన్ని రైలు పట్టాలు మిగులుగా ఉన్నాయి. దీంతో వాటిని మరోచోటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

ఎక్సకవేటర్‌తో లారీలోకి కూలీల సహాయంతో చేర్చేసమయంలో ఓ పట్టా జారీ కూలీమీద పడింది. ఈప్రమాదంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ అనీష్(49) అక్కడికక్కడే మృతి చెందాడు. కురిచేడు ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు. మృతదేహానికి దర్శి సీహెచ్‌సీ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు.

వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్

పామూరు, ఏప్రిల్ 15: వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనవద్దని ఎన్నికల కమిషన్ హెచ్చరికలు జారీ చేస్తున్నా బేఖాతర్ చేస్తున్నారు. మండలంలోని నుచ్చుపొద గ్రామంలో సోమవారం వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కె.శ్రీనివాసులు ప్రచారంలో పాల్గొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ప్రచారంలో నాయకులతో తిరుగుతున్న ఫొటోలను కొందరు సివిజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. అయితే, అధికారులు ప్రచారం చేసుకొనేందుకు వైసీపీ నాయకులు అనుమతులు తీసుకొన్నారని సమాధానం వచ్చిందని అప్‌లోడ్ చేసిన వ్యక్తులు తెలిపారు.


ప్రచారంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు

టీడీపీనే బీసీలకు వెన్నుదన్ను

పీసీపల్లి, ఏప్రిల్ 15: బీసీలకు అండగా వెన్నుదన్నుగా నిలిచింది టీడీపీ అని ఆపార్టీ బీసీ సెల్ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య అన్నారు. మండలంలోని మురుగుమ్మి గ్రామంలో సోమవారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలపై దాడులు పెరిగాయన్నారు. ఎంతోమందిపై అక్రమకేసులు బనాయించారని చెప్పారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మాధవ, రత్తమ్మ, వీరనారాయణ, బాబు, శ్రీనివాస్, కిష్టారెడ్డి, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు, ఏప్రిల్ 15: అక్రమంగా మద్యాన్ని త రలిస్తున్న వ్యక్తిని అదు పులో తీసుకొని 30 మ ద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ ఎం.సైదుబాబు తెలిపారు. మండలం లోని బొట్లగూడూరు పంచాయతి మాలకొండా పురం చెక్‌పోస్టు వద్ద ఓ వ్యక్తి దగ్గర అక్రమంగా మద్యం బాటిళ్లు ఉన్నా యనే సమాచారంతో ఎస్ఐ దాడి చేశారు. అతని వద్ద 30 బాటిళ్లు దొరకడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు

పామూరు, ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల్లో అవినీతి, అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చి ఫ్యాన్ రెక్కలను విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు అన్నారు. కార్యదర్శిగా నియమితులైన ఆయనను బొట్లగూడూరులోని నివాసంలో సోమవారం టీడీపీ నాయకులు సన్మానించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వపై అన్నివర్గాల ప్రజలలో వ్యతిరేకత ఉందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, మాజీ జడ్పీటీసీ ఎం.హుసేన్‌రావు గ్రామ పార్టీ అధ్యక్షుడు కోట చినవెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోటపాటిని సన్మానించిన దారపనేని

పామూరు, ఏప్రిల్ 15 : టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కోటపాటి జనార్ధనరావును ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎం.గంగరాజుయాదవ్, యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పోకా నాయుడుబాబు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోటపాటి జనార్ధనరావు

టీడీపీ నేతల హర్షం.. పీసీపల్లి, ఏప్రిల్ 15: ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్ధనరావు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, బాలసుబ్బయ్య, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పెద్దన్న, గుదే నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

భూమి పూజలో పాల్గొన్న జనార్దనరావు.. పామూరు, ఏప్రిల్ 15 : మండలంలోని పుట్టనాయుడుపల్లిలో సోమవారం శ్రీకోదండరామస్వామి దేవస్థానం భూమి పూజ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, రాయవరపు మాల్యాద్రిచౌదరి, ఇర్రి కోటిరెడ్డి, యారవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం
ప్రతిరోజు క్లాసిఫైడ్స్

హెల్త్ చెకప్

■ శ్రీ దత్తసాయి హాస్పిటల్, కోర్టు సెంటర్, ఒంగోలు. సెల్: 9160937784, టోటల్ హెల్త్ చెకప్ 50 రకాల టెస్టులు రూ.1,200/- మాత్రమే.
AJO-183863

సేల్స్‌మెన్స్, డ్రైవర్స్

■ పల్నాడు ఫర్నీచర్‌మాల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ + డ్రైవర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః సెల్: 90305 90855
AJO-183730

WANTED

■ ఒంగోలు లోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు జూనియర్ లెక్చరర్స్, (Male/Female) కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత సౌకర్యం. సంప్రదించండి. సెల్: 87121 64111
AJO-212

కావలెను

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్రః 7075656208
AJV-182864

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్రః
ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్రః
Asst-Cir-Manager. 9985411484



వేగేశన నరేంద్రవర్మ, కృష్ణప్రసాద్‌లను చుట్టుముట్టి తోసేస్తున్న వైసీపీ అల్లరిమూకలు (ఫైల్)



రుద్రవరం వద్ద తుప్పు పట్టిన బేస్‌మెంట్ లెవల్, రూఫ్ లెవల్, శిథిలావస్థలో శ్లాబ్ లెవల్ గృహాలు

సొంతిల్లు కలేనా?

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహాలు శిథిలావస్థకు చేరాయి. కూలీ నాలీ చేసుకుని సొంత ఇంటి కోసం దాచిన నగదును గృహాల కోసం ఒక్కో లబ్ధిదారుడు లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. జగన్ ప్రభుత్వం టిడ్కో గృహాలను అభివృద్ధి పర్చకపోగా లబ్ధిదారులను నట్టేట ముంచారు. ఎన్నికల ప్రచారంలో టిడ్కో గృహాలను నిర్మించి ఒక్క రూపాయి లోను కూడా కట్టకుండా అందిస్తామని జగన్‌రెడ్డి హామీనిచ్చి గద్దెనెక్కిన ఐదేళ్లలో మాట మార్చి లబ్ధిదారులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- శిథిలావస్థకు చేరుకుంటున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలు
- ఐదేళ్లలో ఒక్క అడుగు ముందుకు వెయ్యని టిడ్కో గృహాలు
- జగన్ కక్షకట్టి టిడ్కో గృహాలను శిథిలావస్థకు చేర్చారు
- ఓటుతోనే బుద్ధి చెబుతామంటున్న లబ్ధిదారులు

రేపల్లె, ఏప్రిల్ 15: సొంతిల్లు ప్రతి ఒక్కరి కల. ఆ కలను నిజం చేయటానికి గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో పురపాలక సంఘాల్లో భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. అధికారులు దరఖాస్తులు స్వీకరించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎట్టికేలకు సొంత ఇల్లు పొందుతున్నామన్న ఆశతో లబ్ధిదారుల తమ వాటా నగదు చెల్లించారు. లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించటంతో పేదలు సంబరపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గృహనిర్మాణ పనులను పూర్తిగా ఆపేశారు. పురపాలక సంఘ ఎన్నికలకు 3 నెలల ముందు లబ్ధిదారులకు గృహాన్ని కేటాయించిన నియామక పత్రాన్ని హడావుడిగా అందించారు. రెండు నెలలుగా లబ్ధిదారులను కొత్తగా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్‌చేయాలని నెలనెలా ఆ బ్యాంక్‌లలో మీకు కేటాయించిన నగదును వాయిదాల పద్ధతిలో కట్టుకోవాలని పట్టణంలోని ఆర్‌పీ లు మున్సిపల్ అధికారులు ఆదేశిస్తున్నారు. లేకపోతే మీ గృహాన్ని కాన్సిల్ చేస్తామంటూ భయపెట్టారు.

1373 గృహాలు మంజూరు..

రేపల్లె మండలం అరవపల్లి పంచాయతీ శివారు గుంటూరువారి ఎస్సీ కాలనీ సమీపంలో పట్టణానికి చెందిన 2వ వార్డులో 11 ఎకరాల్లో భవన సముదాయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద గత ప్రభుత్వం గృహనిర్మాణాలకు స్థలాన్ని కేటాయించింది. నగర పంచాయతీలో 1373 పక్కా గృహాలు నిర్మాణానికి అనుమతిని అందజేసింది. అధికారులు ఇళ్ళులేని నిరుపేదలను గుర్తించి వారందరితో లబ్ధిదారుల వాటా నగదును విడతలవారీగా చెల్లించుకున్నారు. పేదలకు అందజేసే ఇళ్ళను స్థల విస్తీర్ణం ఆధారంగా 3 రకాలుగా విభజించారు. 300, 365 చదరపు అడుగుల విస్తీర్ణంలో పడకగది ఇల్లు, 430 చ.అ విస్తీర్ణంలో రెండు పడకల గదుల ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. 300 చ.అ విస్తీర్ణం ఇంటిదారులు ఒకేసారి తమ వాటాగా రూ.5వేలు చెల్లించాలి. 365చ.అ విస్తీర్ణం గృహానికి 4 విడతల్లో రూ.50 వేలు, 430 చ.అ విస్తీర్ణం ఇంటికి 4 విడతల్లో రూలక్ష చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే లబ్ధిదారులు రెండు కిస్తీలు చెక్కుల రూపంలో అప్పులు చేసి జమ చేశారు. ప్రస్తుతం పీఎంఏవై గృహాల నిర్మాణం మధ్యలోనే ఆగిపోవటంతో నూతన ప్రభుత్వం తమకు ఇళ్ళు ఎప్పుడు ఇస్తుందోనని కొందరు.. అసలు ఇస్తుందో లేదోనని మరికొందరు మదన పడుతున్నారు.

శిథిలావస్థకు చేరిన భవనాలు...

గత ప్రభుత్వ హయాంలో పేదవానికి పక్కా గృహం నిర్మించాలనే ఉద్దేశంతో డబుల్ బెడ్‌రూం అపార్ట్‌మెంట్‌ల పనులు నిలిచిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అయినా టిడ్కో గృహాలను పట్టించుకోకపోవటంతో భవనాలు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గృహ సముదాయం అంతా నీటిలోనే ఉన్నాయి. బేస్ లెవల్‌లో ఉన్న అపార్ట్‌మెంట్ ఇనుప చువ్వలు, 3వ అంతస్తుపైన ఉన్న ఇనుప చువ్వలు తుప్పుపట్టి ఓ పక్కకు వంగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి.



భారీగా పెరిగిన పిచ్చిమొక్కలు

తాజాగా బాపట్లలో..

అంబేడ్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించే కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తన అనుచరులతో కలిసి సృష్టించిన హంగామా విమర్శల పాలైంది. బాపట్ల టీడీపీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌తో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మహనీయుడు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించి అక్కడే ఉన్న సమయంలోనే ఎమ్మెల్యే కోన రఘుపతి వైసీపీ శ్రేణులతో అక్కడకు దూసుకువచ్చారు. ఈ క్రమంలో టీడీపీ శ్రేణులను కవ్వించే చర్యలకు వైసీపీ పూనుకుంది. ఇదే కాకుండా వర్మ కంపెనీలపై కూడా ఎమ్మెల్యే కోన రఘుపతి ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు వక్రభాష్యం చెప్పే విధంగా విద్వేష వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

వైసీపీలో.. ఓటమి భయం



- రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్న అధికార పార్టీ అభ్యర్థులు
- కోడ్‌ను ధిక్కరించి మరీ విద్వేష పూరిత వ్యాఖ్యలు
- సంయమనం పాటిస్తున్న టీడీపీ అభ్యర్థులు
- మున్ముందు మరిన్ని కుట్రలకు తెరలేపే అవకాశం

బాపట్ల, ఏప్రిల్15 (ఆంధ్రజ్యోతి): ఆశించిన స్థాయిలో ప్రజల్లో ఆదరణ కనబడకపోగా ఎక్కడకక్కడ నిలదీతలు ఎదురవుతున్నాయి. మరోవైపు ద్వితీయశ్రేణి నేతలంతా పార్టీని వీడుతున్నారు. వలంటీర్లను పావులుగా చేసి ఎన్నికలు నిర్వహిద్దామనుకుంటూ వారికి నిజం నిలకడగా తెలియడం మొదలైంది.. ఇలా అన్ని దారులు మూసుకుపోతుండే సరికి దిక్కుతోచని స్థితిలో వైసీపీ అభ్యర్థులు అసహనంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఆశ్రయిస్తున్నారు. ఈక్రమంలో ఎన్నికల కోడ్‌ను ధిక్కరించి మరీ ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం పట్ల ప్రజల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ వైసీపీ నేతలు ఇలాంటి విన్యాసాలను పూర్తిస్థాయిలో ప్రదర్శిస్తారనే అనుమానాన్ని టీడీపీ వ్యక్తం చేస్తోంది. పాలకపార్టీ కుట్ర రాజకీయాలను ముందే పసిగట్టిన టీడీపీ అభ్యర్థులు సంయమనం పాటిస్తూ ప్రచారంలో ముందుకుపోతున్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇతరత్రా కోడ్ ధిక్కరణలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజల్లో రోజురోజుకూ పాలకపార్టీపై ఉన్న భ్రమలు వీడిపోతుండడంతో ఎన్నికలు సమీపించే కొద్దీ వైసీపీ అభ్యర్థులు కుట్ర రాజకీయాలకు తెరతీసే అవకాశం లేకపోలేదని టీడీపీ పెద్దలు అభ్యర్థులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థులు చేస్తున్న విద్వేష వ్యాఖ్యలను సైతం ప్రజలకు అర్థమయ్యేలా చెబుతూ ప్రజాక్షేత్రంలోనే వారికి బుద్ధి చెప్పాలని అభ్యర్థులకు టీడీపీ దిశానిర్దేశం చేస్తోంది.

రెచ్చగొట్టే చర్యలు ఇలా...

అద్దంకి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పాణెం హనిమిరెడ్డి ఇటీవల మాట్లాడుతూ వలంటీర్లంతా వైసీపీ కార్యకర్తలేనని, రాజీనామాలు చేసి పార్టీ కోసం పనిచేస్తారని చేతనైంది చేసుకోండి అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. వలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఆ ఆదేశాలన ది క్క రిం చేలా వ్యాఖ్యలు చేయడంతో పాటు రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడడం ఆయనలో ఉన్న అసహనానికి నిదర్శనంగా కనబడుతోంది. ప్రవాస భారతీయులను ఉద్దేశించి వేమూరు వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు చేసిన వ్యాఖ్యలు అయితే వారిలో ఓటమి భయాన్ని ప్రస్ఫుటంగా కనిపించేలా చేశాయన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. విదేశాల్లో ఉండేవారు వైసీపీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఊరుకోబోమని, తిరిగి వారు విదేశాలకు వెళ్లకుండా చేస్తామనే వివాదస్పద వ్యాఖ్యలను ఆయన చేశారు. కేవలం సదరు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడానికే ఇలాంటి వ్యాఖ్యలు చేశారనేది తేటతెల్లమవుతోంది.

టీడీపీ నేతలు సంయమనం పాటిస్తూ...

ప్రజల్లో వైసీపీ మీద గూడు కట్టుకున్న వ్యతిరేకత కళ్లముందు కనబడుతుండడంతో గెలుపు మీద ఆశలను వైసీపీ అభ్యర్థులు వదిలేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక దింపుడు కళ్లం ఆశలుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, చర్యలు, కుట్ర రాజకీయాలను నమ్ముకున్నట్లు కనబడుతోంది. దానిలో భాగంగానే ఇలాంటి చర్యలకు వైసీపీ పాల్పడుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, చర్యలు చేపట్టినా ఎక్కడా కూడా టీడీపీ అభ్యర్థులు సంయమనం కోల్పోకుండా పాలకపార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రచారం చేస్తుండడం గమనార్హం. బాపట్లలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహం దగ్గర జరిగిన ఘటనలో టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పూర్తి సంయమనం పాటించడంతో పాటు శ్రేణులను కూడా నిలువరించగలిగారు. వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టాలని చూసినా ఎక్కడా ఆస్కారమివ్వకుండా అక్కడ నుంచి వెళ్లిపోవడంతో వైసీపీ ఎత్తుగడలు బెడిసికొట్టాయన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

కోడ్ ఉల్లంఘనలపై చర్యలేవీ...

ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా కార్యక్రమాలు చేపట్టినా ఎన్నికల నియమావళి ప్రకారం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుంది. కానీ వైసీపీ అభ్యర్థులు ఇష్టారీతిన కోడ్ ధిక్కరణలకు పాల్పడుతున్నా చర్యలు లేవన్న విమర్శను టీడీపీ చేస్తోంది. ప్రవాస భారతీయులను బెదిరిస్తూ వేమూరు వైసీపీ అభ్యర్థి చేసిన వ్యాఖ్యలపై మాత్రం కేసు నమోదైనట్లు సమాచారం. అద్దంకి వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డి చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై ఏం చర్యలు తీసుకున్నారన్న దానికి అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. అదే విధంగా అంబేడ్కర్ జయంత్రి సందర్భంగా బాపట్లలో తలెత్తిన ఉద్రిక్తతలతో పాటు టీడీపీ అభ్యర్థి నరేంద్రవర్మ కంపెనీలపై ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వ్యాఖ్యలను కూడా ఎన్నికల కమిషన్ పరిశీలించాలని టీడీపీ కోరుతోంది.

అభ్యర్థులను అప్రమత్తం చేసిన టీడీపీ

వైసీపీ ఓటమి భయంతో మున్ముందు మరిన్ని రాజకీయ కుట్రలకు తెగుబడే అవకాశం ఉందని మరింత అప్రమత్తంగా ఉండాలని టీడీపీ అభ్యర్థులను పార్టీ పెద్దలు అలెర్ట్ చేశారు. వైసీపీ నేతలు చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఎప్పటికప్పుడూ ఈసీ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ సూచించింది.

సంకీర్ణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 15: సంకీర్ణ ప్రభుత్వంతోనే సంపూర్ణాభివృద్ధి సాధ్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం బాపట్ల మండలం నందిరాజుతోట, కొండుబొట్లపాలెం, పిన్నిబోయనవారిపాలెం, తోటవారిపాలెం, వల్లువారిపాలెం గ్రామాల్లో నరేంద్రవర్మ పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింది. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ నందిరాజుతోటలో సర్దార్‌గౌతులచ్చన్న పేరుతో కల్యాణ మండపం నిర్మిస్తానని హామీనిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని చెప్పారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నూటికి నూరు శాతం కృషి చేస్తానన్నారు. ప్రజల మద్దతుతో వచ్చే ది ప్రజాప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గ ప్రజలంతా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన నరేంద్రవర్మకు మహిళలు హారతులు పట్టారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, సీనియర్ నాయకులు ఎండీ మొహిద్దీన్‌బేగ్, మరీదు వెంకటేశ్వరరావు, ఇనగంటి గాంధీ, కందుల బాలకోటేశ్వరరావు, కర్రి మీరయ్య, జంపని చలమయ్య, జంపని శివబాబు, తుళ్ళూరి భూశంకరరావు, పరిశా గోపి, ఉమ్మారెడ్డి వెంకటేష్, జి కె.నాయుడు, పల్లం సరోజినీ, శ్రీదేవి, దగ్గుమల్లి రాణి, కూచిపూడి ఝాన్సీరాణి, షేక్.నజ్మా, శ్యామల, చెన్నుపాటి హైమావతి, శివకుమారి, మార్పు ఆనందరావు, ప్రతాప్, రోశయ్య పాల్గొన్నారు.



బాపట్ల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, నాయకులు



వేగేశనకు హారతి ఇస్తున్న మహిళలు

పోలీసు సిబ్బందికి సహకరించాలి

- వెదుళ్ళపల్లి చెక్ పోస్ట్ వద్ద ఎస్పీ వకుల్ జిందాల్ ఆకస్మిక తనిఖీలు

బాపట్ల, ఏప్రిల్ 15 : అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణా అరికట్టేందుకు వాహన తనిఖీలు చేపట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు సిబ్బందికి తెలియజేశారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి చెకపోస్ట్ వద్ద సోమవారం ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేశారు. స్వయంగా వాహనాల తనిఖీలను పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేశారు.



చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెప్పారు. పోలీసుసిబ్బందికి వాహనచోదకులు, ప్రజలు సహకరించాలని కోరారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈవిధంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురి చేయటానికి ఉపయోగించే నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమరవాణాను అరికట్టి ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటుహక్కును వినియోగించుకునేవిధంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దానికి అనుగుణంగా చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే పోలీసుసిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. 24గంటలు విధులు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని పరిశీలించాలన్నారు. సరైన పత్రాలు లేకుండా 50వేలు కంటే ఎక్కువ నగదు ఎవరైన తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధితాధికారులకు అప్పజెప్పాలని సూచించారు. అక్రమంగా మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచేయటానికి ఉపయోగించే వస్తువులు, బహుమతులు తరలిస్తుంటే వాటిని సీజ్ చేయాలన్నారు. నగదు, అక్రమ మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేసేటప్పుడు వీడియోగ్రఫి చేయించాలన్నారు. చెక్‌పోస్ట్‌లలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బు, ఎక్కువ నగలు తీసుకెళ్ళవద్దని ఒకవేళ అత్యవసరమైన వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్ళిళ్ళు ఇతర అవసరాలకు పెద్దమొత్తంలో నగదు తీసుకెళ్ళాల్సి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు, ధ్రువీకరణపత్రాలను అధికారులకు చూపించాలన్నారు. బాపట్ల జిల్లా పరిధిలో 12 చెక్‌పోస్ట్‌లలో సీసీ కెమెరాలు అమర్చటం జరిగిందన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలు నమోదు చేయటం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఎన్నికల నియమావళి పాటిస్తూ వాహన తనిఖీలకు సహకరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు.

పవన్‌పై రాయి కలకలం ఘటనలో..

పోలీసులు తర్జనభర్జనలు

తెనాలి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పవన్‌కల్యాణ్ వారాహి విజయభేరి కార్యక్రమంలో ఓ యువకుడు రాయి విసిరాడంటూ వచ్చిన వార్తల కలకలం అంశంపై పోలీసులు తర్జనభర్జన పడుతున్నారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో పవన్‌కల్యాణ్ ర్యాలీ జరుగుతున్న సమయంలో ర్యాలీకి వచ్చిన యువతులకు ఓ యువకుడు తగలడం.. ఓ యువతి తండ్రి అతడిని నిలదీసే క్రమంలో పవన్‌పై రాయి విసిరారంటూ ఆ యువకుడిని పవన్ అభిమానులు పోలీసులకు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే ఈ సంఘటనపై జనసేన వర్గాల నుంచి పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ ఘటనకు సంబంధించి ఓ ముగింపు ఇచ్చేందుకు పోలీసులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ సంఘటనకు సంబంధించి యువకుడు కాని, యువతి తరుపున వారు గాని ఫిర్యాదు ఇచ్చేందుకు ఎవ్వరూ సుముఖంగా లేకపోవడంతో కొత్త చిక్కువచ్చిపడింది. ఈ సంఘటన జరిగినప్పటి నుంచి సోమవారం వరకూ పోలీసులు అందుబాటులో ఉన్న సీసీ టీవి ఫుటేజ్‌లను, సంఘటన సమయంలో అక్కడ ఉన్న వారిని పలు దఫాలుగా విచారించారు. అయితే ఎక్కడా రాయి విసిరిన ఆరోపణ కాని చూసినట్టుగాని ఎవ్వరూ చెప్పలేదని యువతి తండ్రి కూడా పొరపాటున యువకుడు తగిలిన విషయంలోనే చిన్నపాటి ఘర్షణ జరిగిందే కాని రాయి విసరడం వంటి పరిస్థితులను తాము కూడా చూడలేదని చెప్పారు. అయితే రాత పూర్వకంగా ఫిర్యాదు ఇచ్చేందుకు మాత్రం ఇష్టపడలేదని డీఎస్పీ రమేష్‌బాబు చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి ఏ ఫిర్యాదు లేకపోవడం వల్ల దీనిపై ఎట్లా ముందుకు వెళ్లాలనే విషయాన్ని న్యాయనిపుణులతో సంప్రదించి వారి సూచనల ప్రకారం నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.

సమష్టి కృషితో ఎన్నికలను విజయవంతం చేద్దాం

రేపల్లె, ఏప్రిల్ 15: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని నిబంధనలను అతి క్రమిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. సోమవారం స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో పీవోలు, ఏపీవోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తమ బాధ్యతలను ఏవిధం గా వ్యవహరించాలనే విషయంపై అవగాహన కల్పించారు. అధికారులు సమష్టి కృషితో ఎన్నికలను విజయవంతం చేసే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఎన్నికల నియమావళిపై పీవోలు, ఏపీవోలకు అవగాహ న కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారాన్, అధికారులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు మీచేతుల్లోనే..

చెరుకుపల్లి, ఏప్రిల్ 15: ఓటు హక్కు పొందిన యువత మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ రంజిత్‌బాషా కోరారు. సోమవారం చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 231ను నమూనా పోలింగ్ కేంద్రంగా అధికారులు తీర్చిదిద్దారు. దీన్ని రిబ్బన్ కత్తిరించి ఆయన ప్రారంభించారు. ఈపోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన ఆయన సంతృప్తి చెందారు. నూతన ఓటుహక్కు పొంది న ఓటర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ మౌనిక, డివిజనల్ పంచాయతీ అధికారి తాతా శంకరరావు, కార్యదర్శి ఈపూరి విజయబాబు, వీఆర్‌వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పీవోలు ఏపీవోల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు


రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన గుడిపాడు వైసీపీ నాయకులు

మేదరమెట్ల, ఏప్రిల్ 15 : మండలంలోని పి.గుడిపాడు, అనమనమూరు వైసీపీ నేతలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. సోమవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో పి.గుడిపాడుకు చెందిన వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ జనరల్ సెక్రటరీ రావూరి సుందరబాబు, కొరిశపాడు మండల పార్టీ అధ్యక్షుడు పిచ్చయ్య, కమర్షియల్ ట్యాక్స్ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ రావూరి సదానందరావు, తెలగతోటి ఏలియ్య, చెల్లి విజయ్, మందా ప్రభాకర్, మందా ఆమోస్, కోటా వెంకటేశ్వర్లు, ఏసోబు, మంకిగొర్ల సుబ్బారావు, గుంజి నాగరాజు, గుడిపాటి పిచ్చయ్య, ఇండ్లా నాగేశ్వరరావుతోపాటు 25 కుటుంబాలు వైసీపీని వీడి సైకిలెక్కారు. అలాగే అనమనమూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. షేక్ నాగూర్‌వలి, చెన్నుపాటి అంజనేయులు, కే వెంకటేష్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారందరికీ గొట్టిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి


స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

చీరాలటౌన్, ఏప్రిల్ 15 : ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. చీరాల ఉమెన్స్ కళాశాలలో పీవో, ఏపీవోలకు జరుగుతున్న శిక్షణ తరగతులను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీలకు పలు సూచనలు అందించారు. అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి సెయింట్ ఆన్స్‌లోని స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూం పరిసరాల్లోకి ఎవరినీ అనుమతించరాదని హెచ్చరించారు. భద్రత పెంచాలని, ఆయా ప్రాంతంలో దారులు మూసివేయాలని సూచించారు. విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. అధికారులు వెంట ఆర్వో సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్లు నాసరయ్య, కృష్ణకాంత్, మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి ఉన్నారు.

నేర నియంత్రణకు సహకరించాలి

ఈపూరుపాలెం (చీరాలటౌన్), ఏప్రిల్ 15 : స్టేషన్ పరిధిలో నేర నియంత్రణకు అందరూ సహకరించాలని ఈపూరుపాలెం ఎస్ఐ శివకుమార్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా నివారణ చర్యలు చేపట్టామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, పాత నేరస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల అడ్మిషన్లలో సమూల మార్పులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 15: పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్లలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులు టీసీలు తీసుకోవాల్సిన అవసరం లేకుండానే ఇతర పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం వీలు కల్పించింది. పాఠశాలల నుంచి విద్యార్థుల బదిలీ సర్టిఫికెట్లు (టీసీ), జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంలో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ అవసరం లేకుండా విద్యార్థులకు పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈఏడాది నుంచి విద్యార్థులకు చైల్డ్ ఐడీలు, శాశ్వత ఎడ్యుకేషన్ నంబరును కేటాయిస్తున్నారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాళ్లు తమ పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులను కలిసి తమ పిల్లలు తదుపరి తరగతికి ఏ పాఠశాలలో చేరబోతున్నారో ఆ వివరాల సమ్మతిపత్రం వారి సంతకంతో తీసుకోవాలి. దాని ఆధారంగా విద్యార్థి తమ తదుపరి తరగతికి ఏ పాఠశాలలో చేరబోతున్నారో అక్కడికి ఆ విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తారు. ఈ విధానంతో తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి టీసీలు తీసుకోవాల్సిన అవసరం లేదు. అదేవిధంగా విద్యార్థి టీసీ, జనన ధ్రువీకరణపత్రం, ఇతర వివరాలు చైల్డ్‌ఇన్ఫో వెబ్‌సైట్ ద్వారా పాత పాఠశాల నుంచి కొత్త పాఠశాలకు ఆన్‌లైన్‌లో బదిలీ అవుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వెబ్‌సైట్‌లోని వివరాలతో కొత్త పాఠశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తారు. దీంతో తల్లిదండ్రులకు భారం తగ్గుతుంది.

వలంటీర్లూ.. రాజీనామా చేయాల్సిందే..!

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 15 : వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. వచ్చేనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్ల సహకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లలేమని భావించిన ఆ పార్టీ నేతలు వారి చేత బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారు. సోమవారం నగరంలోని 11, 13, 15, 24 డివిజన్లలో పలువురు వలంటీర్లు తమ సేవలకు స్వస్తిపలికారు. ఈమేరకు ఆయా డివిజన్ పరిధిలోని సచివాలయాల అడ్మిన్లకు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఆ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు ప్రవీణ్‌కుమార్, కమలమ్మ, చింతపల్లి గోపి, బేతంశెట్టి శైలజ, ఇతర కార్పొరేటర్లు స్వయంగా పాల్గొన్నారు. అయితే వైసీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు వెళ్లినప్పుడు డివిజన్లలోని ఇళ్లలో ఏమేమి పథకాలు ఇస్తున్నారు, ఎన్ని ఓట్లు ఉన్నాయి, పార్టీకి అనుకూలమా? లేదా? అనే అంశాలపై వైసీపీ కార్పొరేటర్లకు అవగాహన అంతంతమాత్రంగా ఉంది. దీంతో దీని వలంటీర్లే కీలకమన్న భావనకు వచ్చారు. దీంతో వలంటీర్లకు ఇప్పటి వరకు గౌరవ వేతనంగా కార్పొరేషన్ అధికారులు అందిస్తున్న రూ.5వేలకు మూడు రెట్లు ఇస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారు. అంతేకాకుండా నెలరోజులు పనిచేస్తే మరిన్ని బహుమతులు ఇస్తామని వారికి ఆశపెడుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని, తిరిగి మిమ్మల్నే వలంటీర్లుగా పెడతామని కార్పొరేటర్లు నమ్మబలుకుతున్నారు. కాగా కొందరు ఉన్నత చదువులు చదువుకుని కూడా ఏ ఉద్యోగం దొరక్క వలంటీర్ సేవలను అందిస్తున్నారు. అయితే తమకు ఇష్టం లేకపోయినా కార్పొరేటర్ల ఒత్తిడితో తమ సేవల నుంచి తప్పుకుంటున్నట్లు లిఖితపూర్వకంగా రాసి ఇస్తున్నారు.

స్థానిక వైసీపీ కార్పొరేటర్లు బలవంతంగా రాజీనామా చేయాలని ఆదేశిస్తున్నా, కొందరు వలంటీర్లు వెనుకడుగు వేస్తున్నారు. తమకై తాము సేవల నుంచి తప్పుకుంటున్నట్లు లిఖితపూర్వకంగా రాసిస్తే తిరిగి తీసుకునే అవకాశం లేదని కార్పొరేషన్ అధికారులు వెల్లడిస్తున్నారు. సస్పెండ్ అయినా మూడు, నాలుగు నెలలు సేవల నుంచి దూరంగా ఉంచి, మరలా తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ, ఏకంగా సేవలు చేయమని చెబుతూ రాజీనామా చేస్తే ఇక ఎప్పటికీ విధుల్లోకి తీసుకునే అవకాశం లేదన్న విషయాన్ని కొందరు వలంటీర్లు గుర్తించారు. దీంతో వైసీపీ కార్పొరేటర్లకు, ఆ పార్టీశ్రేణుల ఒత్తిళ్లను తిరస్కరించినట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ రెండు నెలలు మౌనంగా ఉంటే సరిపోతుందని, టీడీపీ అధికారంలోకి వస్తే రూ.10వేలు గౌరవ వేతనం లభిస్తుందనే ఆలోచనలో ఉన్నారు. లేదంటే ఇదే వేతనంతో కొనసాగవచ్చని భావిస్తున్నారు.

మళ్లీ భానుడి భగభగ

ఒంగోలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మళ్లీ భానుడు భగభగ మండుతున్నాడు. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు సోమవారం జిల్లాలో నమోదయ్యాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎర్రగొండపాలెం మండలం గోళ్లవిడిపిలో 43.27 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కాగా ఆ సమయంలో రాష్ట్రంలో నమోదైన ఉష్ణోగ్రతలలో అదే అధికం. గతనెల చివరి వారంలో జిల్లాలో ఎండల తీవ్రత పెరగ్గా ఈనెల తొలివారం వరకు కొనసాగాయి. గడిచిన వారం రోజులుగా ఎండలు తగ్గుముఖం పట్టాయి. ఒకట్రెండు చోట్ల 40డిగ్రీలకు అటుఇటుగా ఉన్నా అత్యధిక ప్రాంతాల్లో 36 నుంచి 38 డిగ్రీలు నమోదవుతున్నాయి. అది కూడా మధ్యాహ్నం 12 నుంచి 3గంటలలోపు ఉంటుండగా ఆ తర్వాత చల్లబడుతుండటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అయితే సోమవారం మళ్లీ భానుడు భగభగలాడారు. ఉదయం 9 గంటలకే చాలాప్రాంతాల్లో ఎండ తీవ్రత కనిపించగా 11 తర్వాత మరింత పెరిగి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్నం 2గంటల సమయంలో రాష్ట్రంలో అత్యధికంగా 43.29 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 1 నుంచి 3 గంటలలోపు ఆయా ప్రాంతాల్లో చూస్తే పీసీపల్లిలో 42.88 డిగ్రీలు మార్కాపురం మండలం దరిమడుగులో 42.43, యండ్రపల్లిలో 41.51, పునుగోడులో 41.50, దొనకొండలో 41.45, మోక్షగుండంలో 41.37, అమనిగుడిపాడులో 41.25, ముండ్లమూరులో 41.15, గురువాజీపేటలో 41.05, వెస్టనాయుడుపాలెంలో 41.0 డిగ్రీలల ఎండ కాచింది. పొదిలి, గిద్దలూరు, కొమరోలు, పెద్దారవీడు, కేకేమిట్ల, దోర్నాల, చీమకుర్తి, సీఎస్‌పురం, పొన్నలూరు అర్ధవీడు, వెలిగండ్ల తదితర మండలాల్లో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పర్చూరు వైసీపీలో ముదిరిన ముసలం

- అభ్యర్థి బాలాజీ ఒంటెద్దు పోకడపై నిరసనలు
- సీనియర్ నాయకులను పక్కన పెట్టిన యడం
- మీరు ఎప్పుడు ఎక్కడ ఉంటారో చెప్పమంటున్న కేడర్
- కొందరు నేతలు సైలంట్, మరికొందరు వలస
- ఖాళీ అవుతున్న పార్టీ

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

పర్చూరు నియోజకవర్గ వైసీపీ ముసలం ముదిరింది. మూడో కృష్ణుడుగా రంగంలోకి వచ్చిన యడం బాలాజీ వైఖరిపై ఆ పార్టీశ్రేణులు మండిపడుతున్నాయి. సీనియర్ నాయకులను విస్మరించిన బాలాజీ, పార్టీశ్రేణులతో సఖ్యతగా మెలగకపోవడంతో ఒకొక్కరు పార్టీకి దూరమవుతున్నారు. కొందరు నాయకులు సైలెంట్ అయిపోతుండగా, మరికొందరు టీడీపీలో చేరిపోతున్నారు. ఈ వలసలు ఆపేందుకు అధిష్ఠానం నుంచి అటు సజ్జల, ఇటు బాలినేని జోక్యం చేసుకోగా, అసలు బాలాజీ ఎప్పుడు ఎక్కడ ఉంటాడు? మన పార్టీలో ఎంతకాలం ఉంటాడో చెప్పండంటూ ప్రశ్నిస్తుండటం సంచలనంగా మారింది. పర్చూరు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఓటమి చెందిన సీనియర్ నాయకులు దగ్గుబాటి వెంకటేశ్వరరావును కొద్దినెలల్లోనే పొమ్మనకుండా పొగబెట్టడం వైసీపీకి దూరమయ్యారు. ఆ తర్వాత పార్టీలో నాయకులు ఎవరూ లేనట్లుగా గత ఎన్నికల్లో తెలుగుదేశానికి మద్దతు ఇచ్చిన రావి రామనాథంబాబును పార్టీ ఇన్‌చార్జిగా చేసి, నామినేటెడ్ పదవి కట్టబెట్టారు. రెండేళ్లకు ఆయను తొలగించి మరోసారి నియోజకవర్గయేతరుడైన, గత ఎన్నికల్లోనే వైసీపీలో చేరిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు ఇన్‌చార్జి పదవి అప్పగించారు. ఈ ఇద్దరి సమయంలో అసలు సిసలైన పార్టీశ్రేణులకు గుర్తింపు లభించకపోగా, న్యాయం జరగలేదు. దీనికితోడు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి వ్యవహారాలు భారీగా సాగించారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఫిబ్రవరిలో ఆమంచిని కూడా తప్పించి చీరాలకు చెందిన ఎన్నారైన యడం బాలాజీని ఇన్‌చార్జిగా నియమించి అభ్యర్థిని చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి గుడ్‌బై చెప్పి, టీడీపీలో చేరి, చీరాలలో వైసీపీ ఓటమిలో తనవంతు పాత్ర పోషించిన బాలాజీని అమెరికా నుంచి పిలిపించి మరీ పార్టీ అభ్యర్థిని చేశారు.

బాలాజీ రాకతో ముదిరిన ముసలం

వైసీపీ ఇన్‌చార్జిగా బాలాజీ వచ్చిన తర్వాత అప్పట్లో పరిస్థితి చక్కబడకపోగా, సమస్యలు ముదిరాయి. అందుకు బాలాజీ వైఖరే ప్రధాన కారణమని విమర్శలు వచ్చాయి. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను ఆయన పక్కన పెట్టారు. అయినా పార్టీ కోసం సర్దుకుపోయిన సీనియర్లతో దురుసుగా వ్యవహరించారు. ఒక ఎంపీపీని సైతం దురుసుగా మాట్లాడగా, మరో ఎంపీపీ, జడ్పీటీసీ ఇంకొందరు సీనియర్ నాయకులను వస్తే రండి, పోతే పొండి అన్నట్లు వ్యవహరించారు. పర్చూరులో రెండుసార్లు అటు, ఇటు పార్టీలు మారిన కొల్లా వెంకట్రావు బాలాజీ కలిసి తిరగడమే ప్రధానమైంది. ఈ అంశాన్ని అనేక మంది నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వస్తే రండి, పోతే పొండి అన్నట్లుగా వ్యవహరించారు. ఆరంభంలో తన అనుచరులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటుచేసిన సీనియర్ నాయకులు గొట్టిపాటి భరత్‌ను పిలవకుండానే ఆయన స్వగ్రామంలో కార్యక్రమం పెట్టాడు. తన వద్దకు పోయిన కారంచేడు ఎంపీపీ వాసుపై రుసురుసలాడారు. చినగంజాం ఎంపీపీ అంకమ్మరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, రాష్ట్ర నాయకులకు సిఫారసు చేశారు. గత 35ఏళ్ళుగా ఇంకొల్లు మండలం లో రాజకీయం సాగిస్తున్న సీనియర్ నాయకులు, భవనం శ్రీనివాసులరెడ్డి, ఆయన సతీమణి అయిన జడ్పీటీసీని తునా బొడ్డు అన్నట్లు పక్కకు నెట్టేశారు. పరిస్థితి గుర్తించిన రాష్ట్ర నాయకత్వం భవనంపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయగా, ఆ తర్వాత కూడా ఆయనను ఆ తర్వాత కూడా కనీసం ఆయన మద్దతు కోరలేదు. చివరకుభవనం సతీమణికి తెలియకుండా ఇంకొల్లులో సోమవారం సాయంత్రం పార్టీ సమావేశం నిర్వహించారు. మార్టూరు మండలంలో సీనియర్ నాయకులైన చంగలయ్యతోనూ సఖ్యత లేదు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ జాస్తి నారాయణబాబును పార్టీకి దూరంగా ఉంచారు. ఇలా చెప్పుకుపోతే అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అటు అధిష్ఠానం నుంచి సజ్జల, ఇటు బాలినేని ఏమి చెప్పినా ఆచరణలో అమలుకాలేదనేది సమాచారం. ఈ నేపథ్యంలో అటు సజ్జల, ఇటు బాలినేని పార్టీని వీడుతున్న వైసీపీ నాయకులకు ఫోన్లు చేసి సర్దుకుపోవాలని సూచించినట్లు తెలిసింది. అక్కడక్కడ కీలకమైన గ్రామస్థాయి నాయకులకు కూడా వారు ఫోన్లు చేశారు. అదే సమయంలో తమ చేతిలో ఉన్న ఐప్యాక్ ప్రతినిధుల ద్వారా పార్టీశ్రేణుల అభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం చేశారు. అటు సజ్జల, బాలినేనికి చెప్పిన విషయాలే ఇటు ఐప్యాక్ ప్రతినిధులు సాధారణ కార్యకర్తలకు కూడా చెప్పారు. ప్రధానంగా, బాలాజీ నిజంగా వైసీపీలోనే ఉన్నాడా? ముందుందు ఉంటాడా? పార్టీలో నిబద్ధతతో పనిచేస్తాడా? అనే అనుమానాలను వ్యక్తం చేసినట్లు తెలిసింది. చీరాల నియోజకవర్గంలో ఒక గ్రామపంచాయతీ ఎన్నికల్లో తాను ఉన్నపాటికే వెన్నుపోటు పొడిచారన్న ఆరోపణలను పలువురు నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. గెలిచినా, ఓడినా, ఇతను మరలా అమెరికా వెళతాడు. ఇప్పుడు మాకు మరో కృష్ణుడుని తీసుకొస్తారా అంటూ ఐప్యాక్ సర్వేలో అనేకమంది తమ అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలిసింది. అది చూసే, సజ్జల, బాలినేని ఫోన్లు చేయగా, పార్టీశ్రేణులు బాలాజీకి రేపోమాపో నోటిఫికేషన్ వస్తుంది. ఇప్పుడు ఏమీ చేయలేం, అన్నీ మేం చూసుకుంటాం. పార్టీకి పనిచేయండంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయితే పూర్తి గ్రామీణప్రాంతంతో నిండి నియోజక వర్గంలో బలమైన నాయకత్వ కోరుకునే మండల, గ్రామస్థాయి నాయకులు గత పదేళ్లగా సమర్థవంత మైన నాయకత్వం ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావును నమ్మి, ఆ వైపు పరుగులు తీస్తుండటం విశేషం.

వైసీపీ వెంపర్లాట



- వలసలను ఆపేందుకు కుయుక్తులు
- ఇప్పుడు డబ్బులిస్తాం.. రేపు బిల్లులు ఇప్పిస్తాం అంటూ ఆశలు
- అలివికాని చోట బెదిరింపులు
- పార్టీని వీడేవారిని ఆపేందుకు పాట్లు
- కొన్నిచోట్ల డీలాపడ్డ అధికారపార్టీ

ఎన్నికల వాతావరణం వేడెక్కే కొద్ది పెరిగిపోతున్న వలసల నివారణకు వైసీపీ నేతలు అన్ని రకాల కుయుక్తులు పన్నుతున్నారు. బాబ్బాబు ఆగండి.. అంటూ బతిమిలాడుకొంటున్నారు. కాకుంటే డబ్బులిస్తామని ప్రలోభపెట్టడం, రేపు బిల్లులు ఇప్పిస్తామంటూ ఆశచూపడం, అవేమీ పనిచేయకపోతే బెదిరించటం పరిపాటైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈ తంతు కొనసాగుతోంది. పశ్చిమప్రాంతంలో మరీ అధికంగా కనిపిస్తోంది. 'మళ్లీ గెలుపు మా పార్టీదే.. జగనే కాబోయే ముఖ్యమంత్రి' అని ఒకవైపు చెప్పుకుంటూనే మరోవైపు వైసీపీ నాయకులు పడుతున్న హైరానా చూసి సాధారణ ప్రజానీకం అవురా ఇదేం వెంపర్లాట! అని ముక్కున వేలేసుకుంటున్నారు.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లావ్యాప్తంగా అధికార వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీ కూటమిలో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు నియోజకవర్గంలో అయితే ఏడాదిన్నర క్రితమే వలసల పరంపర ప్రారంభమై తాజాగా అది తారస్థాయికి చేరింది. ప్రస్తుతం కనిగిరి, ఎర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల్లో వైసీపీకి గుడ్‌బై చెప్పేవారు పెరిగిపోయారు. తూర్పుప్రాంతంలోని ఒంగోలు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఈ పరంపర ప్రస్తుతం సంతనూతలపాడు, కొండపిలకు పాకింది. అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో అయితే పార్టీలో చేర్చుకునే పనిలో టీడీపీ అభ్యర్థులు మునిగిపోయారు. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరిగిన దర్శి నియోజకవర్గంలో మూడు రోజుల నుంచి వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరడం ప్రారంభించారు. పైస్థాయిలో ఇప్పటికే మాగుంట కుటుంబం పార్టీలో చేరగా, ఉమ్మడి జిల్లాలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఆ పార్టీ కార్యక్రమాలకు దూరమైన విషయం విదితమే. వీటికితోడు ఎన్నికల వాతావరణ వేడెక్కడంతో వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. ప్రధానంగా గ్రామాల్లో ప్రభుత్వ పనితీరుతో పూర్తి వ్యతిరేకంగా ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, వీరికితోడు ఆయా వర్గాలకు చెందిన సాధారణ ప్రజానీకం వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు.

అంతటా ప్రలోభాల పర్వం

మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలో టీడీపీకి చెందిన ఒక గ్రామ నాయకుడి ఆర్థిక అవసరాన్ని గుర్తించి ఆయన్ను ప్రలోభపెట్టి వైసీపీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. మార్కాపురంలో టీడీపీకి చెందిన ఒక వ్యాపారి ఇంటికి ఎదురే ఒకరు భవన నిర్మాణం చేయబోతున్నారు. ఇంట్లోకి వెళ్లడానికి అది అడ్డు అవుతుంది. దీంతో ఆయన వారితో సంప్రదింపులు జరపగా విషయం వైసీపీ నాయకుల వద్దకు చేరింది. వెంటనే వైసీపీ కండువా వేసుకో మీ ఇంటికి అడ్డుగా ఏ నిర్మాణం లేకుండా చూస్తామని చెప్పడం గమనార్హం.

మరో సామాజికవర్గంలో టీడీపీకి చెందిన ఒక ముఖ్యుడిపై కారు అమ్మకం విషయమై పోలీసులకు ప్రత్యర్థులు ఫిర్యాదు చేశారు. దానిని అడ్డుపెట్టుకొని పార్టీ మారితే ఒకే, లేకపోతే ఊచలు లెక్కేయాల్సిందే నంటూ వైసీపీ నాయకులు బెదిరించారు. వైపాలెం నియోజకవర్గంలో ఇప్పటికే వలసలు భారీగా జరగ్గా ఒక గ్రామ నాయకుడిపై వేరే ప్రాంతంలోని వారి కుటుంబ సభ్యుడితో ఒత్తిడి తెప్పించి వెనక్కు తెప్పించారు. ఇక డబ్బులు ఇప్పిస్తా, బిల్లులు ఇప్పిస్తా అంటూ పార్టీ మారబోయే వారి వెంట వైసీపీ నాయకులు తిరుగుతున్నట్లు సమాచారం. ఒంగోలు గోపాలనగర్‌లో ఒక ముఖ్యుడు 25రోజుల క్రితం టీడీపీలో చేరాడు. తిరిగి ఆరురోజుల క్రితం ఆయన వైసీపీ కండవా కప్పుకున్నాడు. గోపాలనగర్ వాసులంతా ఇదం తా డబ్బుమయమని వ్యాఖ్యానిస్తున్నారు. రెడ్డిపాలెంలో టీడీపీ నాయకులు ఇద్దరు వైసీపీలోకి పోగా ఆయన్ను విభేదిస్తూ అటు వైపు వారు ఇటు వచ్చేశారు.

ఎత్తుగడల్లో ఆరితేరిన చెవిరెడ్డి

వలసల నివారణ కుయుక్తులకు ముందుగా ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శ్రీకారం పలికారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్టగా ఆయనకు పేరుంది. అనేక పన్నాగాలు పలుకుతారన్న విషయం తెలిసిందే. సంతనూతలపాడు ఎమ్మెల్యేను తనవైపునకు తిప్పుకోవడంలోనూ, జంకె వెంటకరెడ్డిని ఆపుకోవటంలోనూ, కదిరి బాబురావును నిలుపుకోవడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. సీఎంతో పదవులు ఇప్పించడం, బెదిరించడం కాకపోతే నేరుగా సీఎం ద్వారానే హెచ్చరికలు చేయించడంలో ఆయన ముఖ్య భూమిక పోషించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు టీడీపీ వైపు వెళ్లకుండా బ్రేక్ పడటం, వ్యాపారపరమైన ఇబ్బందులపై బెదిరింపులు రావడం వెనుక చెవిరెడ్డి కీలకపాత్ర వహించినట్లు ప్రచారం ఉంది.

గిద్దలూరులో బరితెగింపు

గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు మరింత బరితెగింపును ప్రదర్శిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం నుంచి అక్కడ వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరుతున్నారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల నుంచి తాజాగా ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇతరత్రా వైసీపీలో కీలక పదవులు ఉన్న వారంతా పోలోమని టీడీపీలో చేరుతున్నారు. దీంతో వలసల నివారణ కోసం వైసీపీ నేతలు బెదిరింపు రాజకీయాలకు తెరతీశారు. పార్టీ మారిన మునయ్య అనే గిరిజన యువకుడి హత్య వెనుక కారణం ఇదేనని స్పష్టమైంది. గిద్దలూరులో నగర పంచాయతీలోని ఒక చిన్నపాటి నామినేటెడ్ పదవిలో నాయకుడు, మరికొందరు టీడీపీలో చేరిన తర్వాత వైసీపీ శ్రేణులు దాడి ప్రారంభించారు. డబ్బులు ముట్టజెప్పి ఒకరిని వెనక్కు తీసుకోగలిగారు. బేస్తవారపేటలో ఒక సామాజికవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు టీడీపీలో చేరారు. వెంటనే రంగంలో దిగిన వైసీపీ నాయకులు సామ,దాన,భేద దండోపాయాలతో ఒకరిని వెనక్కు తీసుకెళ్లారు. అతన్ని ఒక రోజంతా వారి వాహనంలో తిప్పుకొని అర్ధరాత్రి ఇంటికి తెచ్చారు. అయితే కొందరు నాయకులు, ప్రధానంగా కొన్ని సామాజికవర్గాల వారు డబ్బులు, బెదిరింపులకు లొంగమని ఎదురుతిరగడంతో వేరే మార్గాలు అన్వేషిస్తున్నారు. పార్టీ మారిన ఒక మహిళా సర్పంచ్, ఆమె భర్తను కలిసి పెండింగ్ బిల్లులు ఇప్పిస్తామని ఎన్నికల్లో ఖర్చు అయివుంటే ఎంతోకొంత ఇస్తామని హామీ ఇచ్చి తిరిగి తీసుకున్నట్లు తెలిసింది.


అద్దంకి, పర్చూరుల్లో తాడేపల్లి నేతల జోక్యం

అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో పార్టీ మారే వారి నివారణ కోసం తాడేపల్లి నాయకులు సైతం జోక్యం చేసుకున్నారు. ప్రలోభాలు, బెదిరింపులకు లొంగని వారిని తాడేపల్లి పెద్దలు మాటతో నిలుపుకోవాలని చూసి విఫలం చెందారు. తాజాగా పర్చూరు నియోజకవర్గంలో ఒక మండలంలో పార్టీ మారుతున్న వారిని ఆపుకునేందుకు అలాంటి ప్రయత్నం చేస్తున్నారు. అయితే అక్కడ అన్నీ గ్రామాల్లోని ఆ నాయకుడి అనుచరులంతా ఏలూరిని కలిసి మద్దతు ప్రకటించడం విశేషం. ఇలా అన్నిచోట్లా వైసీపీ పార్టీ మారే వారిని ఆపుకునేందుకు వెంపర్లాడినా ఆశించిన పలితం దక్కటం లేదని చెప్పవచ్చు.

నేడు డీఎంహెచ్‌వోపై విచారణ

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మీపై మంగళవారం విచారణ జరగనుంది. ఈ మేరకు విచారణాధికారి అయిన రాజమహేంద్రవరం వైద్యారోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ పి.పద్మశశిధర్ నోటీసులు జారీచేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ విచారణ ప్రారంభం కానుంది. టంగుటూరుకు చెందిన టంగుటూరి శ్రీనివాసులు, ప్రొద్దుటూరుకు చెందిన అడ్వకేట్ విజయభాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వోపై విచారణ జరుగుతుంది. ఫిర్యాదులకు సంబంధించిన ఫైళ్లు సిద్ధంగా ఉంచాలని, సంబంధిత సెక్షన్ బృందాన్ని కూడా కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోను అధికారులు ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రుల జాబితా, వాటికి అనుమతులు, డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేసిన ఆరోపణలు, వివాదాలు, ఏసీబీ కేసుల్లో చిక్కుకున్న వారి ఫైళ్లు అందుబాటులో ఉంచాలని ఆర్డీ తన నోటీసుల్లో ఆదేశించారు. ఇదిలా ఉండగా డీఎంహెచ్‌వో డాక్టర్ రాజ్యలక్ష్మి అవినీతి, అక్రమాలపై మంగళవారం జరిగే విచారణకు హాజరై బాధితులు సాక్ష్యం చెప్పాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ కోరారు.


టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం


నెహ్రూనగర్‌లో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్

సంతమాగులూరు, ఏప్రిల్ 15 : రాష్ట్రాభివృద్ధి.. అన్ని వర్గాల సంక్షేమం కోసం సైకిల్ గుర్తుకు ఓటేయాలని టీడీపీ యువ నాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. నెహ్రూనగర్‌లో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని తనయుడు హర్షవర్ధన్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్క చాన్స్‌తో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డికి మరో చాన్స్ ఇవ్వొద్దన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అమలు చేసిన పథకాలు, పాలన, ప్రస్తుత వైసీపీ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఐదేళ్ల అరాచక, విధ్వంస, అవినీతి పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు గాడిపర్తి వెంకట్రావు, దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, సన్నెబోయిన ఏడుకొండలు, చింతా రామారావు, అడుసుమల్లి శ్రీరామమూర్తి, పసుపులేటి కోటేశ్వరరావు, కోప్పోక కొండలు, నాగబోతు సుజాత, కొణికి గోవిందమ్మ, చల్లా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీసీలను దారుణంగా మోసగించిన జగన్

- ఐదేళ్లలో దాడులు, అక్రమ కేసులు
- ఓటుతో బుద్ధి చెప్పండి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం, ఏప్రిల్ 15: బీసీలను జగన్‌రెడ్డి దారుణంగా మోసం చేశారని, బీసీలంతా ఒక్కటై ఓటుతో బుద్ధి చెప్పాలని కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డికొత్తగొల్లపాలెం గ్రామంలో బీసీసెల్ మండల అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఏలూరి మాట్లాడారు. రాజకీయం అనేది పది మందికీ ఉపయోగపడాలే తప్ప మనల్ని అడ్డు పెట్టుకొని డబ్బులు సంపాదించుకునేందుకు కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలతో వ్యాపారం చేసే వైసీపీని తరలికొట్టాలన్నారు. బీసీలకు అండగా ఉండే టీడీపీని గెలిపించాలని ఏలూరి విజ్ఞప్తి చేశారు. బీసీల అభ్యున్నతకి టీడీపీ డిక్లరేషన్ ప్రకటించినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి వచ్చినప్పటి నుంచీ బీసీలపై చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు.

యాదవులను అణగదొక్కిన చరిత్ర హీనుడు జగన్ అన్నారు. గత టీడీపీ హయాంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఇతర పరికరాలను 90 శాతం రాయితీపై అంచినట్లు గుర్తు చేశారు. చినగంజాం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతానని ఏలూరి అన్నారు. పెదగంజాం గ్రామస్థుల చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధిని నిర్మించి ప్రజలకు ఇచ్చిన మాట నిలపెట్టుకొని మీ ముందుకొచ్చానన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. టీడీపీ అధికారంలోనికి వచ్చిన వెంటనే మత్స్యకారుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామన్నారు. టీడీపీ ఇచ్చిన పథకాలు తప్ప మత్స్యకారులకు వైసీపీ ఇచ్చిన పథకం ఏదీ లేదన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. అద్భుతమైన ఇండస్ట్రీని రూపకల్పన చేసి 5000 మంది యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లగా 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి నా బీసీలు అంటూ జగన్ మభ్యపెడుతున్నారన్నారు. ఈ ఐదేళ్లలో బీసీలను అణగదొక్కడం, వారిపై అక్రమ కేసులు పెట్టడం, హత్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్‌రెడ్డి కపట ప్రేమని బీసీలంతా గ్రహించాలని ఏలూరి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

హెల్త్ చెకప్

■ శ్రీ దత్తసాయి హాస్పిటల్, కోర్టు సెంటర్, ఒంగోలు. సెల్: 9160937784, టోటల్ హెల్త్ చెకప్ 50 రకాల టెస్టులు రూ.1,200/- మాత్రమే.
AJO-183863

సేల్స్‌మెన్స్, డ్రైవర్స్

■ పల్నాడు ఫర్నీచర్‌మాల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ + డ్రైవర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ సెల్: 90305 90855
AJO-183730

WANTED

■ ఒంగోలు లోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు జూనియర్ లెక్చరర్స్, (Male/Female) కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత సౌకర్యం. సంప్రదించండి. సెల్: 87121 64111
AJO-212

కావలెను

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV-182864

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
Asst-Cir-Manager. 9985411484

టీడీపీలోకి చేరికల జోరు

- కోళ్లపూడి, చినగంజాం, పూసపాడుకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై
- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో సైకిలెక్కిన శ్రేణులు



టీడీపీలో చేరిన పూసవాడు వాసులు



వైసీపీ వీడి టీడీపీలో చేరిన కొలలపూడి గౌడ సోదరులు

పర్చూరు, ఏప్రిల్ 15: పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ప్రతిరోజూ వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు. రాజకీయాలకు అతీతంగా వేలాది మంది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి వెళ్లేందుకు సైకిలెక్కు తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వైసీపీ ప్రధాన నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. కార్యక్రమం లో భాగంగా సోమవారం మార్టూరు మండలం కోలలపూడి, చిన గంజాం, ఇంకొల్లు మండలం పూసపాడు నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

కోలలపూడిలో..

మార్టూరు మండలం కోలలపూడి నుంచి భారీ ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూ రి సాంబ శివరావు సారథ్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి ఏలూరి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో తాతా అమరయ్య, గోరంట్ల వెంకటనారాయణ, నాగేశ్వరరావు, తాత శివాజీ, తాతా వెంకటేశ్వరరావు, సూరగాని కొండయ్య, తాతా రాంబాబు, తాతా గంగయ్య, యార్లగడ్డ శ్రీనివాసరావు, బుద్దం శ్రీను, గుడిపల్లి శ్రీనివాసరావు, పర్సా పోతురాజు, గాలి ఏడుకొండలు, తాతా వెంకటనారాయణ, తాతా కోటేశ్వరరావులు చేరారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, కందిమళ్ల కొండలురావు, తాటి నాగార్జున, నాయకులు ఉన్నారు.

పూసపాడులో..

ఇంకొల్లు మండలం పూసపాడులో వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారిలో కంకటం వెంకట్రావు, వెంకటసుబ్బారావు, రాజుపాలెం నాగు, దేశ పోతురాజు, పోతినిశెట్టి శ్రీనివాసరావు, మంగిశెట్టి నాగశ్రీను, వెంకటనాగేశ్వరావు, కంకట కృష్ణారావు, కంచేటి రాఘవరావు, శివరాజు చెన్నయ్య, కంకట లక్ష్మీనారాయణ, కంకట మాధవరావు, నీలకఠం నాగశ్రీను, కంకటం నవీన్, దేశ రాములు, గుమ్మడి శ్రీను, దేశు శ్రీను, వెంకట భాస్కర్‌రావు, శివరాజు నాగశ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మాజీ సర్పంచ్ బొంతా వెంకటసుబ్బారావు, గ్రామపార్టీ అధ్యక్షుడు మద్దుకూరి బ్రహ్మం, కంటక వెంకట రాంబాబు, గంటా బాబు, రమేష్ పాల్గొన్నారు.

చినగంజాంలో..

చినగంజాం గ్రామ అంబేడ్కర్‌నగర్, మసీద్‌పేట సోపిరాలకు చెందిన వైసీపీ నాయకులు సోమవారం ఏలూరి సమక్షంలో చేరారు. వీరికి ఏలూరి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మార్పు సుకుమార్, గేరా ఆశా, సలగల గోపి, మేడికొండ వంశీ, దాసరి దీపక్, మేడికొండ గురవయ్య, షేక్.గౌస్ భాషా, సుబానీ, బషీర్, అచ్చుతుని పద్మప్రియ, నందం లీలావతి, అన్నం జయప్రద, షేక్ రబ్బానీ, షేక్ మదరాసా, కాయల మురళి, షేక్ ఖలీల్, సలీమ్, షేక్ కైఫ్ బాషా, బాజీ, కరిముల్లా, షఫీ, పఠాన్ అయాబ్ ఖాన్, ఇర్ఫాన్, అబ్దుల్ అజీజ్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు.

టీడీపీలోకి పూసపాడు వైసీపీ నాయకులు

ఇంకొల్లు, ఏప్రిల్ 15 : మండలంలోని పూసపాడుకు చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. ఏలూరి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గుమ్మడి శ్రీనివాసరావు, కరణం రమేష్, కంకట మాధవరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, కె.రాఘవరాజు, శివరాజు, చెన్నకేశవరావు, కె.భాస్కరరావు, కె.నాగేశ్వరరావు, నవీన్‌కుమార్, గంటబాబు, బొడావుల రఘురాం, నీలకంఠం, నాగశ్రీను, మాకినేని నాగేశ్వరరావుతో పాటు పలువురు ఉన్నారు.

కోరీ గుంటల్లో టీడీపీ మహిళల ప్రచారం

మార్టూరు : మార్టూరు గ్రామంలో సోమవారం టీడీపీ మహిళా కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కొణిదెన రోడ్డు, కోరీ గుంటల్లో ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డికి మరో చాన్స్ ఇవ్వొద్దన్నారు. రాష్ట్రం బాగు కోసం, మహిళలు ఆర్థిక భరోసా కోసం చంద్రబాబు ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరిని, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంబడిపూడిలో వైసీపీకి షాక్

- వర్గీయులతో గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన సర్పంచ్



గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన అంబడిపూడి సర్పంచ్

బల్లికురవ, ఏప్రిల్ 15 : మండలంలోని అంబడిపూడి గ్రామానికి చెందిన సర్పంచ్ షైలా కుసుమకుమారి తన వర్గీయులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అంబడిపూడి గ్రామానికి చెందిన మద్దుమాల రాజమోహన్, కోటేశ్వరరావు, వేణుబాబు, ఎర్రిబోయిన ప్రసాద్, గంగవరపు వాసుబాబు, మక్కెన పుల్లారావు, బండారు వెంకటేశ్వర్లు, గుదే వసంతరావు, కొరివి రాజీవ్‌గాంధీ, నేలటూరి జయరావు తదితరులు పేటలోని ఎమ్మెల్యే రవికుమార్ ఇంటికి వెళ్లి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ సర్పంచ్, వర్గీయులు పెద్ద ఎత్తున టీడీపీలోకి రావడంతో వైసీపీకి షాక్ తగిలింది. వారందిరికీ కండువాలు వేసి స్వాగతించిన గొట్టిపాటి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నేతలు మందలపు సుధాకర్, దద్దాల అంజయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన వనం అంజనేయులు, గుర్రాల అనిల్, మరో పది కుటుంబాలు గొట్టిపాటి సమక్షంలో సైకిలెక్కారు.

గొట్టిపాటిని గెలిపించండి

బాబీ ఇంటింటి ప్రచారం

బల్లికురవ : రెండు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని యువనేత గొట్టిపాటి కమలకిషోర్ (బాబీ) కోరారు. సోమవారం మండలంలోని సూరేపల్లి గ్రామంలో బాబీ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన కృష్ణప్రసాద్, రవికుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క చాన్స్‌తో రాష్ట్రాన్ని గుల్ల చేసిన జగన్‌రెడ్డిని, వైసీపీని ఇంటికి పంపాలన్నారు. ఇన్నాళ్లు బటన్ నొక్కి మోసగించిన వైసీపీ పాలకులను వచ్చే ఎన్నికల్లో బటన్ నొక్కి బుద్ధి చెప్పాలని బాబీ పిలుపునిచ్చారు. రాష్ట్రం కోసం, పిల్లల భవిష్యత్ కోసం కూటమికి ప్రజలంతా ఏకపక్షంగా మద్దతు పలకాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కొండేటి ఇజ్రాయల్, సింగరకొండ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌కిషోర్

అసలే అధ్వానం..ఆపై మురుగు నీరు..!

- అభివృద్ధికి నోచుకోని పర్చూరు మంచి నీటి చెరువులు
- కాలువ పరిస్థితి మరింత దయనీయం
- కలుషిత నీటితో కాలం వెళ్లదీస్తున్న ప్రజలు
- చెరువుల మరమ్మతులను గాలికొదిలేసిన అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు





చిల్లచెట్లు, తామరతో అధ్వానంగా మంచినీటి చెరువు

మంచినీరు పంపించే వరవ కాలువ దుస్థితి

పర్చూరు, ఏప్రిల్ 15 : ఏళ్ల తరబడి మంచినీటి చెరువులు అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో కలుషిత నీటితోనే ప్రజలు రోజులు వెళ్లదీస్తున్న దుస్థితి నెలకుంది. చిల్లచెట్లు, తుంగ, తామరతో నిండిపోవడంతో ఉన్న నీరుకాస్త రంగుమారి కంపుకొడుతోంది. కనీసం చెరువులను శుభ్రం చేసేందుకు బ్లీచింగ్‌ను కానీ, సున్నంను కానీ వినియోగిస్తున్న దాఖలాలు లేవు. దీనికితోడు చెరువులను నింపుకునేందుకు వినియోగించుకునే కాలువల పరిస్థితి దయనీయంగా మారింది. అపరిశుభ్రంగా కలుషితంగా ఉన్న కాలువల నుంచే మంచి నీటిని చెరువులకు నింపుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజారోగ్యంపై పాలకుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కన్పిస్తోంది. నియోజకవర్గ కేంద్రమైన పర్చూరులో మంచినీటి చెరువుల పరిస్థితి అత్యంత అధ్వానంగా మారింది. పర్చూరులో ప్రజల మంచినీటి అవసరాల కోసం రెండు చెరువులు ఉన్నాయి. ఉన్న రెండు చెరువులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ చెరువులను వాగు ద్వారా నింపుకోవాల్సి ఉంది. వాగు నుంచి మంచినీటి చెరువులకు నీరు చేరే వరవ కాలువ అధ్వానంగా మారింది. కాలువలో వ్యర్థాలు చేరి కలుషితమై కంపుకొడుతోంది. ప్రస్తుతం మంచినీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని చెరువులకు నింపేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. అయితే మంచి నీటి చెరువులకు నీరు చేరే వరవ దారుణంగా ఉండడంతో కలుషిత నీరే చెరువులకు చేరుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనీసం వరవ కాలువనైనా శుభ్రంచేసేలా అధికారులు చర్యలు చేపట్టక పోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లుతెరిచి మంచినీటి చెరువుకు నీటిని సరఫరా చేసేందుకు వినియోగిస్తున్న వరవ కాలువను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైసీపీ నిర్లక్ష్యం వల్లే నీటి కష్టాలు

- టీడీపీ రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తా
- కూటమి అభ్యర్థి గొట్టిపాటి



13వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి

అద్దంకి, ఏప్రిల్ 15 : వైసీపీ పాలకుల నిర్లక్ష్యం వల్లే పట్టణ ప్రజలు నీటి కష్టాలకు నిదర్శనమని ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టడంలేదన్నారు. పలువురు మహిళలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గొట్టిపాటి హామీ ఇచ్చారు. రూ.82 కోట్లతో నిర్మించిన టిక్కో ఇళ్లను వైసీపీ పాలకులు లబ్ధిదారులకు కట్టబెట్టలేదన్నారు. జగన్‌రెడ్డి నవరత్నాల ముసుగులో రూ.10 ఇచ్చి.. పేదల నుంచి రూ.100 గుంజారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ బస్సు, కరెంట్, గ్యాస్, నిత్యావసరాల ధరలతో పేదలు అల్లాడిపోతున్నారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. పెరిగిన ధరలను తగ్గిస్తామన్నారు. చంద్రబాబు పాలనలో అమలు చేసిన 100 పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. జగన్‌రెడ్డి వడ్డెర్లతోపాటు బీసీలకు ద్రోహం చేశారన్నారు. టీడీపీ రాగానే సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెర్లకు న్యాయం చేయడంతో పాటు 10 లక్షల చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేగా గొట్టిపాటిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విజయలక్ష్మి మాధవరావు, చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, గుంజి శ్రీనివాసరావు, బోజనపల్లి సత్యనారాయణ, మామిడి రాంబాబు, బీ రామాంజనేయులు, యరాకుల రామాజనేయులు పాల్గొన్నారు.

అలాగే కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ విజయాన్ని కోరుతూ 5వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరావు, వడ్లవల్లి పూర్ణచంద్రరావు, చిలుకూరి అనీల్, పొన్నలూరి కిరణ్, చిన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బొరం క్యా పార్క్,
జనరల్4/1,TTC,ఠానే బేలాపూర్ రోడ్,మన్‌పోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారు ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 23.04.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
PCHRUPJ2310190002	SHAIK KALESHA VALLI	PONNRPJ2310300003	SURYA CHANDRA RAO DESAM SETTY
CRKPLPJ2310130003	SRI LAKSHMI TIRUPATAMMAPARISA	PONNRPJ2310300002	VENKATESH GANDIKOTA
		RPLL1PJ2310300001	KOTESWRA RAO MORLA

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్,నాల్గవ అంతస్తు,శ్రీరామ్ ఎన్‌క్లేవ్,అన్నపూర్ణనగర్,ఐదవ లైన్,ఇన్నర్ రింగ్ రోడ్, నారాయణ కాలేజి ఎదురుగా,గోరంట్ల, గుంటూరు జిల్లా . వేలం సమయం: 11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనదానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ జి.వెంకటేశ్వర్లు** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.04.2024
స్థలం: గుంటూరు

అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

కొండన్నకు మద్దతిద్దాం.. కూటమిని గెలిపించుకుందాం



కొండయ్యకు మద్దతు తెలుపుతున్న అక్కాయిపాలెం యువకులు

చీరాల, ఏప్రిల్ 15 : టీడీపీలోకి చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో చేరుతున్న అభిమానులను కొండయ్య ఆత్మీయంగా స్వాగతిస్తున్నారు. అందులో భాగంగా వేటపాలెం మండలం అక్కాయిపాలెంకు చెందిన పలువురు యువకులు సోమవారం పార్టీ కార్యాలయంలో కొండయ్యను కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. అప్పుడే రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొని, అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు.

వేటపాలెం మండలం పాపాయిపాలెంలో టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య గెలుపొందాలని కోరుతూ కొండయ్య కుమారుడు గౌరీ అమర్‌నాథ్ నాయకులు, కార్యకర్తలను కలసి కోరారు. అందులో భాగంగా నూతనంగా పార్టీలో చేరేందుకు వచ్చిన వారిని సాదరంగా స్వాగతించారు. భవిష్యత్ కార్యాచరణపై సూచనలు చేశారు.

నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో కూటమి అభ్యర్థి కొండయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు.. అభివృద్ధికి మలుపు అం టూ నినాదాలు చేశా రు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండయ్య గెలుపే అందరి లక్ష్యం

- టీడీపీ నేత డాక్టర్ హేమలత
- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుంచి విరమణ

చీరాల : కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య గెలుపే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగుతామని టీడీపీ నేత డాక్టర్ సజ్జా హేమలత చెప్పారు. స్థానిక లైఫ్ ఆసుపత్రిలో సోమవారం కూటమి అభ్యర్థి కొండయ్యతో కలసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కూటమి అభ్యర్థిగా టీడీపీ అధిష్ఠానం ప్రకటించిన కొండయ్య గెలుపు అనేది ముందస్తుగా అనివార్యమన్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్న తన ఆలోచనను విరమించు కున్నట్లు డాక్టర్ హేమలత ప్రకటించారు. దీంతో టీడీపీ లో నెలకొన్న అంతర్గత పోరు కు తెరపడినట్లయింది. నిన్న, మొన్నటి వరకు డాక్టర్ హేమలత అడుగులపై పార్టీలోని కొన్ని వర్గాల్లో సందిగ్ధం నెలకొంది. తాజా గా హేమలత అధిష్ఠాన నిర్ణయం అంతిమంగా శిరోధార్యమని చెప్పడంతో ఆ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం వ్యక్తమవుతోంది. కూటమి భాగమస్వాములైన జనసేన, బీజేపీ శ్రేణులు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. మొత్తమ్మీద కూటమి పార్టీలు, భావస్వారూప్యం కలిగిన ప్రతి ఒక్కరూ కొండయ్య గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారు స్పష్టం చేశారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు నాతాని ఉమామహేశ్వరరావు, ఎన్నికల పరిశీలకుడు ముప్పవరపు వీరయ్యచౌదరి, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సమష్టిగా అడుగులు వేద్దాం

సత్ఫలితాలు సాధిద్దాం : కొండయ్య

వేటపాలెం(చీరాల) : సమష్టిగా అడుగులు వేద్దాం. సత్ఫలితాలు సాధిద్దామని కూటమి అభ్యర్థి కొండయ్య పిలుపునిచ్చారు. ప్రధాన కూడలిలోని బీఆర్ అంబేడ్కర్ విగ్ర హానికి టీడీపీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు ముప్పవరపు వీరయ్య, సీనియర్ నాయకుడు నాశిక వీరభద్రయ్య తదితరులతో కలసి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కొండయ్య, టీడీపీ నాయకులు

చెరువులకు చేరుతున్న సాగర్ జలాలు



సాగర్ జలాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఈవో

మార్టూరు, ఏప్రిల్ 15 : తాగునీటి కోసం విడుదల చేసిన సాగర్ జలాలు మండలంలోని మంచినీటి చెరువులకు చేరుతున్నాయి. రెండు రోజులుగా సాగర్ కాలువ నుంచి గ్రామాలలోని చెరువులకు నీళ్లు చేరుతున్నాయి. మండలంలో మొదట వలపర్ల చెరువుకు సాగర్ జలాలు చేరాయి. సాగర్ మెయిన్ కాలువ నుంచి కొనంకి సబ్‌డివిజన్ పరిధిలోని రాజుపాలెం మేజర్ గుండా సాగర్ జలాలు మార్టూరు చెరువుకు చేరుతున్నాయి. మేజర్ పంచాయతీ మార్టూరు చెరువును నింపాలంటే 30 రోజుల సమయం పడుతుంది కానీ ప్రస్తుతం అన్ని రోజులు సాగర్ జలాలు వచ్చే అవకాశం లేనందున ఎంతవరకు వస్తే అంత నింపుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం పంచాయతీ అధికారులు నాలుగురోజుల కిందటే మరమ్మతులు చేశారు. చెరువు వద్ద అదనంగా నీటి ఇంజన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వాటిని ఎంపీడీవో నితిన్, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు పరిశీలించారు. మండల కాంప్లెక్స్ వెనుక ఉన్న బాలకృష్ణ కుంటకు సోమవారం సాగర్ జలాలు చేరేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా మద్దిసీతాదేవినగర్, మద్దిసత్యంకాలనీ, విద్యానగర్, సంపత్‌నగర్‌లలో బోర్లలో భూగర్భ జలాలు పెరిగే అవకాశముంది. ఇదిలా ఉండగా ఇప్పటికి సాగర్ జలాలు నీటి ప్రవాహం ఇంకా పెరగాల్సిన అవసరం ఉంది. ఈ విధంగానే సాగర్ జలాలు వస్తే మండలంలో చెరువులు 50 శాతం కూడా నిండే అవకాశం లేదు. ప్రస్తుతం సోమవారం సాయంత్రానికి బొల్లాపల్లి జీఎస్‌టీ వద్ద 330 క్యూసెక్కులు, ద్రోణాదుల మేజర్‌కు 90, నూతలపాడు మైనర్‌కు 90, కోటపాడు మేజర్‌కు 40, రాజుపాలెం మేజర్‌కు 25 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు ఏఈ రాజేష్ తెలిపారు.

రేపు శ్రీరామ నవమి వేడుకలు



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరి

మార్టూరు, ఏప్రిల్ 15 : శ్రీరామ నవమి పండుగ సందర్భంగా బుధవారం మండలంలోని కోదండ రామస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని రాజుగారిపాలెం గ్రామంలో ఏటా కో దండ రామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని భక్తులు వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా స్వామి వారి కల్యాణానికి తాటాకు పందిళ్లను ఏర్పాటు చేశారు. మార్టూరులో తూర్పు బజారున, పడమర బజారున, నేతాజీనగర్ లో, జనార్దన్ కాలనీలో రాములోరి కల్యాణానికి సర్వంసిద్ధం చేశారు. రాజుపాలెం గ్రామంలో ఏటా కోదండ రామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణానికి ఏర్పాట్లు చేశారు.

రేపు యువత మేలుకో వాక్

ఇంకొల్లు, ఏప్రిల్ 15 : ఇంకొల్లులో పర్చూరు తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో యువత మేలుకో పేరుతో ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు బొమ్మల సెంటర్ నుంచి 2కిలో మీటర్ల మేర చేయనున్న వాక్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొంటున్నారు. పెద్ద ఎత్తున యువత పాల్గొని వాక్‌ను జయప్రదం చేయాలని టీడీపీ నాయకుడు హనుమంతరావు, డాక్టరు బోడాల శ్యాంసుందర్, రామకృష్ణ కోరారు.

గ్రామాల్లో బలగాల కవాతు



జొన్నతాళి గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మార్టూరు, ఏప్రిల్ 15 : కేంద్రబలగాలతో స్థానిక పోలీసులు సోమవారం మండలంలోని జొన్నతాళి, ఇసుక దర్శి, లక్కవరం, చిమ్మిరి బండ గ్రామాలలో కవాతు నిర్వహించారు. మార్టూరు స్టేషన్ ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది కేంద్ర బలగాలతో పోలీసులు ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు. గ్రామాలలో యువకులు గొడవలను ప్రోత్సహించకుం డా చూడాలని రాజశేఖర్‌రెడ్డి సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్ శూన్యమవుతుందని హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదా, పోలీసులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ

సంతమాగులూరు, ఏప్రిల్ 15: సంతమాగులూరు, ఏప్రిల్ 15 : ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘించి చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని రౌడీ షీటర్లు ఉన్న వారు తరచూ పోలీస్‌స్టేషన్ అటెండ్ అవ్వాల్సిన పని ఉంటుందని తెలిపారు. మండల కేంద్రమైన సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలోసీఐ నరసింహారావు మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులపై కొరడా జోడిపించడం జరుగుతుందని ఎప్పటికప్పుడు గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియపరచాలని తెలిపారు. అదేవిధంగా వాహనాలపై వివిధ రాజకీయ పార్టీల పోస్టర్లు ఉన్నట్లు గుర్తిస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

19 మంది వలంటీర్ల రాజీనామా

చినగంజాం, ఏప్రిల్ 15 : మండలంలోని గొనసపూడి, మున్నంవారిపాలెం గ్రామాలకు చెందిన 19 మంది వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో యూబీ వరప్రసాద్ తెలిపారు. మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సోమవారం ఎంపీడీవోకు అందజేశారు. గొనసపూడి గ్రామ సచివాలయ పరిధిలోని 19 మంది వలంటీర్లుకు గాను 9 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఇన్‌చార్జి కార్యదర్శి కే కృపారావుకు ఇవ్వగా, మున్నంవారిపాలెం సచివాలయ పరిధిలో 12 మంది వలంటీర్లు గాను 10 మంది రాజీనామాలు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

మహిళకు తీవ్రగాయాలు



పర్చూరు, ఏప్రిల్ 15: గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందగా, మరో మహిళకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం పర్చూరు - జాగర్లమూడి ఆర్అండ్‌బీ రహదారిలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దవారిపాలెం గ్రామానికి చెందిన రావి విజేయ్ భాస్కర్(43) పర్చూరు నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామం పెద్దివారిపాలెం వెళుతుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజయ్‌భాస్కర్ తీవ్రగాయాలతో రోడ్డుపై పడిపోయాడు. ఇతనితో పాటు బైక్‌మీద ప్రయాణిస్తున్న బంధువైన మహిళకు గాయాలయ్యాయి. ఇద్దరినీ 108లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయ్ భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు తరలించగా మధ్యలోనే మృతి చెందారు. అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విజయ్‌భాస్కర్ ప్రైవేటు స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.

వైభవంగా అయ్యప్ప వార్షికోత్సవం

అద్దంకిటౌన్, ఏప్రిల్ 15 : శింగరకొండలోని అయ్యప్ప స్వామి ఆలయ 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, పాణెం నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, గురుస్వామి వీరాంజనేయులు, లక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి


ఎన్నికల అధికారి రవీందర్

పర్చూరు, ఏప్రిల్ 15 : ఎలాంటి వివాదాలకు తావులేకుండా సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించేలా అధికారులు సిద్ధంకావాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గంధం రవీందర్ సూచించారు. సోమవారం ఎస్ఎఫ్ఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఇస్తున్న శిక్షణను ఆర్వో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటింగ్ జరిగే ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన సామగ్రి వినియోగం తదితర అంశాలపై చర్చించారు. 295 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూంలకు చేరుకున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలతో ఈవీఎంలు మొరాయిస్తే పోలింగ్ ఆగకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో పర్చూరు, మార్టూరు, కారంచేడు, యద్దనపూడి, ఇంకొల్లు, చినగంజాం తహసీల్దార్లు సీహెచ్ సుబ్బయ్య, కే సంధ్యశ్రీ, మెహర్‌బాబు, వైనాగరాజు, ప్రమీల, ఫణీంద్ర కుమార్, పీవోలు, ఏపీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.



మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో రవీందర్

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY 5
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
మంగళవారం, 16 ఏప్రిల్ 2024



ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	38.4	27.0
కావలి	37.0	26.0
కందుకూరు	38.0	26.0
ఆత్మకూరు	41.0	27.0
ఉదయగిరి	40.0	24.0

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం: సోమశిల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 77.98 టీఎంసీలు కాగా సోమవారానికి ప్రాజెక్టులో 8.560 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ ఉత్తర కాలువకు 320, డెల్టాకు 300, దక్షిణ కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

18 నుంచి నామినేషన్లు

- ఈ నెల 25వ తేదీ వరకు స్వీకరణ
- 29 వరకు ఉపసంహరణ.. అదేరోజు జాబితా ప్రచురణ
- జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్

నెల్లూరు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్ వెల్లడించారు. అదే రోజున అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేస్తారని చెప్పారు. నెల్లూరు ఎంపీ స్థానానికి కలెక్టరేట్‌లో తాను, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. సెలవు రోజులు మినహా ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్లో ఎన్నికల నోటిఫికేషన్ వివరాలను హరినారాయణన్ విలేకరుల సమావేశంలో వివరించారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు. అదేరోజున పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ప్రచురిస్తామని పేర్కొన్నారు. మే 12వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు, ఎన్నికల శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. 12న సాయంత్రానికి పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, ఇతర సామగ్రిని అందజేసి ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో పంపనున్నట్లు వివరించారు. 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గతానికంటే ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ ప్రకటనలకు కచ్చితంగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకూ రూ.2.63 కోట్ల నగదు, మద్యం, వివిధ వస్తువులను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలెవరూ రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని, ఒకవేళ తప్పనిసరి అయితే ఆ నగదుకు సంబంధించిన పత్రాలను కూడా తీసుకెళ్లాలని సూచించారు. రూ.10 లక్షల్లోపు పట్టుబడిన నగదును జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీలో పరిశీలిస్తామని, రాజకీయ కోణం లేదని తేలితే తిరిగి నగదును విడుదల చేస్తామని పేర్కొన్నారు. రూ.10 లక్షలు దాటితే ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కే సదారావు, సమాచార శాఖ ఇంజనీర్ కిషోర్ పాల్గొన్నారు.



పోలింగ్ అధికారుల శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

పోలింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించండి

నెల్లూరు(హరనాథపురం) : పీఓలు, ఏపీఓలు సార్వత్రిక ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవార డీకే కళాశాల, వీఆర్ కళాశాలల్లో జరుగుతున్న శిక్షన తరగతులను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. వీఆర్ లా కళాశాలలో పోలింగ్ అధికారులకు నిర్వహించిన పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రశ్నపత్రంలోని పలు ప్రశ్నలను అడిగి ఏ మేరకు శిక్షణ పొందారో పరిశీలించారు. ఈవీఎం మిషన్ వాడకంపై పోలింగ్ సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాలని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, నెల్లూరు రూరల్ రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, మలోల, ఏఆర్ఓ జీవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఓటర్లు 20,51,578 మంది

నెల్లూరు (హరనాథపురం) : సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకొనే వారి లెక్క తేలింది. ఈ నెల 14వతేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు ఓటరుగా నమోదు చేసుకున్నవారు, తమ ఓటు హక్కును ఎన్నికల్లో వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో 14వ తేదీ అర్ధరాత్రి వరకు చాలా మంది స్వయంగా అధికారులకు, ఆన్‌లైన్ ద్వారా ఓటు కోసం దరఖాస్తు చేశారు. ఎట్టకేలకు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొనే వారి వివరాలు తేల్చారు. ఈ లెక్కన జిల్లాలో 19,35,103 మం ది ఓటర్లు ఉన్నట్టు తేల్చారు. అయితే, వెంకటగిరి నియోజక వర్గంలోని మూడు మండలాలు (కలువాయి, సైదాపురం, రాపూరు) నెల్లూరు జిల్లా పరిధిలో నియోజకవర్గం తిరుపతి రిటర్నింగ్ అధికారి పరిధిలో ఉంది. వెంకటగిరి నియోజకవర్గ మండలాలు కలిపితే జిల్లాలో 20,51,578 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.



నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
కందుకూరు	1,12,865	1,15,309	26	2,28,200
కావలి	1,16,636	1,20,911	28	2,37,575
ఆత్మకూరు	1,05,444	1,09,130	8	2,14,582
కోవూరు	1,28,501	1,37,747	25	2,66,273
నెల్లూరు సిటీ	1,16,037	1,21,983	67	2,38,087
నెల్లూరు రూరల్	1,35,445	1,42,958	20	2,78,423
సర్వేపల్లి	1,12,517	1,18,885	26	2,31,428
ఉదయగిరి	1,19,388	1,21,137	10	2,40,535
వెంకటగిరి (మూడు మండలాలు మాత్రమే)	56,923	59,551	1	1,16,475
మొత్తం	10,03,756	10,47,611	211	20,51,578

పగలు ప్రచారాలు.. రాత్రి బుజ్జగింపులు!

ఆత్మకూరులో రాజ'కీ'య సిత్రాలెన్నో!

వేగంగా మారుతున్న సమీకరణలు



ఆత్మకూరు ఏప్రిల్ 15 : ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ వీధులు చూసినా ఎన్నికలపై చర్చే జోరుగా సాగుతోంది. పార్టీల బలాలు.. బలహీనతలు రోజుకో మలుపు తిరుగుతూ ఎంతో ఆసక్తికరంగా సాగుతున్న ఈ పోరులో నేతలు తమ సమీకరణాలను అత్యంత వేగంగా మార్చేస్తున్నారు. ఓ వైపు పగలంతా ప్రచారం చేస్తూ... రాత్రయితే అసమ్మతులను బుజ్జగించడం.. వలసలను రాబట్టడం.. వెన్నుపోట్లను పసిగట్టడం.. ఇలా జోరుగా సాగుతున్నాయి. వారి రాజకీయ అంచనాలను పరిగణలోకి తీసుకుని అన్ని ఎత్తులు.. జిమ్మిక్కులు చేస్తున్నారు.

ఆసక్తికర పరిణామాలు

ఎందరో హేమాహేమీలు పోటీ చేసి గెలిచి మంత్రుల స్థాయికి ఎదిగిన ఆత్మకూరు నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి, వైసీపీ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి బరిలో నిలిచారు. టీడీపీ తరపున మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డిలతోపాటు బొల్లినేని కృష్ణయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు వర్గీయులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయానికి ప్రచారం చేసిన జడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ప్రస్తుత వైసీపీలో చేరిపోయారు. అదేక్రమంలో వైసీపీకి చెందిన ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్‌తోపాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు టీడీపీలో చేరి ఆనం విజయం కోసం ప్రచారం చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు జోరందుకున్నాయి. 2019 పోల్చితే 2024లో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్న తీరు ప్రజల్లో ఆసక్తిని రేపుతున్నాయి. మొన్నటి వరకు సన్నిహితంగా మెలిగిన పలు పార్టీల నేతలు ఆనం, మేకపాటి గెలుపు కోసం ఎవరికి వారు ఎత్తులకు పై ఎత్తులు వేస్తుండటం.. రాజకీయాలు ఎంతటి వారినైనా విడదీస్తుందని ప్రజల్లో చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా ఆత్మకూరులో టీడీపీ, వైసీపీ మధ్య నువ్వా? నేనా!? అనే పోటీతత్వం పెరిగిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

రాజీనామా చేసి ప్రచారంలోకి రావాల్సిందే!

వలంటీర్లపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు

పొదలకూరులో 58 మంది రాజీనామా

పొదలకూరు, ఏప్రిల్ 15 : 'పార్టీకి మీరే పెద్ద దిక్కు. ప్రచారంలో పాల్గొంటే అధికారులు చర్యలు తీసుకోవడం ఏమిటి!?. మీరే రాజీనామా చేయండి. పార్టీ కోసం పని చేయడం. ఎన్నికల్లో గెలిచాక తిరిగి వలంటీర్లు మిమ్మల్ని తీసుకుంటాం.' అధికార పార్టీ నేతల మాటలివి. ఇది ఒకవైపు మాత్రమే రెండోవైపు ఒత్తిళ్లు, బెదిరింపులూ ఉంటున్నాయి. కచ్చితంగా రాజీనామా చేసి, ప్రచారంలోకి రావాల్సిందేనంటూ ఒత్తిడి చేస్తున్నట్లు పలువురు వలంటీర్లు ఆవేదన చెందుతున్నారు. సమావేశాలు పెట్టి మరీ సూచనప్రాయమైన హెచ్చరికలు చేస్తుండటంతో చేసేదిలేక వలంటీర్లు కూడా అయిష్టంగానే తమ విధులకు రాజీనామా చేస్తున్నారు. పొదలకూరు మండలంలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల తట్టుకోలేక సోమవారం ఒక్కసారిగా 58 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. మొగళ్లూరు గ్రామానికి చెందిన వలంటీర్లు 9 మంది, వావింటపర్తిలో 10 మంది, మహమ్మదాపు రంలో 17 మంది, ఆర్‌వైపా లెంలో 10 మంది, తాటిపర్తిలో 11 మంది, మరుపూరులో ఒకరు ఇలా మొత్తం 58 మంది తమ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొంటూ ఎంపీడీవో మహ్మద్ రఫీకి పత్రాలు అందజేశారు.



ఎంపీడీవోకు రాజీనామా పత్రాలు ఇస్తున్న వలంటీర్లు

మద్యం నిల్వలపై దాడులు చేయండి!

- ప్రతి రోజు రూట్‌వాచ్‌లు నిర్వహించాలి
- సెబ్ జాయింట్ కమిషనర్ అరుణరావు



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ అరుణరావు

తమిళనాడుకు జిల్లా పోలీసులు

తమిళనాడులో ఈ నెల 19వ తేదీన జరిగే లోక్‌సభ ఎన్నికల బందోబస్తు కోసం జిల్లాకు చెందిన 350 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని కేటాయించారు. సోమవారం పోలీసు కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో వారు తమిళనాడుకు వెళ్లారు.

నెల్లూరు (క్రైం), ఏప్రిల్ 15 : జిల్లావ్యాప్తంగా మద్యం డంపింగ్, అధిక నిల్వలపై దాడులు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సెబ్ జాయింట్ కమిషనర్ బి అరుణరావు అధికారులకు ఆదేశించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సెబ్ అధికారులతో జరిగిన ఎన్నికల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిచారు. డీపీఎల్‌కి సంబంధించిన కేసులలో ముద్దాయిలను విచారించి అధికంగా మద్యం సరుకు కొనుగోలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, గ్రామ ప్రజలు, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయ పరుచుకొని మద్యం రహిత ఎన్నికలు నిర్వహణకు కృషి చేయాలన్నారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తూనే ప్రతి రోజు రూట్‌వాచ్‌లు నిర్వహించాలని సూచిచంఆరు. 2014, 2019 ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన ప్రాంతాలు, ముద్దాయిలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈఎస్ జి నరసింహరావు, డీసీ హేమంతనాగరాజు, ఏఎస్పీ సౌజన్య, ఏసి పి దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు సెబ్ 1వ స్టేషన్, మనుబోలు చెక్‌పోస్టులను తనిఖీ చేశారు.


పట్టుబడుతున్న మద్యం, నగదు

జిల్లావ్యాప్తంగా ఆదివారం రాత్రి నుండి సోమవారం వరకు పోలీసులు చేపట్టిన తనిఖీలో నగదు, మద్యం భారీగా పట్టుబడింది. నగరంలోని చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలో రూ.9,90,071 నగదు, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.5లక్షలు, రాపూరులో రూ.1.29 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరు పరిధిలో 68 మద్యం సీసాలు, వెంకటాచలంలో 12, సైదాపురంలో 14, కలిగిరిలో 6, ఎస్ఆర్‌పురంలో 10, కందుకూరు రూరల్ పరిధిలో 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ పోలీసులు 215 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

నీరసిస్తున్న పొలంబడి!

ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తున్నామంటూ ప్రభుత్వ పెద్దలు ప్రకటనలు గుప్పిస్తుంటారు. అయితే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పలు పథకాల ద్వారా రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రైతుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల నిర్వహణ బడ్జెట్ నిధుల్లోనూ కోత విధిస్తోంది. ఇందుకు 'పొలంబడి' నిర్వహణే నిదర్శనం.

- నాడు ఘనం.. రానురాను శూన్యం
- నిర్వహణకు భారీగా తగ్గిన నిధుల కేటాయింపు
- అన్నదాతపై తీవ్ర ప్రభావం



నెల్లూరు (వ్యవసాయం), ఏప్రిల్ 15 : వ్యవసాయంలో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతోపాటు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం, రైతును ఒక వ్యవసాయ శాస్త్రవేత్తగా తీర్చిదిద్దడంతోపాటు ఆరోగ్యకర పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించడం కోసం రూపొందించబడినదే పొలంబడి కార్యక్రమం. దుక్కి దున్నడం మొదలు విత్తనాలు, ఎరువులతోపాటు పంట కోత దశకు వచ్చే వరకు దాదాపు 14 వారాలపాటు వ్యవసాయ పనుల్లో రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తారు. 30 మంది రైతులకు వ్యవసాయ పనుల్లో మెలకువలు, ఎరువుల వాడకం, పెట్టుబడి తదితర అంశాలపై అవగాహన, శిక్షణ అందిస్తారు. ఈ 30 మంది రైతులకు ఒక సమన్వయకర్తను ఏర్పాటు చేసి రెండు, మూడు ఎకరాల పొలంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్కడ తెలుసుకున్న అంశాలను మిగిలిన రైతులు పాటించేలా చేస్తారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న పొలంబడి కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా కోత విధించారు. వందల సంఖ్యలో నిర్వహించే కార్యక్రమాలు పదుల సంఖ్యలోకి కుదించేశారు.

ఇదీ బడ్జెట్ నిధుల కేటాయింపు

ఒక్కో పొలంబడి కార్యక్రమ నిర్వహణకు రూ.20,500 రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. 2022 ఖరీఫ్‌లో రూ.27.28 లక్షలు, రబీలో రూ.73.23లక్షలు కేటాయించింది. 2023 ఖరీఫ్‌కు రూ.4.51లక్షలు, రబీలో రూ.5.74 లక్షలు మాత్రమే కేటాయించారు. 2022 ఖరీఫ్‌కు సంబంధించిన రూ.27.28 లక్షలు చెల్లించారని రబీ సీజన్‌కు సంబంధించిన నిధులు రావాల్సి ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. 2023 సీజన్‌కు సంబంధించి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

కార్యక్రమం నిర్వహణ ఇలా..

'పొలంబడి'ని వారంలో రెండు రోజులు అంటే బుధ, గురువారాల్లో నిర్వహించాలి. మండల వ్యవసాయాధికారి ఒక పొలంబడి కార్యక్రమం, మరొకటి వ్యవసాయ సహాయకులు నిర్వహించాలి. జిల్లాలో రబీ సీజన్‌లో వరి, జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, శనగలు, వేరుశనగ, మిరప, పత్తి, పొగాకు, అరటి తదితర పంటలు సాగవుతున్నాయి. ఆయా పంటలకు సంబంధించిన సమాచారం, సాగులో మెలకువలు, విత్తనాల ఎంపిక, చీడపీడల నివారణ, సస్యరక్షణ, ఎరువుల తయారీలో మెలకువలు వంటి సమాచారం అందించేందుకు ఒక్కో మండలానికి దాదాపుగా 8 పొలంబడి కార్యక్రమాలు నిర్వహించేవారు. 2022 రబీ సీజన్‌లో 357, ఖరీఫ్ సీజన్‌కు 133 పొలంబడుల లక్ష్యం కేటాయించారు. అదేవిధంగా 2023 రబీకి కేవలం 28, ఖరీఫ్‌కు 22 పొలంబడుల లక్ష్యాన్ని మాత్రమే కేటాయించారు. అంటే మండలానికి కనీసం ఒక పొలంబడి నిర్వహణకు కూడా అవకాశం లేకుండా పోయింది.

సొంత నిధులతో అభివృద్ధి పనులు చేశా!

- మర్రిపాడు ప్రజాగళంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి

మర్రిపాడు, ఏప్రిల్ 15 : తన సొంత నిధులు, ఎంపీ నిధులతో జిల్లావ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు ఎన్డీఏ కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారం సోమవారం రాత్రి మర్రిపాడులో జరిగిన ప్రజాగళంలో ఆత్మకూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి వేమిరెడ్డి పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తమ ప్రత్యర్థులు విజయ్‌సాయిరెడ్డి, విక్రమ్‌రెడ్డిలపై విమర్శ ల వర్షం కురిపించారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన వారు తన ప్రత్యర్థిగా చెప్పుకొచ్చారు. పాత తప్పులతో జైలుకు వెళ్లాడు. జైల్లో జగన్ పక్కన పడుకున్నాడు. పశ్చిమ గోదావరి జిల్లాలో మద్యానికి ఉపయోగించే చక్కెర కర్మాగారాన్ని తీసుకొని తద్వారా చీపు లిక్కర్ తయారు చేసి ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాడు. విష పూరితమైన మద్యాన్ని అమ్మే విజయ్‌సాయి రెడ్డి కావాలో స్వచ్ఛపూరితమైన మంచినీరు ఇచ్చే వేమిరెడ్డి కావాలో కోరుకోవాలంటూ ఆనం వ్యాఖ్యానించారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి కుటుంబం ఆత్మకూరును అభివృద్ధి చేయకుండా పదవులను అనుభవించి పదేళ్లు వృథా చేశారంటూ మండిపడ్డారు. దోపిడీ లక్ష్యంగా పని చేసే విక్రమ్‌రెడ్డి కావాలా? అభివృద్ధి చేసిన తాను కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, విజయరామిరెడ్డి, నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాగళంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి

కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నా!

- వయోభారంతోనే ఈ నిర్ణయం : సీవీ శేషారెడ్డి

నెల్లూరు (వైద్యం) ఏప్రిల్ 15 : సుదీర్ఘకాలంపాటు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిన తాను వయోభారంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీవీ శేషారెడ్డి వెల్లడించారు. సోమవారం నెల్లూరులోని ఓ కల్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. 65 ఏళ్లుగా కాంగ్రెస్ అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. 1959లో తొలిసారి సర్పంచ్‌గా ఎన్నికయిన తాను 1978, 1989లలో సర్వేపల్లి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. అప్పట్లో పార్టీ విప్‌గా కూడా పని చేశానని, ఏఐసీసీ సభ్యుడిగా, పీసీసీ సమన్వయ కమిటీలోనూ పని చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఎన్నికల తరుణంలో పల్నాడు జిల్లా పార్టీ పరిశీలకుడిగా నియమించారని చెప్పారు. అయితే వయోభారం వల్ల తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని, ఏ పార్టీలోనూ చేరనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత రఘురాం ముదిరాజ్, సీవీ శేషారెడ్డి తనయుడు హర్షవర్ధన్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీవీ శేషారెడ్డి

ప్రత్యేక హోదా కోసం జన చైతన్య యాత్ర

నెల్లూరు(సాంస్కృతికం) ఏప్రిల్ 15 : ఆంధ్రప్రదేశ్‌కు అటకెక్కిన ప్రత్యేక హోదా సాధన కోసం నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నేత కె.వీరాంజనేయులు, అరుణోదయ సాంస్కృతిక మండలి నేత విమలక్క, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకుడు ఎం కరీం బాషా తెలిపారు. సోమవారం జర్నలిస్టు భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కలేదు కానీ 3వ దఫా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ప్రత్యేక హోదా స్థానంపై ప్రధాన పార్టీలు దృష్టి సారించడంలేదని విమర్శించారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భగా ఏప్రిల్ 14న రాపూరు మండలం కండలేరు నిర్వాసిత గ్రామం తానంచర్లలో ఈ యాత్ర ప్రారంభించామని, కారల్‌మార్క్స్ 206వ జయంతి రోజున శ్రీకాకుళం జిల్లా బొడ్డుపాడులో ముగిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణ, సుజ్ఞానమ్మ, కె.సతీష్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

డాక్యుమెంట్‌లు పోయినవి మా తండ్రి గారైన **బత్తల నరసింహులు S/o పెంచలయ్యకు** చెందిన నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని అల్లిపురం పంచాయతీ పరిధిలోని భూమికి సంబంధించిన **దస్తావేజు నెం.406/2001** కలిగిన డాక్యుమెంట్ నందిపాడు నుండి దుత్తలూరు కు 11-04-2024 వ తేదిన వెళుతుండగా పోయినవి. దొరికినవారు సమాచారం ఇవ్వగలరు.

బత్తల రామకృష్ణయ్య
S/o నరసింహులు
సెల్ నెం. 7989519405
నందిపాడు.

ప్రజా సేవకుడు కాకర్ల విజయానికి కృషి !



వైసీపీ నాయకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాకర్ల సురేష్



టీడీపీలో చేరిన వారితో కాకర్ల సురేష్

- ఆదిమూర్తిపురం గ్రామస్థుల ఉద్ఘాటన
- వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన కాకర్ల సురేష్

కొండాపురం, ఏప్రిల్ 15: ప్రజాసేవకుడు కాకర్ల సురేష్ విజయం కోసం తమవంతు కృషి చేస్తామని మండలంలోని గానుగపెంట పంచాయతీలోని ఆదిమూర్తిపురం గ్రామానికి టీడీపీలో చేరిన వైసీపీ, నాయకులు, పలు కుటుంబాలు ఖచ్చితత్వంతో తెలిపారు. సోమవారం వారు గ్రామానికి చెందిన ఉదయగిరి నియోజకవర్గ రైతు కార్యదర్శి నర్రా చెంచునాయుడు చొరవతో మండల టీడీపీ కన్వీనర్ ఎమ్.ఓంకారం ఆధ్వర్యంలో కాకర్ల సురేష్ సమక్షంలో నెల్లూరులోని కాకర్ల స్వగృహంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారందరికీ కాకర్ల టీడీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పంచాయతీలోని 9వ వార్డు మెంబరు బిల్లా చినఅంకమ్మ భర్త హజరత్‌నాయుడు, పర్రె మాధవ, తులిబెల్లి రాయుడు, బెజవాడ ఆదాము, మనోజ్, జీ.మాల్యాద్రి యాదవ్‌తోపాటు వైసీపీకి చెందిన 15 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన ఆత్మీయ సమావేశంలో గొట్టిగుండాలపాలెం గ్రామానికి చెందిన 50వైసీపీ కుటుంబాలు పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, సీహెచ్.వెంకటాద్రి, మాదవరపు కొండలరావు, కొమ్మి మాల్యాద్రి, మంచాల శ్రావణ్‌కుమార్, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 15: స్థానిక బెస్తకాలనీకి చెందిన సోమనబోయిన రవి సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు అందజేశారు.

ఎన్నికల విధులపై శిక్షణ

ఉదయగిరి, ఏప్రిల్ 15: స్థానిక ఎంజీఆర్ వ్యవసాయ కళాశాలలో సోమవారం పీవో, ఏపీవోలకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతిఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి నెహ్రూబాబు ఉన్నారు.

మే 5 నుంచి ఇంటి వద్ద ఓటు

ఉదయగిరి, ఏప్రిల్ 15: మే 5వ తేదీ నుంచి ఇంటి నుంచే అర్హత ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించామని నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ సోమవారం తెలిపారు. 85 ఏళ్లపై బడిన వృద్ధులు, 40శాతం వికలాంగులకు అవకాశం కల్పించిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఓటుహక్కు కల్పిస్తామన్నారు.

చప్పర వాహనంపై సంగమేశ్వరుడి గ్రామోత్సవం

సంగం, ఏప్రిల్ 15: సంగమేశ్వరాలయంలో ఆదివారం అర్ధరాత్రి సంగమేశ్వరుడు చప్పర వాహనంపై ముందుకు సాగారు. అంతకు ముందు శ్రీకామాక్షిదేవి, సంగమేశ్వర స్వామి ప్రత్యే కంగా అలంకరణ చేపట్టి పూజలు చేశారు. స్వామివారి గ్రామోత్సవానికి భక్తులు కర్పూరహారతులతో స్వాగతం పలికారు.

భగవద్గీతపై ప్రచారం

ఏఎస్ పేట, ఏప్రిల్ 15: త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక పొదలకూరు కమిటీ సభ్యులు సోమవారం అనుమసముద్రం, తెల్లపాడు, గండువారిపల్లి గ్రామాల్లో ఉగాది పండుగ విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెంచల నరసయ్య, జి.సరోజనమ్మ, బి.కిష్టయ్య, ఎం.కొండయ్య, పి.మధ పాల్గొన్నారు.

కొప్పుల రాజుకు సన్మానం

వింజమూరు, ఏప్రిల్ 15: సంస్కరణల సృష్టికర్త విశ్రాంత కలెక్టర్ కొప్పుల రాజు అని విశ్రాంత డీఎం హెచ్‌వో డాక్టర్ మాసిలామణి అన్నారు. ఎన్నికల ప్రచారా నికి వచ్చిన కేఎస్ రాజు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాసిలామణి కేఎస్ రాజుని ఆత్మీయంగా పలకరించి సన్మానం చేశారు.

ఎన్నికల ప్రచారంలో అంగన్‌వాడీ ఆయా



నెల్లూరు, ఏప్రిల్ 15: ఉదయగిరిలో సోమవారం రాత్రి ఇందిరానగర్, ఎస్సీ కాలనీల్లో నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలిపించాలని తన యుడు మేకపాటి అభినవ్‌రెడ్డి, కోడలు నిహారికరెడ్డిలు నాయకులతో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక ఇందిరానగర్ కాలనీలోని అంగన్‌వాడీ సహాయకురాలు జీ.భారతి పాల్గొన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆమె పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 15: ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వనాశమైన రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఈ మారు జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలిచి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అది సాధ్యమవుతుందని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో పోలింగ్ కేంద్రాల ఇన్‌చార్జీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, వైసీపీకి తగిన గుణపాఠం చెబుదామా అని ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం వైసీపీ శాశ్వతంగా ఇంటికెళ్లడం తథ్యమన్నారు. ప్రజలను ఓటు అడిగే నైతికహక్కు టీడీపీకే ఉందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల ఇన్‌చార్జిలు గడపగడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేసి ఉదయగిరి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ సీహెచ్ బయ్యన్న, నాయకులు కాకర్ల సునీల్, కాకర్ల వెంకట్, రియాజ్, బొజ్జా నరసింహులు ఉన్నారు.

ఏఎస్ పేట: చౌటభీమవరంలో టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిగిరి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పొనుగోడు సర్పంచ్ పద్మయ్య నాయుడు, నాయకులు కుండా రమణారెడ్డి, దామెర అనిల్, చింతల బోయిన మాల్యాద్రి, పోలవరపు వెంకటరత్నం పాల్గొన్నారు.

సీతారామపురం: తెలుగుదేశం మండల కన్వీనర్ కప్పు ప్రభకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం రొంపిదొడ్ల గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వీరి వెంట టీడీపీ యువత, నాయకులు ఇంటింటికీ వెళ్లి పార్టీ సూపర్ సిక్స్ పథకాల క్యాలెండర్లు, కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడిని సీఎంగా చేసుకోవాలన్నారు. అందుకు నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కలవెల్ల జ్యోతి, ఉదయగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బోగినేని కాశిరావు, ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జాషువా, కల్లూరి వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్ నల్లి రమణయ్య తూరక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలి

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 15: సీతారామపురం మండలంలోని చిన్నాగంపల్లి, సీతారామపురం, సింగారెడ్డిపల్లి, బసినేనిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సజావుగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు సోమవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో పేద, మధ్యతరగతి ఓటర్లు అధికంగా ఉన్నారని, వారు ఓటు వేయకుండా అడ్డుకుని అల్లర్లు సృష్టించి రిగ్గింగ్ చేసే అవకాశాలున్నాయని తెలిపారు. కావున పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 15: అటవీ ప్రాంతంలో జరిగే అగ్నిప్రమాదాలపై సోమవారం డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాసులు దాసరిపల్లి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఉదయగిరి రేంజ్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అడవికి నిప్పంటించడం మానవాళికి పెనుముప్పు అన్నారు. ప్లాస్టిక్ వస్తువులను అటవీ ప్రాంతాల్లో పడవేయడంతో వాతావరణ కాలుష్యానికి పెనుముప్పుగా మారుతుందన్నారు. అడవులకు నిప్పు పెట్టడం వల్ల వృక్ష సంపదతోపాటు వన్యప్రాణులు నశిస్తాయన్నారు. ప్రజలు అవగాహన కలిగి ఉండి సహకరించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరిగినా తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవోలు బీ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మన్నేటికి ఘన సన్మానం



ఉదయగిరిలో మన్నేటిని సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 15: గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్, మన ఫౌండేషన్ అధి నేత మన్నేటి వెంకటరెడ్డిని టీడీపీ అధి ష్టానం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియ మించడంపై సోమవారం పలువురు ఆయన్ను గజమాలతో సన్మానించారు. గంగిరెడ్డిపల్లిలోని ఆయన నివాసానికి టీడీపీ, జనసేన నాయకులతో పాటు మన్నేటి అభిమానులు, శ్రేయోభిలాషులు చేరుకొని అభినందనలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

19న బ్రహ్మాండమైన విడుదల



కందుకూరు	-	యువరాజ్
దర్శి	-	వెంకటేశ్వర
పొదిలి	-	రాఘువేంద్ర
పామూరు	-	కెబి

CONTACT: 91214 05108

మీరే టూరిస్ట్ పొలిటీషియన్లు !

- ఎన్నికల ప్రచారంలో ఆనం రంగమయూర్ రెడ్డి



సంగంలో ఆనం రంగమయూర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం

సంగం, ఏప్రిల్ 15: నెల్లూరు, ఆత్మకూరు, వెంకటగిరి, రాపూరు నియోజకవర్గాల్లో పోటీ చేసిన ఆనం కుటుంబంను అధికార పార్టీ నాయకులు టూరిస్ట్ పొలిటీషియన్లు అనడం విచారకరం అని ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్న కుమారుడు రంగమయూర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సంగంలో ఆనం రామనారాయణరెడ్డి తరఫున ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదట ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. స్వంత నియోజకవర్గమని చెప్పుకుంటూ నాలుగుసార్లు ఆత్మకూరు ప్రాంత ప్రజలతో ఓటు వేయించుకుని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో కాంట్రాక్టు పనులు చేసుకునే మీరు ఆనం కుటుంబంను టూరిస్ట్ పొలిటీషియన్లు అని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు టూరిస్ట్ పొలిటీషన్‌నో ఆత్మకూరు ప్రజలకు తెలుసునని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేరు ఎత్తకుండా ఆయన్ను పరోక్షంగా విమర్శించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శ్రీనివాసులు యాదవ్, టీడీపీ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వాసుదేవరెడ్డి, షేక్ బాబు, మంజులనాయుడు ఉన్నారు.

10 మద్యం సీసాల పట్టివేత

సీతారామపురం, ఏప్రిల్ 15: బోడసిద్దాయ్యపల్లి గ్రా మానికి చెందిన జలసూత్రం వెంకటేశ్వర్లు సోమవారం అక్ర మంగా మద్యాన్ని విక్రయించేందుకు తీసుకెళ్తుండగా మారం రెడ్డిపల్లిక్రాస్ రోడ్డు వద్ద వారి ఆటోను పోలీసులు తని ఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో 10మద్యం బాటిళ్లు గుర్తించినట్లు ఎస్‌ఐ పత్తిపాటి అనూష తెలిపారు. బెల్టు షాపు నిర్వాహకుడు జలసూత్రం వెంకటేశ్వర్లుడిని అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలించిన, విక్రయించినా వారిపై కేసులు నమో దు చేస్తామని హెచ్చరించారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

టీడీపీలోకి భారీగా చేరికలు

బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ అంబేడ్కర్‌నగర్‌లోని వివిధ పార్టీలకు చెందిన కాలనీవాసులు సోమవారం టీడీపీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు అధ్యక్షతన స్థానికులు నిండిగుంట ప్రభాకర్, అమ్ముల సాల్మన్, దావీదుల ఆధ్వర్యంలో కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక సమస్యలను క్రిష్ణారెడ్డి దృష్టికి తీకురాగా, ఆయన స్పందిస్తూ తాను గెలిచి గ్రామాన్ని దత్తత తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నేత సిద్దు, సీనియర్ నేత ఎన్.శీనయ్య, భాస్కర్, తిరుపతి, రామోహన్‌రెడ్డి, ఎన్.రంగయ్య, బీ.ఆనంద్ తదితరులు ఉన్నారు.

- **అల్లూరులో...**

అల్లూరు : వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులపాలయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. అల్లూరు మండలం నార్తుమోపూరు టీడీపీ నాయకులు నెల్లూరు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 150 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. నార్తుమోపూరు నుంచి చేజర్ల వెంకటేశ్వర్లు, నార్తుఆములూరు నుంచి చల్లా ఇంద్రసేనలు పార్టీలో చేరారు. ఇంద్రసేన ఆధ్వర్యంలో 25 కుటుంబాల నుంచి 50 మంది పార్టీలో చేరగా వీరికి కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోదరుడు కోటారెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బీద గిరిధర్, రేబాల శంకర్‌రెడ్డి, బండి అమర్‌రెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

- **టీడీపీకి గోకరాజుపాలెంవాసుల మద్దతు**

కందుకూరు : పట్టణంలోని గోకరాజుపాలెంవాసులు టీడీపీ కూటమికి మద్దతు ప్రకటించారు. మాజీ కౌన్సిలర్ దండే శ్రీను, న్యాయవాది ఫణిభాస్కర్ ఆధ్వర్యంలో కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును సోమవారం రాత్రి తమ పాలెంకు ఆహ్వానించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి ఇంటూరి టీడీపీ, జనసేన కండువాలు కప్పి కూటమిలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయపాటి అరుణ, దామా మల్లేశ్వరరావు, బీజేపీ నాయకులు జొన్నాదుల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

- **టీడీపీ అధికారంలోకి రావడం తథ్యం**



బొమ్మవరం ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నేతలు

అనంతసాగరం : టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని టీడీపీ మండలాధ్యక్షురాలు మునగపాటి సునీత తెలిపారు. మాజీ ఎంపీపీ ఎం.సుబ్బరాజు ఆధ్వర్యంలో బొమ్మవరం, కేడీపల్లి, వెంగమ్మనాయుడుపల్లి గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వీపీఆర్, ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని గెలిపించాలనని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు శ్రీకాంత్‌రెడ్డి, పుత్తూరు చిట్టిబాబు, నవీన్, దిలీప్ పాల్గొన్నారు.



అల్లూరు : నార్తుమోపూరులో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వెంకటేశ్వర్లు తదితరులు



బిట్రగుంట : టీడీపీలో చేరిన అంబేడ్కర్‌నగర్ వాసులు



కందుకూరు : గోకరాజుపాలెంలో జరిగిన సమావేశంలో ఇంటూరి

టీడీపీ పాలనలోనే మహిళల ఆర్థిక అభివృద్ధి

బిట్రగుంట, ఏప్రిల్ 15: టీడీపీ పాలనలోనే మహిళలు విద్య, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందారని టీడీపీ నాయకుడు పమిడి రవికుమార్ సతీమణి పమిడి ఉమాప్రియ అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట, ఇబ్రహీంపేటల్లో సోమవారం ఆమె ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు దొడ్ల రమణమ్మ, ఎస్.పద్మ, నాయకులు పమిడి రవికుమార్‌చౌదరి, ఎల్.సుదీర్‌బాబు, డీ.అంజయ్య యాదవ్, ఏ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- **కావలి వార్డుల్లో కావ్య ప్రచారం**

కావలి : ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశ ఇస్తే మీ ప్రాంత సమస్యలన్నీ సత్వరం పరిష్కారిస్తానని కావలి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణ ంలోని 20,21,24 వార్డుల పరిధి శాంతినగర్, కచేరిమిట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన ప్రచారం చేపట్టారు. టీడీపీ అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఎమ్మెల్యేగా తనను, నెల్లూరుఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తికొండ కిషోర్, జ్యోతిబాబూరావు, బీజేపీ నేతలు కే బ్రహ్మానందం, మందా కిరణ్, జనసేన నేత పొబ్బా సాయి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

- **దగదర్తిలో మాలేపాటి ప్రచారం**

బిట్రగుంట (దగదర్తి) : టీడీపీ సీనియర్ నేత మాలేపాటి రవీంద్రనాయుడు సోమవారం దగదర్తి మండలం తురిమెర్ల, అరుంధతీవాడ, దక్షిణ మిట్ట అరుంధతీవాడల్లో ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అభ్యర్థి దగుమాటి క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దగదర్తి మండల పలువురు పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఉలవపాడు : ఇంటింటి ప్రచారంలో టీడీపీ శ్రేణులు

- **టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం**

ఉలవపాడు : సీఎం జగన్‌ను, వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని టీడీపీ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టాయి. ఉలవపాడులోని ఒరిగిచేను ఎస్టీ సంఘంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళలు, యువకులు ప్రచారంలో పాల్గొన్నారు. కందుకూరు టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

నాటిక పోటీలకు వివరాలు పంపండి

లింగసముద్రం, ఏప్రిల్ 15 : ప్రముఖ రంగస్థల నటుడు స్వర్గీయ ఎం. రాఘవేంద్రరావు స్మారకార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మే 30, 31, జూన్ 1,2 తేదీల్లో నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు పెదపవని గ్రామానికి చెందిన పావని ఆర్ట్స్ అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 30వతేదీలోగా నటీనటులతోపాటు సాంకేతిక వివరాలు పంపాలని ఆయన తెలిపారు. మండలంలోని పెదపవనిలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన నాటికలకు రూ.50వేలు, రూ.40వేలు, రూ.30వేల నగదు బహుమతులు, షీల్డులు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉత్తమ నటీనటులకు, సాంకేతిక నిపుణులకు కూడా వీటిని అందచేస్తామని తెలిపారు. నటీనటులకు వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని వివరించారు.

ఇంటి నుంచి ఓటింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

కందుకూరు, ఏప్రిల్ 15 : ఇంటి నుంచి ఓటు వేసే సౌకర్యం గురించి అవగాహన కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. తన కార్యాలయంలో బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులతో సోమవారం సమావేశం అయ్యారు. నియోజకవర్గంలోని బీఎల్‌వోలు 18, 19, 20 తేదీల్లో 12డీ ఫారంలను తహసీల్దార్, సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో తీసుకోవాలన్నారు. హోమ్ ఓటింగ్ రెండు విడతల వారీగా జరుగుతుందన్నారు. మొదటి విడత మే 3,4,5 తేదీల్లోనూ, రెండోవిడత 8,9,10 తేదీల్లో పొలిటికల్ పార్టీ ఏజెంట్స్ సమక్షంలో జరుగుతుందన్నారు. దివ్యాంగులకు పోలింగ్ స్టేషన్‌లో వలంటీర్‌తో వీల్ చైర్ సౌకర్యం కల్పిస్తామన్నారు.

- **ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి**

ఉలవపాడు : పోలింగ్ బూత్‌ల దగ్గర ఓటర్లకు అవసరమైన అన్నీ సౌకర్యాలు కల్పించి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ఆదేశించారు. సోమవారం ఉలవపాడులోని మహిళా సంక్షేమ భవనంలో సెక్టార్ ఆఫీసర్స్, బీఎల్‌వోలు, వీఆర్వోలకు ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హోమ్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు తదితరాలపై సమీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రారెడ్డి, బీఎల్‌వోలు, వీఆర్వోలు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు అభినందనలు

కావలిటౌన్, ఏప్రిల్15: ఇంటర్‌లో ప్రతిభ చాటిన జేబీ కళాశాల విద్యార్థులకు సోమవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ సన్ని అధ్యక్షతన కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్వోదయా రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వంశీమోహన్‌లు పాల్గొని విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఇంటర్‌లో ప్రతిభ చాటిన బీ సుష్మ, మణితేజలను వారు సత్కరించారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కావలి రూరల్, ఏప్రిల్15: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర అధికారి జీ రామసిద్ధార్థ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్లలో సోమవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహనతో ఉండాలన్నారు. ప్రత్యేకించి వేసవిలో గడ్డివాములను పరిరక్షించాలన్నారు. నివాసాలు, దుకాణాల్లో గ్యాస్ సిలిండర్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే 101, 08626-243101, 9963734286 నెంబర్లుకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్పందన అపురూపం : పసుపులేటి సుగుణమ్మ



పసుపులేటి సుధాకర్‌కి మద్దతు తెలుపుతున్న వైసీపీ నేతలు వెంగళ్‌రెడ్డి తదితరులు

కావలిటౌన్, ఏప్రిల్ 15: ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా లభించే ప్రజాస్పందన అపురూపమని పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 5వ వార్డులో ఆమె పర్యటించారు. ఆమె మాట్లాడుతూ తన భర్త సుధాకర్ జన్మభూమి అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తపించే వ్యక్తి అని పేర్కొన్నారు. అందులో భాగంగానే పీఎస్సార్ ట్రస్ట్ స్థాపించి సొంతనిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు, పేదల విద్య, వైద్యానికి తనవంతు చేయూతనందిస్తున్నానన్నారు. తమకు లభిస్తున్న ప్రజాస్పందనకు ప్రధాన పార్టీల నేతలు బెంబేలెత్తుతున్నారని అన్నారు.

- **పసుపులేటి గూటికి వైసీపీ నేతలు**

మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు, వైసీపీ నాయకులు పంగా వెంగళ్‌రెడ్డి తదితరులు సోమవారం పసుపులేటి గూటికి చేరారు. పట్టణంలోని పీఎస్సార్ కార్యాలయంలో ఆయనతోపాటు హనీఫ్ తదితరులకు పసుపులేటి సుధాకర్ పీఎస్సార్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. పసుపులేటి మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చిన ప్రజలు తమకు మద్దతు తెలపడమేకాక, తనతో కలిసి నడిచేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.

అన్నప్రసాద వితరణ భవనం ప్రారంభం



అన్నదాన వితరణ భవన ప్రారంభోత్సంలో మహీధర్‌రెడ్డి తదితరులు

కందుకూరు, ఏప్రిల్ 15 : కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయం వెనుక నిర్మించిన అన్నప్రసాద వతరణ భవనం, మినీ కల్యాణ మండపాలను సోమవారం అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. స్థలదాత మందలపు వెంకటేశ్వర్లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం, ఇంటూరి రాజేష్‌లు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం సభ్యులు కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకటనరసింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- **రూ.1,00,116 విరాళం**

అయ్యప్ప అన్నప్రసాద వితరణ భవనానికి స్థానిక వ్యాపారి గడిపినేని వెంకట్రావు ఆయన ధర్మపత్ని శ్రీదేవి రూ. 1,00.116 విరాళం అందించారు. అలాగే అంకమ్మ ఆలయంలో అనివేటి మండప నిర్మాణానికి సోమవారం కొత్త శ్రీనివాసులు ఆయన ధర్మపత్ని సునీతలు రూ. 10,001 విరాళాన్ని కమిటి సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందచేశారు.

కాపులకు ప్రాధాన్యమిచ్చింది టీడీపీయే..!



ఐక్యతను చాటుతున్న కూటమిలోని కాపు నేతలు

కావలి, ఏప్రిల్ 15: రాష్ట్రంలో కాపులకుప్రాధాన్యత కల్పించింది టీడీపీ ప్రభుత్వమేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాపుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు చెప్పారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం జిల్లా కాపునాడు అధ్యక్షుడు గుద్దేటి ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాటాడారు. కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు పర్యటించి, కాపుల ఓట్లను టీడీపీకి వేయించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాపు నాయకురాలు పద్మావతి శ్రీదేవి,జేఏసీ సభ్యులు సిద్దినూకరాజు, జనసేన జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నేతలు దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, సాదు శ్రీధర్, కే. రామకృష్ణ పాల్గొన్నారు.